اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ

# శాంతిబాట

సంతోషమయ జీవనానికి మార్గదర్శి

సంపుటి 3 సంచిక 12 జూలై 2012 రూ. 17/-



## చదువులను నిర్లక్ష్యం చేయకండి

ముహమ్మద్(స)వారిచే అమ్మా! అని పిలుపించుకున్న త్యాగశీలి

మనుషుల బలహీనతలతో వ్యాపారం ...

## చేతబడి

రక్షణ కొరకు దు'ఆలు

## ముస్లిమ్ మహిళ

ఆడపిల్ల పుడితే సంతోషించడానికి బదులు విచారం ఎందుకు?

لَنۡ تَنَالُوا الۡبِرَّ حَتّٰى تُنۡفِقُوۡا مِمَّا تُحِبُّوۡنَ وَمَا تُنۡفِقُوۡا مِنۡ شَىۡءٍ فَاِنَّ اللّٰهَ بِهٖ عَلِيۡمٌ

మీకు అత్యంత ఇష్టమైన దానిని మీరు ఖర్చు పెట్టనంతవరకు మీరు పుణ్యాత్ములు కాలేరు. మరియు మీరు ఏమి ఖర్చు పెట్టినా అది అల్లాహ్‌కు తప్పక తెలుసు.

Never will you attain the Good until you spend from that which you love and whatever you spend indeed, ALLAH knows it. (Qu'ran 3:92)

సృష్టికర్త

الله

అల్లాహ్

అర్-రఖీబ్

الرَّقِيۡب

**The Observer**

సర్వం గమనించేవాడు

అల్-'అలీమ్

الۡعَلِيۡم

**The All Knowing**

సర్వం తెలిసినవాడు

مَاقُلۡتُ لَهُمۡ اِلَّا مَاۤ اَمَرۡتَنِىۡ بِهٖۤ اَنِ اعۡبُدُوا اللّٰهَ رَبِّىۡ وَرَبَّكُمۡ وَكُنۡتُ عَلَيۡهِمۡ شَهِيۡدًا مَّادُمۡتُ فِيۡهِمۡ فَلَمَّا تَوَفَّيۡتَنِىۡ كُنۡتَ اَنۡتَ الرَّقِيۡبَ عَلَيۡهِمۡ وَاَنۡتَ عَلٰى كُلِّ شَىۡءٍ شَهِيۡدٌ

"నీవు ఆదేశించింది తప్ప, నేను మరేమీ వారికి చెప్పలేదు, అంటే : 'నా ప్రభువు మరియు మీ ప్రభువు అయిన అల్లాహ్‌నే ఆరాధించండి' అని. నేను వారి మధ్య ఉన్నంతవరకు వారికి సాక్షిగా ఉన్నాను. నీవు నన్ను పైకి లేపుకున్న తరువాత నీవే వారిని కనిపెట్టుకుని ఉన్నావు. మరియు నీవే ప్రతి దానికి సాక్షివి! (ఖుర్'ఆన్ 5:117)

I said not to them except what You commanded me - to worship ALLAH, my Lord and your Lord. And I was a witness over them as long as I was among them; but when You took me up, You were the Observer over them, and You are, over all things, Witness.

# శాంతిబాట

మాసపత్రిక రూ.17/-

సంపుటి 3 సంచిక 12 జూలై, 2012

2-8-31, కోటబజార్, సామర్లకోట 533 440

www.saanthibaata.net

www.saanthibaata.com

Email:velugubaata@gmail.com

Cell : 9491103017


Saanthibaata


**ఎడిటర్:**

ఎమ్‌డి. అతహరుల్లా

**ఎడ్వయిజరీ బోర్డ్:**

డా॥ సలీమ్ పాషా

డా॥ నాగిరెడ్డి శ్రీనివాసరావు

ఎమ్‌డి. అఫ్ఫాన్ ఉమ్రీ

**Editor**

Md. Athaharullah

**Advisory Board**

Dr. Salim Pasha

Dr. Nagireddi Srinivasa Rao

Md. Affan Omri



**Printed by**

Md. Athaharullah

**Published by**

Md. Athaharullah

**Owned by**

Velugubaata Educational Society

(R.No. 569/2008), Samalkot-533440

and

**Printed at**

Saanthibaata Printing House,

19-1-447, Hanuman Statue Center

Samalkot - 533440

and

**Published at**

2-8-31, Kota Bazar,

Samalkot - 533440,

**Editor:** Md. Athaharullah

Phone : 9347046090,

Email: velugubaata@gmail.com

RNI Regd. No. APTEL/2009/29650

**Production Incharge**

T. Srinivasa Rao

(Zakir)


## జూలై 2012

**షాబాన్ - రమదాన్ హి. 1433**


4 **అరబీ భాషలో సర్వమానవాళికి అల్లాహ్ యొక్క సందేశం :** ఖుర్‌ఆన్ గ్రంథ అధ్యయనానికి ప్రోత్సాహం - సూరహ్ అల్-బఖరా తఫ్సీర్ : 35 - 42 ఆయత్‌లు ...

9 **ప్రపంచ శాంతిదూత 'ముహమ్మద్(స)' వారి బోధనలు, ఆచరణలు :** సమాజంలోని సమస్యలకు పరిష్కార మార్గం - ఈ నెల ప్రత్యేకం : ఉత్తమ సమాజం - ఉత్తమ లక్షణాలు ...

13 **తిరిగి గూటికి :** ఏ సృష్టి ధర్మంతో బిడ్డ జన్మించిందో, తిరిగి ఆ ధర్మానికే చేరుకున్న సోదరుడు లేదా సోదరి గురించి (వారి మాటలలో). నవముస్లిముల సమస్యలపై ప్రత్యేక వ్యాసం- **ఉమ్మె అయ్‌మన్**(రజ)

20 **రెండవ ఖలీఫా ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) వారి జీవిత చరిత్ర :** మక్కా విజయం ...

24 **ఖుర్‌ఆన్‌ను అర్థం చేసుకుంటూ చదువుదాం :** నెలకు 24 అరబీ పదాల చొప్పున 30 నెలలలో ఖుర్‌ఆన్‌లోని 80 శాతం పదాలను నేర్పించాలని...

26 **చదువులను నిర్లక్ష్యం చేయకండి :** చదువుకు ఇస్లామ్ అత్యంత ప్రాముఖ్యత నిచ్చింది. విద్యార్థులకు విన్నపం ...

30 **జిన్నులు మరియు చేతబడి :** "మీలో ఎవరైనా తన సోదరునికి మేలు చేయగలిగితే, అతడు ఆ విధంగా చేయాలి ...

33 **ముస్లిమ్ మహిళ :** ఆడపిల్ల పుడితే సంతోషించడానికి బదులు విచారం ఎందుకు? ...

39 **మస్‌జిద్‌లు విజ్ఞాన కేంద్రాలు :** సంపూర్ణ జ్ఞానాన్ని ఇచ్చే ఖుర్‌ఆన్, హదీస్, సీరత్, చారిత్రక పుస్తకాలతో ప్రతీ మస్‌జిద్ శోభనిచ్చే విధంగా చేయవలసిన కృషి ...



**సంవత్సర చందా :**

**రూ. 200/-**

*For online payments, Please contact Dr. N. Srinivasa Rao (Cell: 9491103017)*

M.O. చేయవలసిన చిరునామా:

**వెలుగుబాట ఎడ్యుకేషనల్ సొసైటీ**

2-8-31, కోట బజార్,

సామర్లకోట-533440

**మీ ఫోన్ నంబర్ తప్పనిసరిగా వ్రాయండి**

మీ పూర్తి ఎడ్రస్‌ను, ఫోన్ నెంబర్లతో సహా **M.O.** ఫారమ్‌పై వ్రాయండి.

లేదా

క్రింది నెంబర్‌కు

మీ వివరాలను **SMS** చేయండి.

**Cell : 9491103017**

ఇతర వివరాలకై సంప్రదించండి

డా॥ నాగిరెడ్డి శ్రీనివాసరావు, *M.Sc.,Ph.D.* **Cell : 9491103017**

**M.O. పంపినా లేక బ్యాంక్ ఎకౌంట్‌లో డిపాజిట్ చేసినా, వెంటనే ఫోన్ చేసి చెప్పవలసిందిగా కోరుతున్నాము**

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్ (అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో)

# పుకార్లు

ముహమ్మద్(స)వారు చెప్పారు : **“పుకార్లు వ్యాపింప జేసేవాడు స్వర్గంలో ప్రవేశించడు.”**

(అబూదావూద్, సహీహ్, 4871, పుస్తకం 40, అధ్యా. 33, సంపుటి 5)

---

అల్లాహ్ యొక్క సందేశహరులైన ముహమ్మద్(స)వారు చేసిన పై బోధన ఎంతమందికి తెలుసు? నమాజ్, రోజా, హజ్జ్ చేయడం, జకాత్ ఇవ్వడం ఇవన్నీ ఏ ప్రయోజనాన్ని ఆశించి చేస్తున్నట్లు? **స్వర్గం కోసమే కదా!** మరి అటువంటప్పుడు ఆ స్వర్గంలో ప్రవేశించే అవకాశాన్ని పోగొట్టే సూక్ష్మ విషయాల గురించి జాగ్రత్త ఎందుకు తీసుకోవడం లేదు? జుమ్మా (శుక్రవారం) ప్రసంగాలు దేనికోసం ఏర్పాటు చేశారు? ప్రజలను సంస్కరించడానికి మరియు వారిని చెడుకు దూరంగా ఉంచడానికి అవసరమైన విషయాలు తెలపడానికే! కాని ఈ ప్రసంగాలు రొటీన్ అయిపోయాయి. వాటిలో సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు మరియు వాటికి ఖుర్'ఆన్, సున్నత్ వెలుగులో ఉన్న పరిష్కారాల కోసం కొంచెం కూడా స్థానం కల్పించడం లేదు.

అస్సామ్‌లో ఏమి జరుగుతుందో తెలియదు. గొడవలకు కారణం ఎవరికీ స్పష్టంగా తెలియదు. ఆ విషయాల గురించి ఎటువంటి వాస్తవాలు మీడియాలో వెలుగు చూడలేదు. అందుకు కారణం కూడా తెలియదు. కాని మీడియాలో కనిపించేవి మాత్రం కొన్ని ఫొటోలు, వాటిలో ఉన్నవి, ముంబైలో తగలబడుతున్న మీడియా వాహనాలు, రాళ్ళు విసురుతున్న కొందరు ముస్లిమ్ యువకులు. అంతేకాకుండా ధక్షిణాది రాష్ట్రాల నుండి ఎందరో ఉద్యోగులు తమ రాష్ట్రానికి వలస పోతున్నారు. వీరంతా ఎందుకు వెళుతున్నారు? ఎవరు దాడులు చేస్తారని వీరంతా భయపడుతున్నారు? పరోక్షంగా ఇది అంతా ముస్లిములనే సూచిస్తుంది. కాని తెలుసుకోవలసిన ముఖ్యమైన నిజం ఏమిటంటే, ప్రభుత్వం వారిని రక్షిస్తుందనే నమ్మకం వారిలో ఏ కోశానా లేదని.

మొట్టమొదట మజ్లిస్ నాయకుడు ఓవైసీ గారు హైదరాబాద్‌లో ఉద్యోగాలు చేస్తున్న అస్సామీయుల దగ్గరకు వచ్చి భయపడ నవసరం లేదని వారికి భరోసా ఇచ్చి తన సెల్ నంబర్‌ని కూడా వారికి ఇచ్చినట్లు ఓ దినపత్రికలో వచ్చింది. అయినా సరే, వారికి బెదిరింపు ఫోన్లు వస్తున్నాయని, మెస్సేజ్‌లు అందుతున్నాయని, వాటి వల్లనే వారు తమ రాష్ట్రానికి వలస వెళుతున్నట్లు మీడియా చాలా కవరేజి ఇచ్చింది. ఇవన్నీ పరోక్షంగా ముస్లిములపై ఓ మచ్చ పడటానికే దోహదం చేస్తున్నాయి, వాటి వెనుక ఉన్న సంకల్పం ఏదైనప్పటికీ.

ఎవరో కొందరు అల్లర్లు చేస్తే, వాటి వలన మొత్తం ముస్లిమ్ సమాజానికే చెడ్డ పేరొస్తుంది. సంవత్సరాలపాటు ‘ఇస్లామ్’ను తీవ్రవాదంతో ముడిపెట్టి అమెరికా ప్రభుత్వం తన చెప్పుచేతల్లో ఉండే మీడియా చేత మరియు ఇతర దేశాల చేత ఇస్లామ్‌పై దుష్ప్రచారం చేయించింది. కాని అసలు టెర్రరిస్ట్ అమెరికా ప్రభుత్వమేననే సత్యం ప్రపంచం గుర్తించింది. కాని ప్రజలు గుర్తించే లోపే, ఎందరో ముస్లిములు మానసిక ఆవేదనకు గురి అయ్యారు. ఎందరో ప్రాణాలు పోగొట్టుకున్నారు, ఎంతోమంది జైళ్ళలో మగ్గుతున్నారు.

ఇటువంటి పుకారులు వ్యాపిస్తున్నప్పుడు ప్రారంభంలోనే వాటిని ఆపడానికి ముస్లిమ్ నాయకులు ఎందుకు ప్రయత్నించరు? రమదాన్ నెలలో చివరి జుమ్మా ప్రసంగం అనంతరం, ప్రసంగం వలన ప్రభావితమైన దాదాపు 200 మంది యువకులు లక్నోలో అల్లర్లు చేస్తే, మీడియా వాటికి ఎంత గొప్ప కవరేజి ఇచ్చిందో, దానికి కారణమెవరో ముస్లిమ్ నాయకులు ఎప్పుడు తెలుసుకుంటారు? లక్నోలో ఉండే మొత్తం ముస్లిములు దాదాపు 7 లక్షల 50వేల మంది. వారిలో ఈ అల్లర్లు చేసిన వారు కేవలం ఓ 200 మంది. కాని చెడ్డపేరు మొత్తం ముస్లిమ్ సమాజానికి. వీరి వెనుక ఏ రాజకీయ నాయకులున్నారో, ఏ మునాఫిక్‌లున్నారో అల్లాహ్‌కే తెలియాలి. రమదాన్ నెలలో ఎవరైనా దూషణకు దిగితే ముహమ్మద్(స)వారు ఇలా చెప్పమని బోధించారు: “అతడు అతనికి రెండుసార్లు చెప్పాలి, ‘నేను ఉపవాసమున్నాను’ ”. దూషణలు విన్నప్పటికీ నిగ్రహించుకోమంటే, దానికి బదులు శుభాలు మోసుకొచ్చిన రమదాన్ నెలలో అల్లర్లు చేయడమా? కోపాన్ని నిగ్రహించుకొనేవాడే నిజమైన బలశాలి అని ముహమ్మద్(స)వారి బోధనల ద్వారా తెలుస్తుంది. రమదాన్ నెలలో కేవలం తినడం, త్రాగడం నుండి నిగ్రహించుకుంటే సరిపోతుందా? ఎక్కడో అస్సామ్‌లో జరిగిన దాడికి, ఇక్కడ ఎవరో ఒకరిపై విరుచుకు పడటం భావ్యమేనా? **ఇది ఖుర్'ఆన్ ఆదేశాలకి పూర్తిగా వ్యతిరేకం.** అస్సామ్‌లో జరిగిన విషయాలు వార్తా పత్రికలలో రాలేదు. కాని ఎవరో కొద్దిమంది ఆకతాయిలు రాళ్ళు విసిరితే, అటువంటి సంఘటనలకు మాత్రం విపరీతమైన పబ్లిసిటీ ఇస్తుంది మీడియా. ఇది ముస్లిమ్‌లపై జరుగుతున్న మీడియా దాడి అని చెబితే మీడియా అంగీకరిస్తుందా?

**వివిధ ముస్లిమ్ జమాత్‌ల మధ్య ఐక్యత కోసం ఏ నాయకుడూ కృషి చేయడు.** కాని దానికి బదులు వారి మధ్య బేధాలను పెంచడానికి మాత్రం ఊకదంపుడు ఉపన్యాసాలు మరియు లక్షలు, కోట్లు ఖర్చుపెట్టి బ్రహ్మాండమైన ప్రోగ్రామ్స్ నిర్వహిస్తారు. **కాని ఇటువంటివి జరిగేటప్పుడే ఖుర్'ఆన్ మరియు ముహమ్మద్(స)వారి బోధనల ప్రకారం ముస్లిములు ఎంత సంయమనంతో వ్యవహరించాలో కనీసం ఓ ప్రెస్‌మీట్ పెట్టి చెప్పడానికి ప్రయత్నించాలనే జ్ఞానం కూడా వారికి లేకపోవడం విచారకరం.** అన్నీ జరిగాక తీరిగ్గా మాట్లాడటం సున్నత్ కాదు. ఇండ్లు కాలుతున్నాయనగానే వెంటనే ఆర్పే ప్రయత్నం చేయాలి గాని, సమస్తం కాలిపోయాక నెమ్మదిగా తీరిగ్గా వస్తే ప్రయోజనం ఏముంది? ఊరి స్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో, ఆ తరువాత దేశ స్థాయిలో ప్రతీ జమాత్‌కి నాయకులున్నారు. **మరి వీరంతా ఏమి చేస్తున్నారు? వీరి బాధ్యతలు ఏమిటి?** వీరు జ్ఞానం గలవారని నాయకులుగా ఎన్నుకోబడ్డారా? లేక డబ్బున్న వారని లేదా రాజకీయ పలుకుబడి ఉన్నవారని నాయకులయ్యారా?

నాయకులు పట్టించుకోకపోతే సామాన్య ప్రజానీకమైనా జాగ్రత్తలు తీసుకోవాలి. శాంతి ధర్మమైన ఇస్లామ్ ఆదేశాలను ఖాతరు చేయకుండా అల్లర్లు చేసిన వారిని గుర్తించి, **వారికి ధర్మాన్ని బోధించాలి.** వినకపోతే వారిని సోషల్ బాయ్‌కాట్ చేయాలి కనీసం కొంతకాలమైనా. వారు చేసే


చిన్న పని వలన మీకు మరియు మీ పిల్లలకు భవిష్యత్తులో సమాజంలో ఎంతో అన్యాయం జరగవచ్చు. మరియు మానసిక ఆవేదనకు గురికావచ్చు. పవిత్రమైన రమదాన్ నెలలోనే ఇటువంటివి జరగడాన్ని వెనువెంటనే ఖండించక పోతే ఎలా? మేము సామాన్యులమేగాని నాయకులం కాదని తప్పించు కోవడానికి లేదు. అసలు అస్సామ్‌లో ఏమి జరిగిందో వాస్తవాలను జమాత్ నాయకులు స్పష్టంగా తెలపాలి. అన్యాయానికి గురైన వారికి సహాయం ఏ విధంగా అందించాలో ఆలోచించాలి. ఒక ప్రతినిధి బృందం వెళ్ళి ప్రధానమంత్రిగారికి, దేశాధ్యక్షుడికి వివరించాలి. సత్వర సహాయం అందడానికి అందరూ కృషి చేయాలి. **అరచినంత మాత్రాన అన్యాయానికి గురైనవారికి మేలు జరుగదు.** సమస్యను గుర్తించి, దానిని పరిష్కరించాలి. అస్సామ్‌లో ముస్లిముల గురించి ముంబైలో నిరసన తెలపాలని అనుకున్నవారికి ముందుగా తమ రాష్ట్రంలోని జైళ్ళలో ఎందరో అమాయక ముస్లిములు, కనీసం **తమ తరఫున వాదించుకోవడానికి లాయర్లను ఏర్పాటు చేసుకోలేని దీన స్థితిలో ఉంటే,** వారికి సహాయపడాలని ఎప్పుడూ అనిపించ లేదా? అస్సామ్‌లో అన్యాయానికి గురైన వారి గురించి, బర్మాలో అన్యాయానికి గురిఅయిన వారి గురించి సహించలేక రోడ్లపైకి వచ్చిన వీరిని తమ రాష్ట్రంలోని ముస్లిములకు జరిగిన అన్యాయం కదిలించ లేకపోయిందా? వారు జైలుకి వెళ్ళడానికి చేసిన నేరం కేవలం వారు ముస్లిములు కావడమేనని ఆవేదనతో పలుకుతున్న వారి పలుకులు వీరికి అందలేక పోవడం ఆశ్చర్యకరమైన విషయం కాదా? నేరం చేసిన వారికి తప్పనిసరిగా శిక్ష పడాలి. కాని నేరం చేయనివారు జైళ్ళలో మగ్గుతుంటే, వారికి న్యాయ సహాయం కూడా అందకపోతే, ఆ పాపానికి సమాజమంతా బాధ్యత వహించాలి.

పాలించేవారి పరిస్థితి కూడా అదే విధంగా ఉంది. ముందు జాగ్రత్తలు తీసుకోవడానికి ఎటువంటి ప్రయత్నం చేయనే లేదు. ప్రజాక్షేమాన్ని అటకెక్కించారు. ఏదైనా SMS వస్తే, వాటిగురించి పూర్వాపరాలు ఆలోచించకుండా ఇతరులకు ప్రజలు ఫార్వర్డ్ చేసేస్తున్నారు. శాంతి ధర్మమైన ఇస్లామ్ ఔన్నత్యాన్ని చాటి చెప్పడానికి బదులు, తోటివారు ఇస్లామ్‌ను అపార్థం చేసుకునే విధంగా చేసే ఏ పనినైనా నిరోధించవలసిన బాధ్యత ప్రతీ ముస్లిమ్‌పై ఉంది. **ఒక పుకారుని ఆపడానికి బదులు, దానిని వ్యాపింపజేస్తే స్వర్గానికి దూరం కావలసి వస్తుందని నేటి యువతరం తెలుసుకోవాలి.** మంచిని బోధించడం మరియు చెడును నిరోధించడం ప్రతీ ముస్లిమ్‌పై అల్లాహ్ ఉంచిన బాధ్యత. చేతితో చెడును ఆపడానికి ప్రయత్నించాలి, కుదరకపోతే నోటితో ఆపడానికి ప్రయత్నించాలి. అది కుదరకపోతే హృదయంతో ప్రయత్నించాలి. ఈ చివరి ప్రయత్నం బలహీన విశ్వాసాన్ని తెలియజేస్తుంది. జరుగుతున్న వాటి వెనుక సంకల్పం ఏదైనా గాని, వీటికి బాధ్యత వహించవలసింది మరియు అల్లాహ్‌కు సమాధానం చెప్పుకోవలసింది ముఖ్యంగా నాయకులే! **వీరి అసమర్థతను ప్రజలు నిలదీయాలి.** ఏ సమస్య అయినా వస్తే వెంటనే ప్రతిస్పందించి వలసింది నాయకుడే! మన హెూమ్ మినిస్టర్‌గారు పాకిస్తాన్ వెబ్‌సైట్లే ఈ పుకార్లకు కారణం అని చెబుతున్నారు. మన దేశంలో ఏ చిన్న విషయం జరిగినా పాకిస్తాన్‌పై నెడుతున్నారని ఆ దేశ నాయకులు ప్రతిస్పందించారు. ఇంటర్‌నెట్‌లో ఇటువంటి పుకార్లే కాకుండా, మనిషిలో ఉండే మానవత్వాన్ని మంటకలిపే ఎన్నో అశ్లీల వెబ్‌సైట్లు ఉన్నాయి. అరాచకాలకు కారణమయ్యే సైట్లు ఎన్నో ఉన్నాయి. తుఫాను వస్తుందని తెలియగానే వెంటనే చర్యలు తీసుకోవడం లేదా? ఈ తుఫానులేమైనా ఇంటర్‌నెట్ నుండి వస్తున్నాయా?

జనవరి 1వ తారీఖున కర్ణాటకలోని సిందగి పట్టణంలో జరిగిన ఒక సంఘటనను ఇక్కడ గుర్తు చేసుకుందాం. ఇది వరకు శాంతిబాట ఎడిటోరియల్‌లో చెప్పాము. అక్కడి తహసిల్దార్ ఆఫీస్ ఎదురుగా పాకిస్తాన్ జాతీయ జెండాను కొందరు ఎగురవేశారు. పోలీసులు తెలిపిన సమాచారాన్ని బట్టి మతకలహాలను రెచ్చగొట్టేందుకు 'శ్రీరామసేన' సభ్యులే ఆ జెండా (flag)ను ఎగురవేశారు. అంతవరకూ మొత్తం 7గురిని అరెస్ట్ చేసి బళ్ళారి జిల్లా జైలుకు తరలించారు. 'శ్రీరామసేన' అనేది ఓ pro-hindutva outfit. శ్రీరామసేన సభ్యులే పాకిస్తాన్ జెండా ఎగురువేసి దానిని ముస్లిములు ఎగురవేశారని నమ్మించి, మత సామరస్యాన్ని పాడు చేయడానికి పథకం వేశారుగాని పోలీసులు దానిని భగ్నం చేశారు. అయితే అరెస్ట్ అయిన ఏడుగురు తమ సభ్యులు కాదని మరియు వారు RSS కు చెందినవారని 'శ్రీరామసేన' సభ్యులు చెప్పారు. వారు ఓ విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి, అరెస్ట్ అయినవారికి మరియు RSS కి మధ్య సంబంధాలున్నాయని తెలిపే ఫొటోలను సాక్ష్యాలుగా చూపారు. అంతేకాకుండా RSS పేరును ఈ గొడవలోకి రాకుండా చేయడానికి పోలీసులపై ఒత్తిడి ఉందని కూడా ఆరోపించారు. పోలీసుల దగ్గర నుండి 'ద హిందూ' విశ్వసనీయంగా సేకరించిన సమాచారాన్ని బట్టి ఈ మొత్తం పథకం వెనుక ఎన్నికైన ఓ బిజెపి పార్టీ ప్రజాప్రతినిధి హస్తం ఉంది. ఒకవేళ పోలీసులు ఈ పన్నాగాన్ని భగ్నం చేసి ఉండకపోతే, రాజకీయ లాభం కోసం ఓ వ్యక్తి రెచ్చగొట్టే కలహాలకు ఎన్ని ప్రాణాలు బలి అయిపోయి ఉండేవో! ఎన్ని సంవత్సరాలపాటు ఆ చిచ్చు రగులుతూ ఉండేదో? ఈ 21వ శతాబ్దంలో కొందరు రాజకీయ నాయకులు నరరూప రాక్షసులుగా మారిపోతున్నారు. ఇది పాశ్చాత్య దేశాల విష సంస్కృతి. **ఈ వార్త అన్ని న్యూస్ పేపర్లలో రాలేదు.** దీనికి మీడియా కవరేజి లేదు. ఇటువంటివి జరిగినప్పుడు దేశాధ్యక్షుడు బహిరంగంగా ఖండించి, ఎక్కడైనా ఆవిధంగా జరిగితే, వాటిని నమ్మవద్దని హెచ్చరిస్తే బావుండేది. మరి కర్నాటకలో జరిగిన సంఘటనకు కారకులు మన వాళ్ళే. **కాని వారి వెనుక మన భారతదేశ ప్రభుత్వం యొక్క ప్రమేయం ఏమీ లేదు.** సమాజ విద్రోహ శక్తులు అన్ని సమాజాలలో మాటువేసుకుని ఉంటాయి. అటువంటి శక్తులను ఎదుర్కోవడానికి యంత్రాంగం సిద్ధంగా ఉండాలి. అంతేగాని ఎవరో చేయించారని చేతులు దులుపుకుంటే సరిపోదు. ఏదైనా SMS వచ్చినప్పుడు, ఆ పుకార్లను వ్యాపింప జేయకుండా ముందుగా పోలీస్ డిపార్ట్‌మెంట్‌కి తెలియపరిస్తే బాగుంటుందని మా వ్యక్తిగత అభిప్రాయం. పొరుగువాడు మన ఇంటికి నిప్పుపెడితే, ముందుగా ఆ మంటలు ఆర్పడానికి ప్రయత్నించాలి.

**ఇస్లామ్ హింసతో వ్యాపించ లేదు. మానవత్వంతో వ్యాపించింది.** ఇప్పటికైనా నాయకులు మరియు **ప్రత్యేకంగా ముస్లిమ్ ప్రజలు ఓసారి ఆలోచించుకోవాలి.** లేకపోతే తీర్పుదినం నాడు అల్లాహ్ ముందు మన సత్కార్యాలు **వృథా కావచ్చేమో!** అల్లాహ్‌కు భయపడాలి. ఇస్లామ్ ఆదేశాల ప్రకారం జీవించి 'శాంతి'ని వ్యాపింప జేద్దాం, ఇన్షా అల్లాహ్! ఈ రమదాన్ నెలలోనైనా చాలామందిలో తఖ్వా పెరిగి ఉంటుందని ఆశిస్తూ, ముస్లిములంతా మస్జిద్‌లను విజ్ఞానకేంద్రాలుగా మార్చుకుని ఏయే సందర్భాలలో ఎంత సంయమనం పాటించాలో తెలుసుకుని ఇతరులకు ఆదర్శంగా ఉండేలా చేయమని అల్లాహ్‌ను వేడుకుంటున్నాము(ఆమీన్).

**- శాంతిబాట టీమ్**



# అరబీ భాషలో
# సర్వమానవాళికి అల్లాహ్ యొక్క సందేశం

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

అనంత కరుణామయుడు, అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

24

## ఖుర్'ఆన్ తఫ్సీర్

البقرة

**2. సూరహ్ అల్-బఖరా**

( గత సంచిక తరువాయి )

### 35వ ఆయత్ నుండి 42వ ఆయత్ వరకూ

అల్లాహ్ యొక్క ఆదేశాన్ని ఆదమ్(అ) మరియు ఆయన భార్య హవ్వా(అ) అందుకున్నారు. ఆ ఆదేశం ప్రకారం వారు స్వర్గంలో నివశించ వచ్చు మరియు వాటి శుభాలను అనుభవించవచ్చు. **ఇది వారికి శుభవార్త.** అయితే ఒక హెచ్చరిక కూడా చేశారు. అదేమిటంటే, ఒక చెట్టు దగ్గరకు పోవద్దని, ఆ విధంగా చేయడం ద్వారా ఉల్లంఘించే వారిలో చేరవద్దని. వారిద్దరూ అల్లాహ్ హెచ్చరికను ఎంతమాత్రమూ పెడచెవిని పెట్టాలనుకునేవారు కాదు. కాని షైతాన్ వారిని మోసం చేశాడు. అందువలన వారిద్దరు కూడా స్వర్గాన్ని విడిచి వెళ్ళ వలసిందిగా ఆదేశించబడ్డారు. భూమిని వారి నివాస స్థలంగా చేసుకోవలసి వచ్చింది.

భూమిపై వారి పరిస్థితి స్వర్గంలో వలే ఉంటుందా? స్వర్గ శుభాలు ఇక్కడ లభించవు.

ఖుర్'ఆన్‌లో చెప్పబడింది. షైతాన్ వారిద్దరినీ వారున్న స్థితి నుండి బయటకి తీశాడు. వాస్తవానికి వారు బయటకు తీయబడింది అల్లాహ్ ఆదేశం చేతనే, కాని షైతాన్ ఒక మధ్యవర్తిగా మరియు ఓ మూలకంగా ఇక్కడ ఉపయోగించబడ్డాడని మరియు అభియోగం అతడికి ఆపాదించడం జరిగిందని మనం తెలుసుకోవాలి.

ఎందుకంటే, తన ఇష్టప్రకారం షైతాన్ ఏదైనా చేయాలని అనుకుంటే, అది చేయగల శక్తి అతనికి లేదు. అల్లాహ్ అనుమతి లేకుండా ఎవరూ ఏ పనీ చేయలేరు.

ఖుర్'ఆన్‌లో వాడబడిన పదం **'ఉస్కున్'** (నివాసం). ఈ అరబీ పదం స్వర్గంలో ఆదమ్(అ) మరియు హవ్వా(అ)వారి నివాసం తాత్కాలికమని సూచిస్తుంది. సూచించిన ఒక చెట్టు దగ్గరకు పోవద్దని వారిద్దరినీ అల్లాహ్ ఆదేశించారు. అంటే ఆ చెట్టు యొక్క పండ్లు తినకూడదని మాత్రమే చెప్పినట్లు కాదు. ఆ చెట్టు దరిదాపులకు కూడా వెళ్ళరాదని. కాని షైతాన్ మోసం వలన ఆ నిషేధాన్ని ఆయన(అ) మరచిపోయారు. అంతేగాని అల్లాహ్ ఆదేశాన్ని ఆదమ్(అ) బాహాటంగానే తిరస్కరించి పాపం చేసినట్లుగా మనం భావించకూడదు. ఇదే విషయాన్ని ఖుర్'ఆన్ 20వ సూరహ్‌లో ఇలా తెలియ జేస్తుంది.

> **"మరియు వాస్తవానికి, మేము ఇంతకు పూర్వం ఆదమ్‌తో ఒక వాగ్దానం చేయించి ఉన్నాము, కాని అతడు దానిని మరచిపోయాడు మరియు మేము అతనిలో స్థిరత్వాన్ని చూడలేదు."** (ఖుర్'ఆన్ 20:115)

ఇబ్నె హాతిమ్ ఉల్లేఖనం. ఉబయ్ బిన్ కాబ్ చెప్పారు, ముహమ్మద్ (స)వారు చెప్పారు, "నిశ్చయంగా అల్లాహ్ సృష్టించారు ఆదమ్(అ) వారిని పొడవుగా, ఒత్తైన జుట్టుతో, పూర్తిగా కొమ్మలున్న ఖర్జూరపు చెట్టువలే. ఆదమ్(అ) నిషేధించబడిన చెట్టు నుండి ఫలాన్ని తిన్నప్పుడు, అతని దుస్తులు తొలగిపోయాయి. మరియు మొదట కనిపించింది ఆయన మర్మాంగ ప్రదేశం. ఆయన తన మర్మాంగ ప్రదేశాన్ని చూడగానే, స్వర్గంలో పరుగెట్టాడాయన మరియు ఆయన జుట్టు ఒక చెట్టులో ఇరుక్కు పోయింది. ఆయన ప్రయత్నించారు బయటకు తీయడానికి మరియు అర్రహ్మాన్ (అల్లాహ్) ఆయనను పిలిచారు : **"ఓ ఆదమ్! నా నుండి పరుగెడుతున్నావా?"** ఆదమ్(అ)వారు అర్రహ్మాన్ (అల్లాహ్) మాటలను వినగానే, ఆయన అన్నారు, **"ఓ నా ప్రభూ! లేదు, కాని సిగ్గుపడి"** (ఇబ్నె అబీ హాతిమ్ 1:129)

షైతాన్ వారిద్దరినీ ఏ విధంగా మోసం చేసాడో క్లుప్తంగా ఖుర్'ఆన్‌లోనే మరో సూరహ్‌లో ఇవ్వబడింది.

"... షైతాన్ వారిద్దరి చూపులకు మరుగుగా ఉన్న వారిద్దరి మర్మాంగాలను వారికి బహిర్గతం చేయటానికి, రహస్యంగా వారి

చెవులలో అన్నాడు : ''మీరిద్దరూ 'అల్లాహ్ యొక్క దూతలు' అయి పోతారని, లేదా మీరిద్దరూ శాశ్వత జీవితాన్ని పొందుతారని మీ ప్రభువు, మీ ఇద్దరినీ ఈ వృక్షం నుండి నివారించాడు.'' మరియు షైతాన్ వారిద్దరితో ప్రమాణం చేస్తూ పలికాడు : ''నిశ్చయంగా, నేను మీ ఇద్దరి శ్రేయోభిలాషిని''.

ఈ విధంగా వారిద్దరిని మోసపుచ్చి, తన (పన్నాగం) వైపునకు త్రిప్పుకున్నాడు. వారిద్దరూ ఆ వృక్ష (ఫల)మును రుచి చూడగానే వారిద్దరి మర్మాంగాలు వారికి బహిర్గత మయ్యాయి. అప్పుడు వారు తమపై స్వర్గపు ఆకులను కప్పుకోసాగారు. మరియు వారి ప్రభువు వారిద్దరినీ పిలిచి అన్నాడు : ఏమీ? నేను మీ ఇద్దరినీ ఈ చెట్టు వద్దకు పోవద్దని నివారించలేదా? మరియు నిశ్చయంగా, షైతాన్ మీ ఇద్దరి యొక్క బహిరంగ శత్రువని చెప్పలేదా?'' (ఖుర్'ఆన్ 7:20-22)

పై ఆయత్‌లు మనకు ఓ ముఖ్య విషయాన్ని బోధిస్తున్నాయి. అదేమిటంటే, ఆదమ్(అ)వారు తొలిమానవుడు కదా! అంతేకాకుండా, ఆదమ్(అ) మరియు హవ్వా(అ) తొలి దంపతులు. వారు సృష్టించబడి ఎంతోకాలం కూడా గడవలేదు. కాని వారు తమ మర్మాంగాలను చూసుకోగానే సిగ్గుపడ్డారు. అంటే తొలి మానవుడి నుండే శరీరాన్ని కప్పుకోవడం మరియు సిగ్గుపడటం అనేది ఉందని స్పష్టంగా తెలుస్తుంది. అంతేకాకుండా క్రింది ఆయత్‌లో మనందరిని ఉద్దేశించి అల్లాహ్ చెబుతున్నారు.

**"ఓ ఆదమ్ సంతానమా! వాస్తవానికి మేము మీ కొరకు వస్త్రాలను కల్పించాము. అవి మీ మర్మాంగాలను కప్పుతాయి మరియు మీకు అలంకారమిస్తాయి. మరియు అల్లాహ్ పట్ల భీతియే అన్నిటి కంటే శ్రేష్ఠమైన వస్త్రం. ...."** (ఖుర్'ఆన్ 7:26)

ఉత్తమ నడవడిక మరియు ఉత్తమ అలవాట్లు తొలి మానవుడి నుండి ఆచరణలో ఉన్నాయి.

### ఆదమ్(అ)వారు స్వర్గంలో ఎంత కాలం ఉన్నారు?

ఆదమ్(అ)వారు స్వర్గంలో ఉన్న కాలం చాలా స్వల్పం.

హాకిమ్ గ్రంథస్థం చేసినదాని ప్రకారం. ఇబ్నె అబ్బాస్(రజి) చెప్పారు,

**"ఆదమ్(అ)వారు స్వర్గంలో నివశించడానికి అనుమతి నివ్వబడ్డారు, అసర్ నమాజ్‌కి మరియు సూర్యాస్తమయానికి మధ్య నున్న కాల వ్యవధిలో."**

[హాకిమ్ వ్యాఖ్యానించారు - ఇద్దరు షేఖ్‌ల (బుఖారీ, ముస్లిమ్) ప్రకారం ఇది సహీహ్ అని. కాని వారిద్దరూ వారి సేకరణలలో ఈ హదీస్‌ను చేర్చలేదు. (హాకిమ్ 2:542)]

అంతేకాకుండా, ఇబ్నె అబ్బాస్(రజి)వారు చెప్పిన విషయాన్ని ఇబ్నె అబీ హాతిమ్ గ్రంథస్థం చేశారు, **"అల్లాహ్ పంపారు ఆదమ్(అ)వారిని భూమిపైకి, మక్కా మరియు తాయిఫ్ మధ్యలో నున్న దహ్నా అని పిలువబడే ప్రాంతానికి"** (ఇబ్నె అబీ హాతిమ్ 1:131)

హసన్ అల్-బస్రీ చెప్పిన దాని ప్రకారం, **ఆదమ్(అ) ఇండియాకు పంపబడగా, హవ్వా(అ) జిద్దాకు పంపబడ్డారు. షైతాన్‌ను బస్రాకు చాలా మైళ్ళ దూరంలో ఉన్న మస్తుమేసన్‌కు.**

ఇండియా అంటే ప్రస్తుత ఇండియా కాదు. ఇది లక్షల సంవత్సరాల పూర్వం జరిగిన సంఘటన. ఎందుకంటే స్వాతంత్ర్యానికి పూర్వం ఇండియాలో పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్ మరియు శ్రీలంక కలిసి ఉండేవి. ఇప్పుడు అవి వేర్వేరు దేశాలై పోయాయి. దేశ హద్దులు ఎప్పుడూ ఒకే విధంగా ఉండవు. పైన ఇద్దరు తెలిపిన విషయాలు ఒకదాని కొకటి విరుద్ధం కావు. విశ్లేషించి వ్రాయడానికి లభించిన ఈ సమాచారం సరిపోదు. ఇక్కడ ముఖ్యంగా తెలుసుకోవలసింది ఏమిటంటే, ఆదమ్(అ)వారు మరియు హవ్వా(అ)వారు ఒకే చోట దింపబడలేదని.

ముస్లిమ్ (1976) మరియు నసాయీ(1374) గ్రంథాలలో ఓ ఉల్లేఖనం ఉంది.

అబూహురైరా(రజి)వారి ఉల్లేఖనం. రసూలుల్లాహ్ (స)వారు చెప్పారు, ''శుక్రవారం ఉత్తమమైన రోజు ఆ రోజే సూర్యుడు ఉదయించాడు. శుక్రవారం నాడు అల్లాహ్ ఆదమ్(అ)ని సృష్టించారు. స్వర్గంలోకి ప్రవేశింప జేశారు మరియు దాని నుండి అతనిని బహిష్కరింప జేశారు.''

**"తరువాత ఆదమ్, తన ప్రభువు నుండి కొన్ని మాటలు గ్రహించాడు (పశ్చాత్తాపపడి క్షమాభిక్ష కోరాడు) మరియు ఆయన (అల్లాహ్) అతని పశ్చాత్తాపాన్ని అంగీకరించాడు. నిశ్చయంగా, ఆయనే పశ్చాత్తాపాన్ని అంగీకరించేవాడు, అపార కరుణా ప్రదాత."** (ఖుర్'ఆన్ 2:37)

ఈ పై ఆయత్‌ను అల్లాహుతాలా ఖుర్'ఆన్‌లో మరోచోట ఇలా వివరించారు :

వారిద్దరూ విన్నవించుకున్నారు : **"ఓ మా ప్రభూ! మాకు మేము అన్యాయం చేసుకున్నాము. మరియు నీవు మమ్మల్ని కరుణించకపోతే మమ్మల్ని క్షమించకపోతే నిశ్చయంగా మేము నాశనమైపోయే వారమవుతాము."** (ఖుర్'ఆన్ 7:23)

పై ఆయత్‌లో భాగంపై అస్-సుద్ది వ్యాఖ్యానించారు.

**"తరువాత ఆదమ్, తన ప్రభువు నుండి కొన్ని మాటలు గ్రహించాడు"**
(37వ ఆయత్‌లోని మొదటి భాగం)

''ఆదమ్(అ) అడిగారు, **'ఓ ప్రభూ! మీరు సృష్టించలేదా నన్ను మీ చేతులతోనే?'**

అల్లాహుతాలా అన్నారు, **'ఔను'**

ఆయన అడిగారు, **'మరియు నేను తుమ్మినప్పుడు, మీరు అన్నారు, 'అల్లాహ్ నీకు అనుగ్రహించుగాక ఆయన కరుణని'. మీ కరుణ మీ ఆగ్రహం కంటే ముందుండదా?'**

ఆయన సమాధానమివ్వబడ్డాడు, **'ఔను'**.

ఆదమ్(అ) అడిగారు, **'మరియు మీరు ముందుగా నిర్ణయించలేదా నేను చెడు కార్యాన్ని చేయడానికి** (ఆ చెట్టు ఫలాన్ని తినడానికి)**?'**

ఆయన సమాధానమివ్వబడ్డాడు, **'ఔను'**

ఆయన అడిగారు, **'నేను పశ్చాత్తాపపడితే మీరు నన్ను తిరిగి స్వర్గానికి పంపుతారా?'**

అల్లాహ్ అన్నారు, **'ఔను'**.

(హాకిమ్ ఈ హదీసును తన ముస్తద్రక్‌లో గ్రంథస్తం చేశారు. అత్తబరి 1:543, 1:542 మూలం : తఫ్సీర్ ఇబ్నె కసీర్)

అల్లాహ్ నుండి మాటలను గ్రహించాడు అంటే పశ్చాత్తాపపడి, క్షమాభిక్ష ఎలా కోరుకోవాలో ఆయన తెలుసుకున్నారని అర్థమౌతుంది.

అల్లాహ్ యొక్క అనుగ్రహానికి బదులు, ఆయన ఆగ్రహాన్ని పొందితే తట్టుకోలేరు కదా! షైతాన్ వలన మోసగించబడి ఆదేశాన్ని మరచి పోయారు. ప్రవక్తలు అతి సూక్ష్మ దోషానికి కూడా విపరీతంగా భయ పడతారు. ఆదమ్(అ)వారు తొలి ప్రవక్త మరియు సందేశహరులు. తన ప్రవక్త హృదయంలోని వేదన సర్వలోకాల సృష్టికర్తయైన అల్లాహ్‌కు తెలుసు. ఆయన అర్రహ్మాన్ (అనంత కరుణామయుడు), అర్రహీమ్ (అపార కరుణా ప్రదాత). పశ్చాత్తాపంతో కూడిన మానసిక వ్యధను ఆదమ్(అ)వారి నుండి దూరం చేయడానికి ఏ విధంగా తన ప్రభువును క్షమాపణ కోరాలో అల్లాహుతాలా నేర్పారు.

ఇక 37వ ఆయత్‌లోని రెండవ భాగంలో అల్లాహ్ ఇలా ప్రకటించారు:

**"నిశ్చయంగా, ఆయన (అల్లాహ్) అతని పశ్చాత్తాపాన్ని అంగీకరించాడు. నిశ్చయంగా, ఆయనే పశ్చాత్తాపాన్ని అంగీకరించే వాడు, అపార కరుణా ప్రదాత."**

దీని అర్థం - అల్లాహ్ క్షమిస్తారు వారిని, ఎవరైతే తమ తప్పుకు విచారపడి మరియు ఆయన వైపు పశ్చాత్తాపంతో మరలుతారో. దీని అర్థం క్రింద నియ్యబడిన అల్లాహ్ యొక్క ప్రకటనల వలే ఉంది.

> ''ఏమీ? వాస్తవానికి **అల్లాహ్ తన దాసుల పశ్చాత్తాపాన్ని అంగీకరిస్తాడని** మరియు వారి దానాలను (సదఖాత్‌లను) స్వీకరిస్తాడని వారికి **తెలియదా?** నిశ్చయంగా, అల్లాహ్! ఆయన మాత్రమే, పశ్చాత్తాపాన్ని అంగీకరించేవాడు, అపార కరుణా ప్రదాత.'' (ఖుర్ఆన్ 9:104)

> ''మరియు పాపం చేసినవాడు, లేదా తనకు తాను అన్యాయం చేసుకున్న వాడు, తరువాత **అల్లాహ్‌ను క్షమాభిక్షకై వేడుకుంటే** అలాంటివాడు అల్లాహ్‌ను క్షమాశీలుడు, అపార కరుణాప్రదాతగా పొందగలడు! (ఖుర్ఆన్ 4:110)

> ''మరియు ఎవడైతే, పశ్చాత్తాపపడి సత్కార్యాలు చేస్తాడో! నిశ్చయంగా అలాంటివాడు హృదయపూర్వకంగా అల్లాహ్ వైపునకు **పశ్చాత్తాపంతో మరలుతాడు!**'' (ఖుర్ఆన్ 25:71)

> **మేము (అల్లాహ్) ఇలా అన్నాము : "మీరంతా ఇక్కడి నుండి దిగిపొండి." ఇక నా తరపునుండి మీకు మార్గదర్శకత్వం తప్పక వస్తూ ఉంటుంది. అప్పుడు ఎవరైతే నా మార్గ దర్శకత్వాన్ని అనుసరిస్తారో వారికి ఎలాంటి భయమూ ఉండదు. మరియు వారు దు:ఖపడరు కూడా.**
>
> **కాని ఎవరైతే (మార్గదర్శకత్వాన్ని) తిరస్కరిస్తారో మరియు మా ఆయత్ (సూచన)లను అసత్యాలని ఖండిస్తారో, అలాంటివారు నరకాగ్ని వాసులవుతారు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు. (2:38-39)**

## ఆదమ్(అ)వారిని భూమిపైకి దింపడం శిక్షగా భావించకూడదు

30వ ఆయత్‌లో అల్లాహ్ చెప్పిన మాటలను గుర్తుకు తెచ్చుకోండి. తన దూతలతో ఇలా అన్నారు "వాస్తవంగా నేను భూమిలో ఒక ప్రతినిధిని సృష్టించబోతున్నాను".

ఆదమ్(అ)వారి పశ్చాత్తాపాన్ని అల్లాహ్ అంగీకరించిన తరువాత 'మీరు భూమిపైకి దిగిపొండి' అనే ఆదేశాన్ని అల్లాహ్ రద్దు చేయలేదు. అల్లాహ్ వారిద్దరిని క్షమించారు కాబట్టి, 'భూమిపైకి దిగిపొండి' అనే ఆదేశాన్ని శిక్షగా భావించే అవకాశమే లేదు. ఎందుకంటే అల్లాహుతాలా క్షమిస్తే శిక్ష ఉండదు.

అయితే ఇక్కడ తీరు మారింది. ప్రారంభంలోని ఆదేశం అధికారాన్ని సంక్రమింపచేయడాన్ని సూచిస్తే, భూమిపైకి పంపడమనేది శిక్షను ఉద్దేశించినది. మనుష్యుల మధ్య శతృత్వం విషయానికొస్తే, అది వివేకమనే తీరును సూచిస్తుంది. **భూమిపైకి ప్రతినిధిగా పంపడం అనేది గౌరవమేగాని శిక్ష కాదు.** పై సంఘటనలో ఆదమ్(అ) మరియు హవ్వా(అ)వారి యొక్క పశ్చాత్తాపం గురించి చెప్పుకున్నాం. ఈ పశ్చాత్తాపాన్ని అరబీలో **'తౌబహ్'** అంటారు. ఇది మూడు ముఖ్య విషయాలను కలిగి ఉంది.

- ఒకరు తాను చేసిన పాపాన్ని పాపంగా గుర్తించి, ఆ పాపం విషయంలో సిగ్గుపడి తీవ్రంగా పశ్చాత్తాప పడాలి.
- ఆ పాపం చేయడాన్ని పూర్తిగా వదిలెయ్యాలి.
- మరోసారి ఆ పాపం చేయకుండా ఉండటానికి మనస్సును స్థిరంగా ఉంచుకోవాలి.

**వీటిలో ఏది తప్పినా ఆ తౌబా స్వచ్ఛమైనది కాదు.**

కేవలం నోటితో పశ్చాత్తాప పలుకులు పలికినంత మాత్రాన సరిపోదు.

అల్లాహ్ ప్రకటించినది ఏమిటంటే ఆదమ్(అ), హవ్వా(అ) మరియు షైతాన్‌ను భూమిపైకి పంపినప్పుడు, ఆయన వారిని హెచ్చరించారు, ఆయన గ్రంథాలను అవతరింపజేస్తారని మరియు ప్రవక్తలను మరియు తన సందేశహరులను వారి వద్దకు పంపుతారని (అంటే వారి సంతానం వద్దకు పంపుతారని).

అబూ అల్-ఆలియహ్ చెప్పారు, (పై ఆయత్‌లో ప్రస్తావించ బడిన) "అల్-హుదా'' అనే అరబీ పదం (ఇలా) వివరిస్తుంది - ప్రవక్తలను, సందేశహరులను, స్పష్టమైన సూచనలను మరియు సులభమైన వివరణగా.

**"అప్పుడు ఎవరైతే నా మార్గదర్శకత్వాన్ని అనుసరిస్తారో"** అనే దానికి అర్థం ఏమిటంటే, ఎవరైతే నేను పంపిన గ్రంథాలలో ఉన్న దానిని మరియు ఏదైతే నేను సందేశహరులతో పంపానో దానిని స్వీకరిస్తారో,

**"వారికి ఎలాంటి భయమూ ఉండదు"** *- ఇది పరలోకానికి సంబంధించి.*

**"మరియు వారు దు:ఖపడరు కూడా"** *- ఇది ఈ లోకానికి సంబంధించి.*

ఇదే విధంగా సూరహ్ తా-హా లో అల్లాహుతాలా ఇలా తెలియ జేస్తున్నారు.

**(అల్లాహ్) అన్నాడు : "మీరిద్దరూ కలిసి ఇక్కడి నుండి దిగిపొండి. మీరు ఒకరి కొకరు శత్రువులై ఉంటారు. కాని నా తరపు నుండి మీకు మార్గదర్శ కత్వం తప్పక వస్తూ ఉంటుంది. కావున నా మార్గదర్శకత్వాన్ని అనుసరించే వాడు మార్గభ్రష్టుడూ కాడు మరియు దురవస్థకూ గురికాడు.** (ఖుర్ఆన్ 20:123)

ఇదే విషయంపై ఇబ్నె అబ్బాస్(రజి)వారి వ్యాఖ్యానం అత్-తబరి (18:389)లో ఉంది.

**"అతడు ఈ లోకంలో మార్గభ్రష్టుడు కాడు లేక దురవస్థకు గురికాడు పరలోకంలో"**

ఇక 39వ ఆయత్‌లో చెప్పిన తిరస్కారాల విషయం గురించి వివరణ ఏమిటో తెలుసుకోవడానికి 20వ సూరహ్‌లో 124వ ఆయత్ చూడాలి.

**"మరియు ఎవడైతే నా సందేశం నుండి విముఖుడవుతాడో నిశ్చయంగా, అతని జీవితం ఇరుకైపోతుంది. మరియు పునరుత్థాన దినమున అతనిని అంధునిగా లేపుతాము."** (ఖుర్ఆన్ 20:124)

**ఓ ఇస్రాయీల్ సంతతివారలారా! నేను మీకు చేసిన ఉపకారాన్ని జ్ఞాపకం చేసుకోండి. మరియు నాతో చేసిన వాగ్దానాన్ని నెరవేర్చండి. నేను మీతో చేసిన వాగ్ధానాన్ని నెరవేర్చుతాను. మరియు మీరు నాకు మాత్రమే భయపడండి.**

**మరియు మీ వద్దనున్న వాటిని ధృవీకరిస్తూ నేను అవతరింప జేసిన (ఈ ఖుర్ఆన్)ను విశ్వసించండి. మరియు దీనిని తిరస్కరించే వారిలో మీరు మొట్టమొదటి వారు కాకండి. మరియు అల్ప లాభాలకు నా సూచన (ఆయత్)లను అమ్మకండి. కేవలం నా యందే భయభక్తులు కలిగి ఉండండి. (ఖుర్ఆన్ 2:40-41)**

పై ఆయత్‌లకు వివరణ :

ఇస్రాయీల్ సంతానాన్ని అల్లాహ్ ఆదేశిస్తున్నారు ఇస్లామ్ స్వీకరించమని మరియు ముహమ్మద్(స)వారిని అనుసరించమని. ఆయన వారికి వారి పితామహుడైన ఇస్రాయీల్ (అల్లాహ్ ప్రవక్త యాఖూబ్-అ)ని గుర్తు చేస్తున్నారు.

## ఇస్రాయీల్ - అల్లాహ్ యొక్క ప్రవక్తయైన యాఖూబ్(అ)

అబూదావూద్ అత్-తయాలిసి గ్రంథస్థం చేశారు, అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్(రజి)వారు చెప్పిన విషయాన్ని, "యూదుల ఒక సమూహం ప్రవక్త(స)వారి వద్దకు వచ్చింది మరియు ఆయన(స) వారితో అన్నారు.

هَلْ تَعْلَمُو اَنَّ اِسْرَائِيلَ يَعْقُوبُ ؟

**"మీకు తెలుసా ఇస్రాయీల్, యఖూబ్ అని?"**

వారు అన్నారు, **"అవును, అల్లాహ్ సాక్షి"**

اَللّٰهُمَّ اشْهَدْ

ఆయన(స) అన్నారు, **"ఓ అల్లాహ్! నీవు సాక్షిగా ఉండు"**

(ముస్నద్ అత్-తయాలిసి, 356)

## ఇస్రాయీల్ సంతానంపై అల్లాహ్ యొక్క అనుగ్రహాలు

అల్లాహ్ చెప్పారు, **"నేను మీకు చేసిన ఉపకారం జ్ఞాపకం చేసుకోండి"**

*ఈ వాక్యంపై ముజాహిద్ ఇలా వ్యాఖ్యానించారు,* **"అల్లాహ్ యూదులకు చేసిన ఉపకారాలు - ఆయన రాళ్ళ నుండి నీరు ఎగసిపడేలా చేశారు, మన్నా, సల్వాలను క్రిందికి దింపారు, వారిని ఫిరౌన్ బానిసత్వం నుండి రక్షించారు."**

*అబూ అల్-ఆలియహ్ కూడా చెప్పారు,*

**"అల్లాహ్ ఇక్కడ ప్రస్తావించిన ఉపకారం, వారి నుండే ప్రవక్తలను మరియు సందేశహరులను ఆయన (అల్లాహ్) పంపడం."**

ఈ ఆయత్ (2:40) మూసా(అ)వారు ఇస్రాయీలీయులకు చెప్పిన దాని వలే ఉందని ఇబ్నె కసీర్‌గారు చెప్పారు,

మరియు మూసా తన జాతి ప్రజలతో ఇలా అన్నారు : "నా జాతి ప్రజలారా! **అల్లాహ్ మీకు చేసిన అనుగ్రహాలను జ్ఞాపకం చేసుకోండి, ఆయన మీలో నుండి ప్రవక్తలను ఆవిర్భవింప జేశాడు. మరియు మిమ్మల్ని సార్వభౌములుగా చేశాడు. మరియు** (ఆ కాలంలో) **ప్రపంచంలో ఎవ్వరికీ ప్రసాదించని** (అనుగ్రహాలను) **మీకు ప్రసాదించాడు.** (ఖుర్ఆన్ 5:20)

ముహమ్మద్ బిన్ ఇస్‌హాక్ చెప్పారు, ఇబ్నె అబ్బాస్(రజి)వారు చెప్పారు, **"నేను మీకు చేసిన ఉపకారాన్ని జ్ఞాపకం చేసుకోండి."** అర్థం, "నా సహకారం మీకు మరియు మీ తండ్రులకు, అంటే ఫిరౌన్ మరియు అతని ప్రజల నుండి వారిని రక్షించడం.''

**(తఫ్సీర్‌లో మరికొంత భాగం ఇన్షా అల్లాహ్ వచ్చే సంచికలో...)**

## పశ్చాత్తాపంతో చేసిన ప్రవక్తల వేడుకోలు

ఆదమ్(అ) :

**"ఓ మా ప్రభూ! మాకు మేము అన్యాయం చేసుకున్నాము. మరియు నీవు మమ్మల్ని కరుణించకపోతే! మమ్మల్ని క్షమించకపోతే! నిశ్చయంగా మేము నాశనమైపోయేవారం అవుతాము."** (ఖుర్ఆన్ 7:23)

యూనుస్(అ)

**"... వాస్తవానికి నీవు తప్ప మరొక ఆరాధ్యుడు లేడు, నీవు సర్వలోపాలకు అతీతుడవు, నిశ్చయంగా నేనే అపరాధులలోని వాడను."** (ఖుర్ఆన్ 21:87)

మూసా(అ) :

**"ఓ నా ప్రభూ! నాకు నేను అన్యాయం చేసుకున్నాను. కావున నన్ను క్షమించు!" (అల్లాహ్) అతనిని క్షమించాడు. నిశ్చయంగా ఆయన క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత. (మూసా) అన్నాడు : "ఓ నా ప్రభూ! నీవు నాకు మహోపకారం చేశావు. కావున నేను ఇక ఎన్నటికీ నేరస్తులకు సహాయపడను!"** (ఖుర్ఆన్ 28:16-17)

*మనల్ని క్షమించేవాడు కేవలం అల్లాహ్ మాత్రమే!*

## ఖుర్'ఆన్ అర్థం చేసుకుంటూ చదవండి

**ఖుర్'ఆన్‌లోని ఒక వాక్యాన్ని మరో వాక్యం ఏ విధంగా వివరిస్తుందో ఈ శీర్షికలో పాఠకులు గమనించి ఉంటారని ఆశిస్తున్నాము. కాబట్టి ఖుర్'ఆన్ అర్థం చేసుకుంటూ చదవండి.**

**అరబీ భాష నుండి ఏ భాషలో కూడా ఖుర్'ఆన్ సరియైన విధంగా అనువదించ బడలేదు. ఏ అద్భుతం చూసినా సరే దానిని మాయాజాలం అని కొట్టిపారేసే ఆనాటి అరబ్బులు, ఈ ఖుర్'ఆన్‌ను మాత్రం అద్భుతంగా తెలుసుకోగలిగారు అంటే, దానికి కారణం ఈ గ్రంథంలో వాడిన అరబీ భాషా శైలి.**

**కాబట్టి అరబీ నేర్చుకోండి. ఖుర్'ఆన్ యొక్క ప్రభావం మీ హృదయంపై సరిగ్గా పడాలంటే, అరబీలో అర్థం చేసుకున్నప్పుడే అది సంపూర్ణంగా సాధ్యమౌతుంది. తొలి మానవుడైన ఆదమ్(అ) వారి భాష అరబీ.**

కపట విశ్వాసులు మరియు విరోధులు వక్రీకరించలేని భాష. **మీరు అరబీ భాష నేర్చుకునేంత వరకూ, ఖుర్'ఆన్‌ను మీకు అర్థమైన భాషలో అర్థం చేసుకుంటూ చదవండి. కాని అల్లాహ్ పేరు, అల్లాహ్‌గా ఏ అనువాదమైనా కలిగి ఉండకపోతే, అటువంటి ఖుర్'ఆన్ అనువాదానికి దూరంగా ఉండండి.**

మీ బంధువులు మరియు స్నేహితులను శాంతిబాట చందా దారులుగా చేర్చి సత్యాన్ని వ్యాపింప చేయడంలో సహకరించమని కోరుతున్నాము.

**డి.టి.డి.సి. కొరియర్ ద్వారా కాపీని పొందగోరువారు సంవత్సర చందా రూ. 200/- కు అదనంగా మరో రూ. 100/- చెల్లిస్తే, మీకు కొరియర్ ద్వారా పంపిన వెంటనే కన్‌సైన్‌మెంట్ నంబర్ మీకు ఎస్.ఎమ్.ఎస్. చేస్తాము, ఇన్శా అల్లాహ్**

## కొత్తగా చేరిన పాఠకులకు మా విన్నపం

మాకు ఉన్న పోస్టల్ లైసెన్స్ ప్రకారం ప్రతీ నెల 15వ తారీఖున శాంతిబాట పోస్ట్ చేయవలసి ఉంది. ఒకొక్కసారి కొన్ని వ్యాసాల పరిశోధన కొరకు ఎక్కువ సమయం అవసరమౌతుంది. సాంకేతిక సమస్యల వలన కూడా పత్రిక ఆలస్యం కావచ్చు.

### సంవత్సర చందా వివరాలు :

**రూ. 200/- పోస్టల్ మనియార్డర్ (M.O.) ద్వారా**

**క్రింది ఎడ్రస్‌కు పంపండి.**

**వెలుగుబాట ఎడ్యుకేషనల్ సొసైటీ**
2-8-31, కోట బజార్, సామర్లకోట-533440
మనియార్డర్ చేయగానే 9491103017కి ఫోన్ చేసి
తెలియజేయవలసిందిగా కోరుతున్నాము

**ఎక్కువ చందాలను పంపగోరువారు**
**క్రింది ఎకౌంట్‌లో డిపాజిట్ చేయవచ్చు.**
SBI A/c No. 10428633092
Waltair, Visakhapatnam-530003
Contact : Dr. N. Srinivasa Rao, Cell:9491103017
velugubaata@gmail.com
info@saanthibaata.net

**మొదటి సంవత్సరం సంచికలు**
(తొలి సంచిక ఆగష్టు 2009 మినహా)
**మరియు 2వ సంవత్సరం సంచికలు కావలసిన వారు**
**రూ. 365/- మనియార్డర్ చేయగలరు.**

**కేవలం ఏదో ఒక ఆర్టికల్ మాత్రమే అవసరమైతే**
**మా వెబ్‌సైట్ www.saanthibaata.net నుండి**
**ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.**

మీ కవర్‌పై ఉండే ఎడ్రస్ స్లిప్‌పై మీ ఫోన్ నంబర్ లేకపోయినా లేక మీ నంబర్ మారినా ఆ నంబర్‌ను వెంటనే మాకు తెలియజేయండి.

ప్రపంచ శాంతి దూత

సన్మార్గ బోధకుడు
నాయకుడు
ఆదర్శనీయుడు

# ముహమ్మద్ (స) వారి

**బోధనలు ఆచరణలు**

మంచిగా మానవత్వంతో బ్రతకమనే హితబోధను ప్రతి మనిషి తన ఊహతెలిసిన దగ్గరనుండి వింటూనే ఉంటాడు. అయితే ఏది మంచి? ఏది చెడు? కొంతమంది తమ దృష్టిలో ఫలానా విషయం మంచిది అని సమర్ధిస్తారు. అదే విషయాన్ని మరికొందరు పూర్తి చెడుగానూ తీసుకుంటారు. అంతెందుకు, ఒకే మనిషిలో ఒకే పనిపై, తన జీవితంలోని వివిధ దశలలో వేర్వేరు అభిప్రాయాలు జనిస్తాయి. నిజంగా మంచి చెడులపై మనుషులయొక్క వ్యక్తిగత అభిప్రాయాలనే గనుక పరిగణనలోకి తీసుకుంటే, అన్ని పనులూ మంచి పనులే. అలాగే అన్నీ కూడా చెడ్డపనులే అవుతాయి.

కేజీ బరువున్న వస్తువును, ప్రపంచంలో ఎక్కడకు తీసికెళ్లినా అది కేజీ బరువే ఉంటుంది. అలాగే కొలతలకు కూడా ప్రపంచవ్యాప్తంగా ఒకటే ప్రమాణముంది.

మరి మనిషి జీవనానికి లేదా ఆచరణకు ప్రపంచవ్యాప్తంగా అలాంటి ఓ ప్రమాణం లేదా? ప్రపంచంలోని ఏ మారుమూలనుండి ఏ వ్యక్తిని తీసుకున్నా, అతని శారీరక నిర్మాణం, అతని అవయవాల పనితీరు తదితర అంశాలన్నీ మిగతా ప్రాంతాలలోని మనుషులలాగే ఒకే విధంగా ఉంటాయి కదా!

మనిషి అనే ఈ జీవయంత్రాన్ని తయారుచేసి, దానికి అవసరమైన ప్రోగ్రామింగ్‌ను చేసిన సృష్టికర్తకే తెలుసు - ఈ మనిషికి ఏది మంచి చేస్తుందో, ఏది చెడు చేస్తుందోనన్న విషయం.

మంచి చెడుల ప్రమాణాలు ఖుర్'ఆన్‌లో ఉన్నాయి. అయితే ఆ ప్రమాణాల ప్రకారంగా ఎటువంటి సందేహానికి లోనవకుండా ఉండేందుకు ముహమ్మద్(స) మనందరి శిక్షణకై ఎన్నో విషయాలను ఆచరించి చూపారు. ఖుర్'ఆన్ యొక్క ఆదేశాల ప్రకారంగా దైవప్రవక్త ముహమ్మద్ (స)ఆచరించిన పనులను మరియు ఆయన యొక్క ప్రవచనాలను హదీస్‌లు అంటారనే విషయం చాలామందికి తెలుసు. సమకాలీన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, వేల సంఖ్యలో ఉన్న హదీసులలోని కొన్ని హదీసులను ఎన్నుకొని ఈ శీర్షిక ద్వారా ఇన్షాఅల్లాహ్ అందిస్తూ ఉంటాము.

## ఉత్తమ సమాజం (19)

**ఈ నెల ప్రత్యేకం : ఉత్తమ లక్షణాలు** (Best Character)

**"మరియు మీరు ప్రజలకు సాక్షులుగా ఉండటానికి మరియు సందేశహరుడు (ముహమ్మద్) మీకు సాక్షిగా ఉండటానికి మేము మిమ్మల్ని ఒక మధ్యస్థ (ఉత్తమ మరియు న్యాయశీలమైన) సమాజంగా చేశాము ....." (ఖుర్'ఆన్ 2:143)**

"And thus we have made you a **median [i.e. just] community** that you will be witnesses over the people and the Messenger will be a witness over you ....." (Qur'an 2:143)

**"మీరే మానవజాతి (హితం) కొరకు నిలబెట్టబడిన ఉత్తమ సమాజం వారు. మీరు మంచిని ఆదేశించే (బోధించే)వారు మరియు చెడును నిరోధించే వారు మరియు మీరు అల్లాహ్ యందు విశ్వాసం కలిగి ఉన్నవారు ..." (ఖుర్'ఆన్ 3:110)**

"You are the **best nation** produced [as an example] for mankind. You enjoin what is right and forbid what is wrong and believe in ALLAH ....." (Qur'an 3:110)



ఒక సమాజం ఉత్తమ సమాజం కావాలంటే జీవనోపాధి గురించి ఇతరులపై ఆధారపడకుండా, ఏ రిజర్వేషన్లు లేకుండానే ఏ విధంగా సాధించవచ్చో జూన్-జూలై'10 సంచికలోనూ, ఆర్థికంగా స్థిరపడిన తరువాత మనపై నున్న బాధ్యతలను తెలుసుకుని మసలుకోవాలని చెబుతూ, ముఖ్య బాధ్యతలను హదీస్‌ల ద్వారా క్లుప్తంగా తరువాయి సంచికలో వివరించడం జరిగింది. వ్యాపారం మరియు వ్యవసాయ ఉత్పత్తులు వాటికి సంబంధించిన విషయాలను, సంపాదన గురించి ఈ శీర్షికలోని గత మూడు వ్యాసాలలో అందించడం జరిగింది. హరామ్(నిషిద్ధ) వ్యాపారాలు చేయకూడదు. హలాల్ (ధర్మసమ్మతమైన) వ్యాపారంలో కూడా ఏ ఏ విషయాలు ప్రవక్త(స)వారిచే నిషేధించేబడ్డాయో, ఏవి అనుమతించబడ్డాయో చెప్పడం జరిగింది.

వ్యాపారం గురించి, వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాల గురించి, సంపాదన గురించి ముఖ్య విషయాలను ముహమ్మద్(స)వారి బోధనల ద్వారా తెలుసుకున్నాము. కేవలం బోధనలు వినడం వలన ఉత్తమ సమాజం ఏర్పడదు. వాటిని ఆచరణలో పెట్టాలి. వాటిలో కొన్నింటిని ఆచరణలో పెట్టడానికి నాయకుడు కఠినంగా వ్యవహరించాలి కూడా.

ఇదే శీర్షికలో వెనుకటి వ్యాసంలో జ్ఞానాన్ని 'ప్రాపంచిక జ్ఞానం మరియు ధార్మిక జ్ఞానం' అని వేర్వేరు జ్ఞానాలుగా విభజించ నవసరం లేదని, ఇస్లామీయ జ్ఞానమున్నవానికి ప్రాపంచిక జ్ఞానం బాగా ఉంటుందని చెప్పడం జరిగింది. ఇస్లామ్ అంటే కేవలం బోధించబడే ధర్మం కాదు. దానితోపాటు ఆచరణ కూడా ఉండాలి. ఇస్లామీయ జ్ఞానమున్న వ్యక్తి ఏదైతే ప్రజలకు బోధిస్తాడో అతడు కూడా దానిని ఆచరిస్తాడు.

## ముస్లిములు అలవరచు కోవలసిన BEST CHARACTER ఉత్తమ లక్షణాలు

ఉత్తములుంటేనే ఆ సమాజం ఉత్తమ సమాజం అవుతుంది. అసలు ఉత్తముడంటే ఎవరు? అల్లాహ్ యొక్క సందేశహరుడైన ముహమ్మద్(స)వారు మానవోత్తముడు. ఈయన మనకు రోల్ మోడల్. ఉత్తముడు అంటే మంచి అలవాట్లు మరియు మంచి లక్షణాలు కలవాడని ముహమ్మద్(స)వారు చెప్పారు. **ప్రతీ ముస్లిమ్ ఉత్తముడు కావాలి.** అంటే అతడు విశ్వాసి కావాలి.

ప్రవక్త(స)వారు **ఫాహిష్ కాదు మరియు ముతఫహ్హిష్ కాదు**. ఫాహిష్ అంటే చెడుమాటలు మాట్లాడే వ్యక్తి. ముతఫహ్హిష్ అంటే అసహ్యకరమైన చెడుమాటలు చెప్పి ప్రజలను నవ్వించేవాడు. ప్రవక్త(స)వారు అటువంటి వ్యక్తి కాదని చెప్పే హదీస్ :

> మస్రూఖ్ ఉల్లేఖనం. అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ ప్రస్తావించారు అల్లాహ్ యొక్క సందేశహరులు(స) చెప్పిన దానిని, ఆయన(స) ఫాహిష్ కాదు, ముతఫహ్హిష్ కాదు. అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ ఇంకా చెప్పారు: "అల్లాహ్ యొక్క సందేశహరులు(స) చెప్పారు, **"మీలో ఉత్తములు మంచి అలవాట్లు, మంచి లక్షణాలు (BEST CHARACTER) కలవారు."** (సహీహ్ బుఖారీ, 6029, పుస్తకం 78, అధ్యా. 38, సంపుటి 8)

పై హదీస్‌లో **ఫాహిష్** అంటే చెడుమాటలు మాట్లాడే వ్యక్తిగా అనువదించడం జరిగింది. అయితే ఈ అరబీ పదానికి Al-Mawrid (అరబీ-ఇంగ్లీష్ డిక్షనరీ) లో ఇచ్చిన అర్థాలు దిగువున చూడండి :

Obscene (అసహ్యకరమైన), Indecent (అసభ్యకరమైన), Lewd (వ్యభిచరించే), Immoderate (మితిమీరిన), Oppressive (నిరంకుశంగా ఉండే), Heavy (విసుగు పుట్టించే), Outrageous (విపరీతమైన), Dirty (కలుషితమైన), Foul (ఏహ్యమైన), Filthy (బూతులు మాట్లాడే), Bawdy (అశ్లీలమైన (సంభాషణ)), Exorbitant (విపరీతమైన), Extravagant (దుబారాయైన), Enormous (విపరీతమైన), Grievous (దారుణమైన, ఘోరమైన), Gross (నీతి మాలిన), Flagrant (నింద్యమైన, దూష్యమైన), Glaring (తీక్షణమైన), Atrocious (క్రౌర్యం గల), Abominable (అసహ్యకరమైన), Monstrous (జుగుప్సాకరమైన), Ribald (అమర్యాదగా మాట్లాడే), Shameless (సిగ్గుపడని), Vulgar (మొరటైన), Unreasonable (హేతుబద్ధంగా ఆలోచించని), Serious (గంభీరమైన).

పైన తెలిపిన పదాలు 'ఫాహిష్' అనే వ్యక్తిని వర్ణిస్తున్నాయి. విశ్వాసి (మోమిన్)కి పై లక్షణాలు ఉండవు.

**పై హదీస్‌కు అరబీ మూలం :**

حدَّثَنا حَفصُ بنُ عُمَر : حدَّثَنا شُعبَةُ، عَنْ سُلَيمانَ : سَمِعتُ أبا وائِلٍ : سَمِعتُ مَسرُوقاً قالَ : قالَ عَبدُ اللهِ بنُ عَمرٍو ح.

وَحدَّثَنا قُتَيبَةُ حَدَّثَنا جَرِيرٌ، عَنِ الأعمَشِ، عَنْ شَقِيقِ بنِ سَلَمَةَ، عَنْ مَسرُوقٍ، قالَ : دَخَلْنا عَلى عَبدِ اللهِ بنِ عَمرٍو حِينَ قَدِمَ مَعَ مُعاوِيَةَ الى الكُوفةِ، فَذَكَرَ رَسُولَ اللهِ ﷺ فَقالَ : لَمْ يَكُنْ فاحِشاً وَلا مُتَفَحِّشاً، وَقالَ : قالَ رَسُولُ اللهِ ﷺ : ((اِنَّ مِنْ خَيرِ كُمْ أحْسَنَكُمْ خُاُقاً)).

> అబూదర్దా(రజి)వారి ఉల్లేఖనం. ప్రవక్త(స)వారు చెప్పారు : **ఏదీ లేదు చాలా ఎక్కువగా తూగేది త్రాసులో ఉత్తమ కేరక్టర్ కంటే.** (ఉస్నిల్ జులుఖ్) (అబూదావూద్, సహీహ్, 4799, పుస్తకం 40, అధ్యా.7, సంపుటి 5)

తీర్పుదినం నాడు త్రాసులో పుణ్యాల బరువు ఎక్కువుంటేనే స్వర్గం లభిస్తుంది. BEST CHARACTER ద్వారా లభించే బరువు కంటే ఎక్కువ తూగగలిగేది ఏదీ లేదని పై హదీస్ ద్వారా స్పష్టంగా తెలుస్తుంది. కాబట్టి అందరూ BEST CHARACTER ని అలవరచుకోవాలి.

విశ్వాసి (మోమిన్)కి మంచి లక్షణాలు మరియు మంచి అలవాట్లు ఉంటాయి. ఆ లక్షణాలు మరియు అలవాట్లు ఏమిటో ప్రతీ ముస్లిమ్ తెలుసుకుని, తదనుగుణంగా ఆచరించినప్పుడు అతడు విశ్వాసి కాగలుగుతాడు.

> అబూహురైరా(రజి)వారి ఉల్లేఖనం. ప్రవక్త(స)వారు చెప్పారు, "ఎవరైతే విశ్వసిస్తారో అల్లాహ్‌ను మరియు ప్రళయదినాన్ని, **పొరుగింటివానికి హాని చేయకూడదు**, మరియు ఎవరైతే విశ్వసిస్తారో అల్లాహ్‌ను మరియు ప్రళయదినాన్ని, **తన అతిథి పట్ల దయతో, వ్యవహరించాలి** మరియు ఎవరైతే విశ్వసిస్తారో అల్లాహ్‌ను మరియు ప్రళయదినాన్ని **మంచినే మాట్లాడాలి లేక మౌనంగా ఉండాలి.**" (సహీహ్ బుఖారీ, 6136, పుస్తకం 78, అధ్యా. 85, సంపుటి 8)

పొరుగువారిపట్ల మోమిన్లు (విశ్వాసులు) ఏ విధంగా ప్రవర్తించాలో ఇదే శీర్షికలో అక్టోబర్-నవంబర్, 2010 సంచికలో వివరంగా చెప్పుకున్నాము. విశ్వాసికి ఉండవలసినవి కేవలం పై మూడు లక్షణాలే కాదు. ఇంకా చాలా లక్షణాలున్నాయి. పై హదీస్‌లో 3 లక్షణాలు చెప్పడం జరిగింది. (చూడండి: పేజీలు 46 - 52 శాంతిబాట **2**(3 &4) సంచిక)

**ఇస్లామ్ ప్రకారంగా చేసే ప్రతీ మంచిపని సదఖా** (దానమే) అవుతుంది. **ప్రతీ ధర్మసమ్మతమైన పని ఆరాధనలో ఓ భాగమే!** కేవలం సలాత్ (నమాజ్), ఉపవాసం మాత్రమే ఆరాధన కాదు. ఈ సందర్భంగా క్రింది హదీస్‌ను ఇక్కడ ప్రస్తావించడం సమంజసంగా ఉంటుంది.

అబూజర్ర్(రజి) ఉల్లేఖనం. ప్రవక్త(స)వారు చెప్పారు "ఆదమ్ కుమారుడి చేతి వ్రేళ్ళలోని మరియు కాలి వ్రేళ్ళలోని ప్రతీ ఎముకకి సదఖా (దానం) ఇవ్వాలి ప్రతీ రోజూ. ఎవరినైనా మీరు కలిసి నప్పుడు సలామ్ చేయడం దానమే! మంచిని ఆదేశించడం దానమే! చెడును నిరోధించడం దానమే! మార్గం నుండి హానికరమైన దానిని తొలగించడం దానమే! మరియు సంభోగించడం ఒకరు తన భార్యతో దానమే! వారు అన్నారు : "ఓ రసూలల్లాహ్!(స) అతడు తన కోరికను తీర్చుకున్నా, అది అతని కొరకు సదఖా? ఆయన(స) అన్నారు : మీరు చూడటం లేదా అతడు దానిని హరామ్ విధానంలో చేస్తే, అతడు పాపం చేస్తున్నట్లేనని?" మరియు ఆయన(స) చెప్పారు : "రెండు రకాత్‌ల జుహ ప్రార్థన సరిపోతుంది వీటన్నింటి బదులు." (అబూదావూద్, సహీహ్, 5243, పుస్తకం 40, అధ్యా. 159,160, సంపుటి 5)

మనం విశ్వాసికి ఉండవలసిన ఇతర లక్షణాల గురించి చెప్పడాన్ని కొనసాగించే ముందు, ఓ హదీస్‌ను ఇక్కడ చెప్పుకుందాం.

అబూ జుహైఫా ఉల్లేఖనం. ప్రవక్త(స)వారు సోదరబంధాన్ని ఏర్పరిచారు సల్మాన్(రజి) మరియు అబూ దర్దా(రజి) మధ్య. సల్మాన్ (రజి)వారు అబూ దర్దా(రజి)వారి ఇంటిని సందర్శించారు మరియు ఉమ్మే దర్దా హీనస్థితిలో ఉన్న దుస్తులను ధరించడాన్ని గమనించారు. మరియు ఆమెను అడిగారు 'మీరు ఎందుకు ఆ స్థితిలో ఉన్నారు? ఆమె సమాధానమిచ్చారు, **"మీ సోదరుడు, అబూ దర్దాకు ఆసక్తి లేదు ఇహలోక సౌకర్యాలపై"**. ఇదిలా ఉండగా, అబూ దర్దా(రజి)వారు ఇంటికి వచ్చారు మరియు భోజనాన్ని సిద్ధం చేశారు ఆయన (సల్మాన్) కొరకు మరియు ఆయనతో అన్నారు, "(మీరు) తినండి ఎందుకంటే నేను ఉపవాసమున్నాను కాబట్టి." *(ఈ ఉపవాసం నఫిల్ ఉపవాసం అని గమనించాలి)* సల్మాన్(రజి)వారు అన్నారు, **" నేను తినను నీవు తింటే తప్ప"**. కాబట్టి అబూ దర్దా(రజి) తిన్నారు. రాత్రి అయ్యాక, అబూ దర్దా(రజి) లేచారు (తహజ్జుద్ ప్రార్థన కొరకు). సల్మాన్(రజి) చెప్పారు, **"నిద్రపొండి"** మరియు ఆయన పడుకున్నారు. మరలా అబూ దర్దా (రజి) లేచారు (ప్రార్థన కొరకు). మరియు సల్మాన్(రజి) చెప్పారు, **"నిద్రపొండి"**. రాత్రి చివరి భాగం అయ్యాక, సల్మాన్(రజి)వారు ఆయనతో చెప్పారు, **"ఇప్పుడు లేవండి (ప్రార్థన కొరకు)"**. కాబట్టి వారిద్దరూ సలాత్ చేశారు. మరియు సల్మాన్(రజి) చెప్పారు అబూ దర్దాతో, "నీ ప్రభువుకు (అల్లాహ్‌కు) నీపై హక్కు ఉంది. మరియు నీకు (అంటే నీ శరీరానికి) నీపై హక్కు ఉంది మరియు నీ కుటుంబానికి నీపై హక్కు ఉంది. కాబట్టి నీపై హక్కులు కలవారి హక్కులను నీవు ఇవ్వాలి.'' తరువాత అబూ దర్దా(రజి), ప్రవక్త(స)వారిని సందర్శించారు మరియు దానిని ప్రస్తావించారు ఆయనతో. ప్రవక్త(స)వారు చెప్పారు, "సల్మాన్ నిజమే చెప్పాడు". (సహీహ్ బుఖారీ, 6139, పుస్తకం 78, అధ్యా.86, సంపుటి 8)

పై హదీస్‌లో చెప్పిన హక్కులు మాత్రమే కాకుండా, ఇంకా చాలామంది హక్కులు మనపై ఉన్నాయి. వాటన్నింటిని మనం నెరవేర్చాలి. ఇస్లామ్ సన్యాసం తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తుంది. మనం నెరవేర్చే హక్కులు కూడా ప్రార్థనలో భాగమే. పై హదీస్ ద్వారా, మనం మన తోటి సోదరులను సత్యం తెలిపి సంస్కరించవలసిన బాధ్యత మనపై ఉందని తెలుసుకోవాలి.

కేవలం సలాత్ మరియు సౌమ్, హజ్జ్‌లతో ముస్లిమ్ స్వర్గాన్ని సంపాదించు కోలేడు. అతనిపై నున్న హక్కులను అతను నెరవేర్చాలి. కాబట్టి మనపై ఎటువంటి హక్కులున్నాయో స్పష్టంగా తెలుసు కోవాలి. హదీస్‌లలో అవి స్పష్టంగా వివరించబడ్డాయి.

ఇక లక్షణాల గురించి చెప్పుకుందాం! ముందుగా ముహమ్మద్(స) వారి లక్షణాల గురించి చెప్పుకుందాం!

## ఓర్పు మరియు సహనం గలవారు - ముహమ్మద్(స)వారు

అనస్ బిన్ మాలిక్(రజి) బాలుడుగా ఉన్నప్పుడు, ఆయన తల్లిగారైన ఉమ్మే సులైమ్(రజి)వారు అతనిని ప్రవక్త(స)వారికి సేవకొరకు ఉంచారు.

అనస్(రజి)వారు చెప్పారు : **రసూలుల్లాహ్(స)వారు ప్రజలందరి కంటే ఉత్తమ లక్షణాలు (Best Character) కలిగి ఉన్నారు.** ఒక రోజు ఆయన నన్ను ఓ చిన్న ప్రయాణంపై పంపారు. మరియు నేను అన్నాను : "అల్లాహ్ సాక్షి! నేను వెళ్ళను" నా మనస్సులో నేను వెళ్ళాలని మరియు అల్లాహ్ ప్రవక్త(స) చెప్పిన దానిని చేయడానికి సంకల్పించు కున్నప్పటికీ. నేను బయటకి వెళ్ళాను మరియు బజారులో ఆడుకుంటున్న కొందరు పిల్లల పక్కగా నేను వెళుతుండగా అకస్మాత్తుగా రసూలుల్లాహ్(స)వారు నా వెనుక నుండి మెడ పట్టుకున్నారు. నేను ఆయన వంక చూశాను మరియు ఆయన(స) చిరునవ్వు నవ్వుతున్నారు.

ఆయన(స) అన్నారు : "ఓ ఉనైస్, వెళ్ళు చెప్పిన చోటుకి". నేను

అన్నాను : "అలాగే, నేను వెళుతున్నాను, ఓ రసూలల్లాహ్". అనస్ (రజి) అన్నారు: 'అల్లాహ్ సాక్షి, నేను ఆయనకు ఏడు లేక తొమ్మిది సంవత్సరాలు సేవ చేశాను మరియు నేనెన్నడూ ఎరుగను నేను చేసిన దానిపై నన్ను ఆయన ఏదైనా అనడాన్ని, "నీవెందుకు చేశావు ఫలానా ఫలానా?" అని లేక నేను చేయలేకపోయిన దాని గురించి: "నీవెందుకు చేయలేదు ఫలానా ఫలనా?"అని (అబూదావూద్, సహీహ్, 4773, పుస్తకం 40, అధ్యా.1, సంపుటి 5)

## ఆయన(స) కోపాన్ని నిగ్రహించుకునేవారు

అబ్దుల్లాహ్ చెప్పారు : "అల్లాహ్ యొక్క సందేశహరులు(స) చెప్పారు, మీలోని ఎవరిని మీరు బలమైన మల్లయోధుడిగా పరిగణిస్తారు?". వారు అన్నారు, 'ఇతరుల చేత ఓడింపబడని వాడు'. ఆయన(స) అన్నారు, "**లేదు, అతడే ఎవరైతే తనను తాను నిగ్రహించుకుంటాడో కోపం వచ్చిన సమయంలో**" (అబూదావూద్, సహీహ్, 4779, పుస్తకం 40, అధ్యా.3, సంపుటి 5)

కోపాన్ని నిగ్రహించుకోగలిగిన వాడే బలమైన మల్లయోధుడని వర్ణించడాన్ని బట్టి కోపాన్ని నిగ్రహించుకోవడం యొక్క విలువను ప్రవక్త(స)వారు స్పష్టం చేశారు. ఒకవేళ కోపమొస్తే ఏమి చేయాలో కూడా చెప్పారు :

అబూజర్(రజి)వారు చెప్పారు, అల్లాహ్ యొక్క సందేశహరులు(స) మాతో చెప్పారు : "మీలో ఎవరికైనా కోపం వస్తే అతడు నిలుచుని ఉన్నప్పుడు, క్రింద కూర్చోవాలి మరియు కోపం పోతే (మంచిది), (ఆ విధంగా) పోకపోతే అతను పడుకోవాలి." **(అబూదావూద్, సహీహ్, 4782, పుస్తకం 40, అధ్యా.3, సంపుటి 5)**

ఆయిషా(రజి)వారు చెప్పారు, **అల్లాహ్ యొక్క సందేశహరులు(స) ఎన్నడూ సేవకుడిని లేక స్త్రీని కొట్టలేదు.** (అబూదావూద్, సహీహ్, 4786, పుస్తకం 40, అధ్యా.4, సంపుటి 5)

## ఉత్తమ కేరక్టర్ ద్వారా పొందే మరో ప్రయోజనం

ఆయిషా(రజి)వారు చెప్పారు : నేను విన్నాను అల్లాహ్ యొక్క సందేశహరులు(స) చెప్పగా, "విశ్వాసి (మోమిన్) పొందుతాడు ఉత్తమ లక్షణాల ద్వారా (పగలు) ఉపవాసాలుంటూ, రాత్రుళ్ళు ప్రార్థనలలో గడిపే వ్యక్తి యొక్క స్థాయిని" (అబూదావూద్, హసన్, 4798, పుస్తకం 40, అధ్యా. 7, సంపుటి 5)

ఉత్తమ లక్షణాలు అలవరచుకోవడం వలన అతని స్థాయి ఎంత పెరుగుతుందో! పగలు ఉపవాసాలుంటూ, రాత్రుళ్ళు ప్రార్థనలో గడిపే వ్యక్తి పుణ్యం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కాబట్టి విశ్వాసం గల వ్యక్తి ముహమ్మద్(స)వారు ఆచరించి చూపిన మంచి లక్షణాలను అలవరచుకుంటే అతని పుణ్యాల స్థాయి బాగా పెరుగుతుంది.

## స్వర్గంలో వివిధ స్థాయిలు

పైన చెప్పుకున్నాం, విశ్వాసి యొక్క పుణ్యాల స్థాయి అతనికున్న మంచి లక్షణాల ద్వారా పొందుతాడని. మోమిన్ (విశ్వాసి)కు మాత్రమే స్వర్గంలో స్థానముంది. స్వర్గంలో క్రింది స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకూ ఎన్నో స్థానాలున్నాయి. మరి స్వర్గంలో ప్రవేశించిన విశ్వాసికి స్థాయి నిర్ణయం ఎలా జరుగుతుంది? ఆ స్థాయి నిర్ణయించేది కేవలం అల్లాహుతాలాయే! అయితే అల్లాహుతాలా తన సందేశహరుని ద్వారా కొన్ని సూచనలు మనకు తెలియ జేశారు. క్రింది హదీస్‌లో అటువంటి మూడు సూచనలున్నాయి.

అబూ ఉమామహ్ చెప్పారు : రసూలుల్లాహ్(స)వారు చెప్పారు : నేను విన్నవిస్తాను స్వర్గపు సరిహద్దుల్లో ఉండే ఇంటిని ఒకని కొరకు **ఎవరైతే వ్యక్తిగత అభిప్రాయంపై ఆధారపడి చేసే వాదన నుండి నిగ్రహించుకుంటాడో, అతడు సత్యంలో ఉన్నప్పటికీ.** మరియు స్వర్గం మధ్యలో ఉన్న ఓ ఇంటిని ఒకని కొరకు **ఎవరైతే అబద్ధాలు చెప్పడం నుండి, వేళాకోళం (జోకింగ్) చేసేటప్పుడు సహితం నిగ్రహించు కుంటాడో.** మరియు స్వర్గంలో ఉన్నత భాగంలో ఉన్న ఓ ఇంటిని ఒకని కొరకు **ఎవరైతే అతని లక్షణాలను (శీలాన్ని) మంచిగా చేసుకుంటాడో.** (అబూదావూద్, హసన్, 4800, పుస్తకం 40, అధ్యా.7, సంపుటి 5)

ఈ మంచి లక్షణాలు విశ్వాసులకి ఇంత గొప్ప అనుగ్రహాన్ని పొందేలా చేస్తే కొన్ని లక్షణాలు మాత్రం మనకు స్వర్గ ప్రవేశాన్ని నిరోధిస్తాయి. వాటిని తెలుసుకోవడం కూడా చాలా ముఖ్యం.

**అహంకారం :**

హారిసా బిన్ వహ్బ్(రజి) చెప్పారు : "రసూలుల్లాహ్(స) చెప్పారు: "జవ్వాజ్ లేక అహంకారి స్వర్గంలో ప్రవేశించడు. (ఇలా) చెప్పారు: "**అల్ జవ్వాజ్ అంటే మొరటు సంభాషణ.**" (అబూదావూద్, సహీహ్, 4801, పుస్తకం 40, అధ్యా. 7, సంపుటి 5)

**అంటే గర్వం, అహంకారం గల వ్యక్తులు స్వర్గంలో ప్రవేశించరు.** ఆవగింజంత అహంకారం ఉన్నా స్వర్గంలో ప్రవేశం లేదనే విషయాన్ని తెలిపే హదీస్‌లను ఇదివరకే శాంతిబాటలో తెలియజేశాము.

**పుకార్లను వ్యాపింపజేయడం :**

హుజైఫా(రజి) ఉల్లేఖనం. రసూలుల్లాహ్(స)వారు చెప్పారు : **"పుకార్లు వ్యాపింప జేసేవాడు స్వర్గంలో ప్రవేశించడు."** (అబూదావూద్, సహీహ్, 4871, పుస్తకం 40, అధ్యా. 33, సంపుటి 5)

**(తరువాయి భాగం 38వ పేజీలో)**

17

# తిరిగి గూటికి

అల్లాహ్ తెలిపిన అనేది ఏ ఒక్కరి సొత్తో కాదు. ప్రకృతిలాగే ఇది అందరికీ చెందుతుంది. ఈ వాస్తవాన్ని ఆలస్యంగానైనా సరే చాలా మంది తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం ఇస్లాం (శాంతి) ధర్మం ప్రపంచంలో అత్యంత వేగంతో విస్తరిస్తుంది. ఈ ధర్మంపై బురద చల్లడానికి పాశ్చాత్యులు చేస్తున్న కృషి వలన, ఈ ధర్మవ్యాప్తి తగ్గడానికి బదులు దీని వేగం మరింత పెరుగుతూ వస్తుంది. ఈ ధర్మాన్ని ఆచరించడం అనేది 'మత మార్పిడి' ఎంత మాత్రం కాదు. దారి తప్పిన సోదరి లేదా సోదరుడు తిరిగి తన పయనించవలసిన దారిని చేరుకోవడం వంటిది. ఇలా తిరిగి గూటికి చేరుకున్న ఓ సోదరి గురించి గాని, ఓ సోదరుని గురించి గాని ఈ శీర్షికలో పరిచయం చేయబడుతుంది.

ఇస్లాం ధర్మంలో అడుగిడిన వీరిని కొత్త ముస్లిములు లేదా నవముస్లిములు అని తోటి ముస్లిం సోదరసమాజం పిలుస్తుంది. అయితే ఇస్లాం పట్ల అవగాహన లేని కొంతమంది 'ముస్లిమ్' సోదరులుగాని, విద్వాంసులుగాని ఈ నవముస్లిముల పట్ల ప్రవర్తించే తీరు కొంతమేర అభ్యంతరకరంగానూ, ప్రియ ప్రవక్త ముహమ్మద్ (స) వారి సాంప్రదాయానికి వ్యతిరేకంగానూ ఉంటుంది. ఇస్లాం పట్ల అవగాహన ఉన్నవారు వీరిని ఆప్యాయంగా అక్కున చేర్చుకుంటున్నారు. దారి తప్పిన తమ సోదరుడు లేదా సోదరి తిరిగి తన గూటికి చేరుకున్నారన్న ఆనందోత్సాహం వారిలో స్పష్టంగా కనిపిస్తుంది.

ఇస్లాం ధర్మాన్ని అవగాహన చేసుకుంటే, ఏ ధర్మానికి చెందినవారైనా సరే, ఇది ఖచ్చితంగా సృష్టికర్త తెలిపిన ధర్మమనే విషయాన్ని అంగీకరిస్తారు. కాని ఈ ధర్మాన్ని ఆచరించడానికి మనో ధైర్యం కావాలి. అల్లాహ్ పట్ల భీతికలవారికి ఇది సునాయాసంగా లభిస్తుంది. కుటుంబానికో, సమాజానికో భయపడటం వల్లనో లేదా ఇతరత్రా కారణాల వల్లనో అల్లాహ్ ధర్మానికి చాలామంది దూరంగా ఉన్నారు.

అలాగే కొత్తగా 'ఇస్లామ్'లోకి వచ్చిన వారికి చాలా సందేహాలుంటాయి. ఒక్కసారిగా అన్ని పుస్తకాలనూ వారు చదువలేరు. ధర్మావగాహనకు కూడా వారికి కొంత సమయం పడుతుంది. అనుభవజ్ఞుల వివరణలు వీరికి చాలా అవసరం. ఇంతకు ముందరి జీవన విధానంలోని కొన్ని అభ్యంతరకరమైన అలవాట్లు నుండి దూరం కావడానికి వారిలో కొందరికి మరికొంత సమయం పట్టవచ్చు. వారు ప్రారంభంలో ఓ ప్రత్యేకమైన అవస్థకు గురై ఉంటారు. వారికి ప్రవక్తగారి సాంప్రదాయ ప్రకారం సౌమ్యంగా, సహనంతో అన్ని విషయాలను ఆకళింపు చేసుకొనేలా చేయడం, వారికి తోడుగా ఉండడం మనందరి బాధ్యత.

ఈ శీర్షిక ద్వారా వీలుని బట్టి నవ ముస్లిమ్ సోదరులకు ఎదురయ్యే ఇబ్బందులు, వాటిని సునాయాసంగా అధిగమించడానికి ఖుర్'ఆన్, హదీసుల వెలుగులో పరిష్కారాలను కూడా అందించే ప్రయత్నం జరుగుతుంది, ఇన్షా అల్లాహ్.

## నవ ముస్లిమ్? New Muslim?

*అబూబక్ర్ సిద్దీఖ్(రజి), ఉమర్ బిన్ ఖత్తాబ్(రజి), ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి), అలీ బిన్ అబీ తాలిబ్(రజి) మొదలైన విశ్వాసులంతా ఇస్లామ్ స్వీకరించిన వారే! వీరిని నవముస్లిములుగా ఎవరూ పరిచయం చేయలేదు. నమాజ్ చేయడం నేర్చుకునే వరకో లేక మస్జిద్ అలవాటు అయ్యే కొన్ని రోజుల వరకో తోటి ముస్లిములకు తెలియడానికై 'నవముస్లిమ్' అనే పదాన్ని వారి కొరకు ఉపయోగించవచ్చు. కాని వారికి ఇస్లామ్ ధర్మంపై పూర్తి అవగాహన ఏర్పడి ఇస్లామ్ ప్రకారం వారి ఆచరణ ఉన్నప్పుడు, ఎన్ని సంవత్సరాలైనా సరే వారిని 'నవ ముస్లిములు'గా పరిగణించడం సరికాదు.*

## ఏ భాష అయినా ఒక్కటే! అంతా సమానమే!

ఖుర్'ఆన్ అరబీ భాషలో అవతరించింది. అరబీ భాష ముస్లిములకు అతి ముఖ్యమైన మరియు నేర్చుకోవలసిన భాష. 'ఉర్దూ' భాష భారతీయ భాషలలో ఒక భాష మాత్రమే. 'ఉర్దూ' అంటే మార్కెట్ అని అర్థం. ఇది అరబ్బులు మరియు భారతీయుల మధ్య వ్యాపార లావాదేవీల కొరకు తయారైన భాష. అరబీ భాష కాకుండా, ఇతర ఏ భాష అయినా ముస్లిములకు ఒక్కటే! ఇస్లామ్‌లో రంగు, తెగ, లేమి, కలిమి, భాష, ప్రాంతం మొ॥న వాటిని బట్టి ఎటువంటి ప్రాముఖ్యతా లేదు. అందరూ సమానమే! కేవలం ధర్మ పరాయణత మాత్రమే ముస్లిముల స్థాయిని నిర్దేశించే కొలమానం. తెలుగు మాట్లాడేవారి కొరకు ఒక మస్జిద్, వేరే భాష మాట్లాడేవారికి మరొక మస్జిద్ ఏర్పాటు చేయాలని చేసే ఏ ప్రయత్నమైనా సున్నత్‌కి వ్యతిరేకమైనదే! అందరినీ కలిపి ఉంచే ధర్మమే ఇస్లామ్ (శాంతి).

*శాంతిబాట మొదటి సంవత్సరంలో విదేశాలలో ఇస్లామ్ స్వీకరించిన ఏడుగురు సోదరీమణుల గురించి తెలియజేయడం జరిగింది. ద్వితీయ సంవత్సరం తొలి సంచికయైన ఆగస్టు'10 సంచికలో నవముస్లిములు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ ఓ సోదరుడు ఆవేదన వ్యక్తం చేస్తూ వ్రాసిన లేఖను అందించాము.* ***ఆ సమస్యలకు ఖుర్'ఆన్ మరియు సున్నత్ విధానంలో పరిష్కార మార్గాన్ని ఇన్షా అల్లాహ్ తరువాయి సంచికలలో అందిస్తామని చెప్పడం జరిగింది.*** తరువాయి సంచికలలో కొన్నింటికి ఖుర్'ఆన్ మరియు సున్నత్ వెలుగులో పరిష్కారం అందించాము. వాస్తవ సంఘటనల ద్వారా సమస్యల పరిష్కారాన్ని తెలియజేసే ఉద్దేశ్యంతో ముహమ్మద్(స)వారి అనుచరులైన బిలాల్(రజి), అబుజర్(రజి), సల్మాన్ ఫార్సీ (రజి), అబూ ఉబైదా(రజి), సాద్ బిన్ అబీ వఖ్ఖాస్(రజి), అమ్ర్ బిన్ ఆస్(రజి)వారి జీవితచరిత్రలను క్లుప్తంగా అందించడం జరిగింది. ఇవన్నీ చదివితే ఎవరికైనా తమ సమస్యలు, పైన వివరించిన విశ్వాసుల సమస్యల కంటే చాలా చిన్నవిగా కనిపిస్తాయి. సులువుగా తమ సమస్యలను పరిష్కరించుకో గలమనే మనో ధైర్యం వారిలో ఏర్పడుతుంది. క్రిందటి సంచిక నుండి విశ్వాస స్త్రీల జీవితచరిత్రలను ఓ ఆరు నెలల పాటు అందించాలని అల్లాహ్ పేరుతో సంకల్పించడం జరిగింది. **క్రిందటి సంచికలో ఇస్లామ్‌లో తొలి ముస్లిమ్ మహిళయైన ఖదీజా (రజి) వారి గురించి క్లుప్తంగా అందించాము.**

"అమ్మా!"

# ఉమ్మె అయ్‌మన్ (రజి)

**(బరకా బిన్త్ తలబా)**

**ఈమె ఆఫ్రికన్ జాతీయురాలు. ఈమె పుట్టుక గురించి తెలియదుగాని, చివరి గమ్యం మాత్రం నిస్సందేహంగా స్వర్గం. ఈ శుభవార్తను ఆమె జీవించి ఉన్నప్పుడే విన్నారు.**

**ఈ మోమినా(విశ్వాసురాలు) అందమైన, ఆకర్షణీయమైన మహిళ కాదు. కాని సకల లోకాలకు కారుణ్యమైన ముహమ్మద్(స) వారిచే "అమ్మా!" అని పిలుపించుకోబడ్డారు. దానిని బట్టే తెలుస్తుంది - గౌరవం అనేది బాహ్య సౌందర్యాన్ని బట్టి లభించదు. ఆ విధంగా ఆమె "One of the real beautiful women of the World" అయ్యారు.**

**"... నిశ్చయంగా, మీలో అల్లాహ్ పట్ల ఎక్కువ భీతి కలవాడే, అల్లాహ్ దగ్గర ఎక్కువ గౌరవం కలవాడు ..."**

(ఖుర్'ఆన్ 49:13)

**పై ఖుర్'ఆన్ ఆయత్‌కు ఈమె ఒక ఉదాహరణ. ఎన్నో యుద్ధాలలో పాల్గొన్న ధీర వనిత.**

*ఈమె గురించి విశ్వాసుల మాతృమూర్తియైన ఆయిషా(రజి)వారు ఇలా అన్నారు :*

**"నా కళ్ళు మరియు నా చెవులు ఆమె గురించి ఉత్తమంగా ప్రభావితం చెయ్యబడ్డాయి"**

ముహమ్మద్(స)వారు ఖుర్'ఆన్ సందేశాన్ని ప్రారంభించినప్పటి నుండి యుగయుగాలుగా సమాజంలో నాటుకుపోయిన బానిసత్వం అంచె లంచెలుగా తగ్గుతూ వచ్చింది. ఈ బానిసత్వం ఒక్క అరబ్ భూభాగాలలో మాత్రమే కాకుండా, మిగతా సమాజాలలో కూడా ఉండేది. బానిసలను జంతువుల కన్నా హీనంగా చూస్తూ, వారిచేత పనులు చేయించుకుంటూ చిత్రహింసలు పెట్టేవారు.

అయితే బానిసలను దయతో చూసేవారు కూడా ఉండేవారు. అటువంటి ఓ కుటుంబంలోకి బానిసగా ఓ బాలిక ప్రవేశించింది. ఆ కుటుంబం మరెవరిదో కాదు, ముహమ్మద్(స)వారి తండ్రిగారైన అబ్దుల్లాహ్‌వారి కుటుంబం. ఈ బాలిక అబిసీనియాకు చెందినవారు. ఆమె ఏ విధంగా బానిసగా అమ్మబడ్డారో తెలియదు.

కాని ఆమె అదృష్టవశాత్తూ ప్రవక్త(స)వారి తల్లిదండ్రులైన అమీనా, మరియు అబ్దుల్లాహ్ వారి వివాహం జరగక ముందే అబ్దుల్లాహ్ గారింటికి బానిస బాలికగా చేరారు. ఆయన ఈ బాలిక పట్ల దయతో వ్యవహరించేవారు. వివాహం జరిగిన కొన్ని రోజులకే అబ్దుల్లాహ్‌గారు వ్యాపార నిమిత్తం సిరియా బయలుదేరారు. పెళ్ళయిన కొన్ని రోజులకే భర్తతో ఎడబాటుగా ఉండటం ఏ నవవధువుకైనా దు:ఖం కలిగిస్తుంది. అబ్దుల్లాహ్ గారి వంటి మంచి భర్తకు ఎడబాటుగా ఉండే విషయంలో సున్నిత మనస్కురాలైన అమీనాగారు కృంగిపోయారు.

ఆ రోజుల్లో సిరియాకు వ్యాపార నిమిత్తం వెళ్ళి రావడానికి కొన్ని నెలలు పట్టేది. అమీనా గారిని ఓదార్చేవారు మరెవరో కాదు. బాలికయైన బరకాయే. ఒక రోజు బరకా గారిని పిలిచి అమీనా గారు తనకు వచ్చిన వింత కలను గురించి చెప్పారు. ఈ కల గురించి క్రిందటి సంచికలో వివరించాము. అది విని బరకా అడిగారు, అమీనా గారు గర్భవతి

అయ్యారా అని. ఔనని ఆమె చెప్పారు. అబ్రహా అనే రాజు కాబా మస్జిద్‌పై దాడిచేయడానికి రావడం జరిగింది. అల్లాహ్ గృహమైన 'కాబా'ను అల్లాహ్‌యే రక్షించుకుంటారనే ధృడ విశ్వాసంతో ఉన్న అబ్దుల్ ముత్తలిబ్‌గారు అందరినీ పర్వతాలపైకి తీసుకు వెళ్ళారు. గర్భవతియైన అమీనా గారు కూడా ఇల్లు విడిచి పర్వత ప్రాంతానికి చేరవలసి వచ్చింది. 'కాబా'ను ఎవరూ ఏమీ చేయలేరనే ధృడవిశ్వాసమే ఆమెది కూడా.

రాత్రి, పగలు బరకా అమీనా వారితోనే ఉండేవారు. రాత్రుళ్ళు ఆమె మంచం దగ్గరే పడుకునేవారు. భర్త కోసం అమీనా గారు మౌనంగా రోదించేవారు. అది గమనించి బరకా ఆమెను ఓదార్చేవారు మరియు ధైర్యం చెప్పేవారు.

వ్యాపార నిమిత్తం సిరియాకు వెళ్ళిన వారిలో ఒక్కొక్క సమూహం మక్కా చేరుతూ ఉంది. అబ్దుల్లాహ్‌గారి గురించి ఏదైనా సమాచారం తెలుసు కుందామని బరకా రహస్యంగా అబ్దుల్ ముత్తలిబ్ గారింటికి వెళ్ళేవారు. ఎటువంటి వార్త తెలియకపోవడంతో వెనక్కి తిరిగి వచ్చేవారుగాని అమీనాగారు బాధపడతారని ఆ విషయం ఆమెకు చెప్పేవారు కాదు. వ్యాపారానికి వెళ్ళినవారు తిరిగి వచ్చేసారుగాని అబ్దుల్లాహ్ గారు రాలేదు.

మదీనా నుండి అబ్దుల్లాహ్‌గారి గురించి అబ్దుల్ ముత్తలిబ్ గారికి సమాచారం అందింది, ఆయన చనిపోయారని.

బరకా ఇలా చెప్పారు:

**"నేను బాధతో అరిచాను ఆ వార్త వినగానే. ఆ తరువాత నేనేమీ చేసానో నాకు తెలియదు, నేను అమీనా గారింటికి పరుగెత్తుకుంటూ వెళ్ళి అరవడం, తిరిగిరాలేని వ్యక్తి కోసం శోకించడం, ఎన్నాళ్లనుండో ఎదురు చూస్తున్న వారి కోసం శోకించడం, ఖురైష్‌లకు గర్వకారణమైన మనోహరమైన అబ్దుల్లాహ్ గారి గురించి శోకించడం తప్ప."**

"అమీనా గారు ఈ బాధాకరమైన వార్త వినగానే స్పృహ తప్పి పడిపోయారు. ఆమె పరిస్థితి జీవన్మరణాల మధ్య నుండే పరిస్థితిలా ఉంది. ఆమె మంచం పక్కనే ఉన్నాను. **ఆ ఇంటిలో నేను తప్ప మరెవ్వరూ లేరు.** ఆమెకు సపర్యలు చేస్తూ పగలు, సుధీర్ఘమైన రాత్రులు జాగ్రత్తగా చూసుకున్నాను, అల్లాహ్ కాంతితో ఆకాశాలు దేదీప్యమానమైన ఓ రాత్రి ఆమె ఓ బిడ్డను (ముహమ్మద్-స) ప్రసవించేవరకూ."

ముహమ్మద్(స)వారు జన్మించిన తరువాత, **ఆయనను చేతులలోకి తీసుకున్న తొలి వ్యక్తి బరకా(రజి).** ముహమ్మద్(స)వారి తాతగారు వచ్చి ఆ బిడ్డను తీసుకుని మక్కా వారితో కలిసి కాబాకు వెళ్ళారు. ఆనాటి అరబ్బుల ఆచారం ప్రకారం, ముహమ్మద్(స)వారికి పాలు పట్టించడానికి హలీమా(రజి)వారితో పల్లెటూరు పంపారు.

అమీనా గారితో ఉన్నది 'బరకా(రజి)' మాత్రమే. హలీమా(రజి) వారి దగ్గర పెరిగి ఆ బిడ్డ అమీనా గారింటికి చేరిన తరువాత, బరకా(రజి) ఆ బిడ్డను అపురూపంగా చూసుకునేవారు.

ముహమ్మద్(స)వారికి ఆరేళ్ళ వయస్సు ఉన్నప్పుడు, అమీనా గారు మదీనాలో ఉన్న తన భర్త సమాధిని చూడాలని నిర్ణయించుకున్నారు. బరకా(రజి) మరియు అబ్దుల్ ముత్తలిబ్‌గారు ఆమెను నివారించడానికి ప్రయత్నించారుగాని, అమీనా గారు పట్టుదలతో ఉన్నారు. ఒకరోజు ఉదయం మదీనాకు బయలుదేరారు. బాలుడైన ముహమ్మద్(స)వారిని బరకా(రజి) ఎత్తుకున్నారు. సిరియా వెళుతున్న ఓ పెద్ద వర్తకబిడారంతో పాటు వీరు కూడా బయలుదేరారు. తండ్రి సమాధిని చూడటానికి వెళు తున్నట్లు కుమారుడితో అమీనా గారు చెప్పలేదు. ప్రయాణంలో ఎక్కువసేపు ఆ బాలుడు బరఖాగారి మెడపై చేతులు చుట్టుకుని పడుకునే ఉండేవారు.

దాదాపు పది రోజులకు వారు మదీనా చేరారు. బాలుడైన ముహమ్మద్ (స) బనూ నజ్జార్‌కు చెందిన తన మేనమామల ఇంట్లో ఉంచి, అమీనా గారు అబ్దుల్లాహ్‌గారి సమాధిని చూడటానికి వెళ్ళారు. కొన్ని వారాల పాటు ప్రతీ రోజూ భర్త సమాధి దగ్గరకు వెళ్ళేవారు. ఆమె దు:ఖంలో మునిగిపోయారు.

మదీనా నుండి తిరుగుప్రయాణం మొదలైంది. మక్కా మరియు మదీనా మార్గమధ్యంలో అల్-అబ్వా అనే చోట అమీనా గారు తీవ్రమైన జ్వరంతో జబ్బుపడ్డారు. వారు అక్కడ ఆగారు. అమీనాగారి ఆరోగ్యం చాలా వేగంగా క్షీణించడం మొదలైంది. చిమ్మ చీకటిగా ఉన్న ఓ రోజు రాత్రి ఆమె ఉష్ణోగ్రత బాగా పెరిగిపోయింది. శ్వాస బరువుగా తీసుకుంటూ బరఖా గారిని పిలిచారు.

బరఖా(రజి) ఇలా చెప్పారు: **ఆమె నా చెవిలో నెమ్మదిగా చెప్పారు,**

**'ఓ బరఖా, నేను కాసేపట్లో ఈ లోకాన్ని వీడిపోతున్నాను. నా కుమారుడు, ముహమ్మద్(స) బాధ్యతను నీకు అప్పగిస్తున్నాను. ఇతడు తండ్రిని కోల్పోయాడు నా గర్భంలో ఉన్నప్పుడే. ఇప్పుడు ఇక్కడ తన కళ్ళముందే తన తల్లిని కోల్పోతున్నాడు. అతనికి తల్లిలా ఉండు, బరకా. మరియు ఎప్పటికీ తనను వదలకు."**

**"నా హృదయం ముక్కలైంది మరియు బిగ్గరగా వెక్కి వెక్కి ఏడ్వడం మొదలుపెట్టాను. నా ఏడ్పుకి ఆ బాబు ఆందోళన చెందాడు మరియు ఏడ్వడం ప్రారంభించాడు. అతడు స్వయంగా అమ్మ చేతుల్లో వాలిపోయాడు. తల్లి మెడను గట్టిగా వాటేసుకున్నాడు. ఆమె చివరిగా బాధగా మౌనంగా రోదించారు. తరువాత శాశ్వత మౌనం."**

సకల లోకాల కారుణ్యానికి జన్మనిచ్చిన ఓ ప్రేమమూర్తి ఈ లోకాన్ని వీడారు. భర్తతో కలిసి ఉన్న కాలం దాదాపు ఓ రెండు వారాలు. కాని భర్త మరణించిన 6 సంవత్సరాల తరువాత కూడా భర్తను తలచుకుని దు:ఖంతో కుమిలిపోవడాన్ని బట్టి, మానసికంగా భర్తతో ఆమె ఎంత గట్టి బంధం ఏర్పరచుకున్నారో అర్థమౌతుంది.

బరకా(రజి) రోదించారు. బిగ్గరగా ఏడ్చారు. ఆమె తన చేతులతో

ఆ ఇసుకలో సమాధి తవ్వారు మరియు అమీనా గారిని అందులో పూడ్చారు, తన హృదయంలో మిగిలి ఉన్న కన్నీటి బొట్లతో ఆ సమాధిని తడుపుతూ.

బరకా(రజి) ఆ అనాథ బిడ్డను తీసుకుని వచ్చి, అతని తాతగారి చేతుల్లో పెట్టారు. అదే ఇంటిలో బరకా(రజి) కూడా ఉండేవారు ముహమ్మద్(స)వారిని జాగ్రత్తగా చూసుకోవడానికి.

రెండు సంవత్సరాలకి తాతగారు కూడా మరణించారు. ఆ తరువాత ముహమ్మద్(స)వారి సంరక్షణ బాధ్యత అబూతాలిబ్‌గారు తీసుకున్నారు. మరలా ఆ బాలుడితో పాటు అబూతాలిబ్‌గారి ఇంటికి చేరుకున్నారు బరఖా(రజి). ముహమ్మద్(స)వారు ఖథీజా(రజి)వారిని వివాహం చేసుకునే వరకూ, బరఖా ఆయన పట్ల చాలా శ్రద్ధ తీసుకునేవారు.

ఒకరోజు ముహమ్మద్(స)వారు ఆమెను పిలిచి చెప్పారు, **"ఓ అమ్మా! నేను ఇప్పుడు వివాహితుడను మరియు నీవు ఇంకనూ వివాహం చేసుకోలేదు. ఎవరైనా ఇప్పుడు వచ్చి నిన్ను వివాహం చేసుకుంటానని అడిగితే నీవేమి ఆలోచిస్తావు?"**

బరకా(రజి) చెప్పారు, **"నేనెన్నటికీ మిమ్మల్ని వదిలి వెళ్ళను. తల్లి కుమారుడిని విడిచిపెడుతుందా?"**

ముహమ్మద్(స)వారు చిరునవ్వు నవ్వారు మరియు ఆమె శిరస్సును చుంబించారు.

ఆయన(స) తన భార్యతో చెప్పారు, **"ఈమె బరఖా. నా స్వంత తల్లి తరువాత నా తల్లి. నా కుటుంబంలో మిగిలిన భాగం ఈమె."**

ఖథీజా(రజి)వారు బరఖా(రజి)తో అన్నారు, ''బరఖా, నీవు నీ యవ్వనాన్ని త్యాగం చేశావు ముహమ్మద్(స)వారి కొరకు. ఆయన ఇప్పుడు నీ పట్ల ఆయనకున్న బాధ్యతలను చెల్లించాలను కుంటున్నారు. నా కోసం మరియు ఆయన కోసం, వివాహానికి అంగీకరించు, ముసలి తనం నీపై వచ్చి పడేలోపే.''

తాను ఎవరిని వివాహం చేసుకోవాలని ఖథీజా(రజి)వారిని బరఖా(రజి) అడిగారు. ''ఇప్పుడు ఇక్కడ మదీనాలోని ఖజ్‌రజ్ తెగకు చెందిన ఉబైద్ బిన్ జైద్ ఉన్నారు. అతడు మా దగ్గరకు వచ్చారు నిన్ను వివాహం చేసుకోవడానికై. నాకోసం తిరస్కరించకు.'' బరఖా(రజి) అంగీకరించారు. ఆమె ఉబైద్ బిన్ జైద్‌ను వివాహమాడి, ఆయనతో పాటు మదీనా వెళ్ళారు. అక్కడ ఆమె ఒక కుమారుడికి జన్మనిచ్చారు. ఆ అబ్బాయికి అయ్‌మన్ అనే పేరు పెట్టారు. **అప్పటి నుండి ఆమె ఉమ్మె అయ్‌మన్‌గా పిలువబడ్డారు.**

అయితే ఆమె వివాహబంధం ఎక్కువ కాలం నిలువలేదు. ఆమె భర్త మరణించారు. ఉమ్మె అయ్‌మన్ తిరిగి మక్కా చేరారు, ఖథీజా(రజి)వారి ఇంటిలో తన కుమారుడైన ముహమ్మద్(స)వారితో ఉండటానికి. అదే ఇంటిలో అప్పటికి అలీ బిన్ అబీ తాలిబ్(రజి), హింద్ (ఖథీజా-రజి వారికి తొలి భర్త వలన కలిగిన కుమార్తె) మరియు జైద్ బిన్ హారిసా (రజి)వారు ఉండేవారు.

జైద్(రజి)వారు కల్బ్ తెగకు చెందిన అరబ్ వ్యక్తి. అతడు బాలుడుగా ఉన్నప్పుడు మక్కాలో బానిసగా అమ్మివేయబడ్డారు. అతనిని ఖథీజా(రజి) వారి సోదరుడు కొని, ఖథీజా(రజి)వారికి బహూకరించారు.

ఖథీజా(రజి)వారి ఇంటిలో జైద్(రజి) ముహమ్మద్(స)వారికి బాగా సన్నిహితులయ్యారు, ఏ విధంగా అంటే ఓ తండ్రికి కొడుకులా. వాస్తవానికి జైద్(రజి)వారి తండ్రిగారు తమ కొడుకును వెతుక్కుంటూ మక్కాకు వచ్చారు. ముహమ్మద్(స)వారు జైద్(రజి)కు ఎన్నుకునే అవకాశాన్ని ఇచ్చారు. అతను కావాలంటే తన తండ్రితో వెళ్ళి పోవచ్చు, లేదంటే తనతో ఉండవచ్చు.

జైద్(రజి)వారు తన తండ్రికి ఇలా సమాధాన మిచ్చారు :

**"నేను ఎన్నటికీ ఈయనను వీడను. ఈయన నన్ను చాలా ఉన్నతంగా చూశారు, ఒక తండ్రి తన కుమారుడిని చూసినట్లు. ఒక్క రోజు కూడా నేను ఆయనకు బానిసనని అనుకోలేదు. ఆయన నన్ను చాలా బాగా చూసుకుంటున్నారు. ఆయనకు నా పట్ల వాత్సల్యం మరియు ప్రేమ ఉన్నాయి. మరియు నా ఆనందం కోసం మరియు సంతోషం కోసం ప్రయత్నిస్తారు. సృష్టిలో ఆయన చాలా ఉన్నతమైన మరియు గొప్ప వ్యక్తిత్వం గలవారు. నేను ఎలా ఆయనను వదిలేసి మీతో రాగలను? నేనెన్నటికీ ఆయనను వదలను".**

తరువాత బహిరంగంగా ముహమ్మద్(స)వారు జైద్(రజి)వారికి స్వేచ్ఛను ప్రకటించారు. ఆయనను దత్త పుత్రుడిగా చేసుకున్నారు.

అవును. జైద్(రజి)వారు ప్రవక్త(స)వారిని వదల్లేదు, ముతా యుద్ధంలో షహీద్ అయ్యేవరకూ. తాయిఫ్ పట్టణంలో ముహమ్మద్(స)వారిపై అక్కడివారు రాళ్ళు విసిరి గాయ పరచినప్పుడు, ఆయన(స)తో పాటు ఉన్నది జైద్(రజి) మాత్రమే. చివరి శ్వాస ఉన్నంతవరకూ ప్రవక్త(స)వారి ఆదేశాన్ని ప్రేమించారాయన.

ముహమ్మద్(స)వారికి ప్రవక్త పదవి అనుగ్రహించ బడ్డాక, ప్రారంభంలో ఇస్లామ్ స్వీకరించిన వారిలో బరఖా(రజి) మరియు జైద్(రజి)వారు ఉన్నారు. వీరు ముహమ్మద్ (స)వారి కర్తవ్య నిర్వహణలో అమూల్యమైన సేవలు అందించారు. ఖురైష్‌ల పన్నాగాలను తెలుసుకోవడానికి గూఢచర్యం కూడా చేసారు.

ముస్లిములు అర్ఖమ్(రజి)వారి ఇంటిలో సమావేశమయ్యేవారు. ఒక రాత్రి ముష్రిక్‌లు అర్ఖమ్(రజి)వారి ఇంటికెళ్ళే దారిని మూసివేశారు. అయితే అర్ఖమ్(రజి)వారి ఇంట్లో బోధిస్తున్న ముహమ్మద్(స)వారికి ఖథీజా(రజి)గారి నుండి ఒక ముఖ్య సమాచారాన్ని అందజేయాలి. అర్ఖమ్(రజి) ఇంటికి చేరడానికి ఉమ్మె అయ్‌మన్(రజి) తన జీవితాన్ని ప్రమాదంలో ఉంచారు. ఆమె అక్కడికి వచ్చి ముహమ్మద్(స)వారికి సమాచారాన్ని అందించి నప్పుడు, ఆయన(స) చిరునవ్వు నవ్వి ఆమెతో అన్నారు ''**నీవు అనుగ్రహించబడ్డావు, ఉమ్మె అయ్‌మన్. నిశ్చయంగా నీ**

**స్థానం స్వర్గం.''** ఉమ్మె అయ్‌మన్(రజి)వారు అక్కడి నుండి వెళ్ళాక, ప్రవక్త(స)వారు తన సహాబాల వంక చూసి, **"స్వర్గవాసులలోని ఒక స్త్రీని వివాహమాడాలని కోరేవారు ఉమ్మె అయ్‌మన్(రజి)ను వివాహం చేసుకోవాలి."**

సహాబాలు మౌనంగా ఉన్నారు ఒక్క మాట కూడా మాట్లాడకుండా. ఎందుకంటే ఉమ్మె అయ్‌మన్(రజి) అందంగా మరియు ఆకర్షణీయంగా ఉండరు. అంతేకాకుండా ఆమె ముహమ్మద్(స)వారి కంటే పెద్దవారు. ముహమ్మద్(స)వారికే ఆ సమయానికి సుమారు 43 సంవత్సరాల వయస్సుంది.

అయితే అంత పెద్ద వయస్సుగల ఉమ్మె అయ్‌మన్(రజి)వారిని వివాహం చేసుకోవడానికి జైద్ బిన్ హారిసా(రజి)వారు ముందుకు వచ్చి చెప్పారు, **"ఓ రసూలల్లాహ్!(స) నేను ఉమ్మె అయ్‌మన్‌ను వివాహం చేసుకుంటాను. అల్లాహ్ సాక్షి! అందం మరియు ఆకర్షణ గల స్త్రీల కంటే ఆమె ఉత్తమురాలు."**

ఈ వివాహం ఎంతో అరుదైనది. ఎందుకంటే ఈ వివాహబంధంలోని వరుడు ముహమ్మద్(స)వారిచే కొడుకులా పెంచబడ్డారు. వధువు ముహమ్మద్(స)వారిని తన కుమారుడిలా పెంచిన తల్లి.

వీరిద్దరికీ ఒక కుమారుడు జన్మించాడు. ఆ అబ్బాయి పేరు ఉసామా. ఆ అబ్బాయిది తల్లి పోలిక. 'ఉసామా'ను ప్రవక్త(స)వారు ఎంతగానో ప్రేమించేవారు. తన స్వంత కుమారుడిలా చూసుకునేవారు. తరచుగా ఉసామాతో ఆడేవారు, అతనిని ముద్దు పెట్టుకునేవారు మరియు స్వయంగా తన చేతులతో తినిపించేవారు.

ముస్లిములు అనేవారు, ''అతడు ప్రియమైనవారికి ప్రియమైన కుమారుడు''

చిన్నతనం నుండే 'ఉసామా' ఇస్లామ్‌కి సేవచేయడంలో ఒక ప్రత్యేకత కలిగి ఉండేవారు. తరువాయి కాలంలో ఆయనకు ప్రవక్త(స)వారు భారీ బాధ్యతలను అప్పగించారు.

ముహమ్మద్(స)వారు మక్కా నుండి మదీనాకు వలస వచ్చినప్పుడు, ఉమ్మె అయ్‌మన్(రజి)వారిని మక్కాలోనే ఉంచారు, తన కుటుంబానికి సంబంధించి కొన్ని ముఖ్య వ్యవహారాలు చూసుకోవడానికి. ఆ తరువాత ప్రవక్త(స)వారిపై ఉండే వాత్సల్యంతో ఆమె ఎడారిలో కలినడకన ఒంటరిగా మదీనా చేరారు. ఆమె ముఖం దుమ్ము కొట్టుకు పోయింది. కాళ్ళు బొబ్బలెక్కి వాచాయి. ఆమెను చూడగానే **"ఓ ఉమ్మె అయ్‌మన్! ఓ అమ్మా! నిశ్చయంగా నీ స్థానం స్వర్గం!"** అన్నారు. ఆయన ఆమె ముఖాన్ని మరియు కళ్ళను తుడిచారు, ఆమె కాళ్ళకు మర్దనా చేసారు మరియు ఆమె భుజాలను తన కారుణ్యమైన, సున్నితమైన చేతులతో రుద్దారు.

మదీనాలో ముస్లిముల కార్యకలాపాలలో ఆమె వహించిన పాత్ర గొప్పది. ఉహద్ యుద్ధంలో ఆమె గాయపడినవారికి సపర్యలు చేస్తూ, దాహార్తులకు నీటిని అందించేవారు. ఆమె ప్రవక్త(స)వారితో కొన్ని యుద్ధాలలో పాల్గొన్నారు.

ఆమె కుమారుడు అయ్‌మన్, ప్రవక్త(స)వారికి సన్నిహిత సహచరుడు, హునైన్ యుద్ధంలో షహీద్ అయ్యారు. భర్త జైద్ బిన్ హారిసా(రజి) ముతా యుద్ధంలో షహీద్ అయ్యారు. ఆ సమయానికి బరఖా(రజి) వారికి దాదాపు 70 సంవత్సరాలు. ఆమె ఎక్కువ సమయం ఇంటిలోనే గడిపేవారు.

ప్రవక్త(స)వారు అబూబక్ర్(రజి) మరియు ఉమర్(రజి)వారితో పాటు తరచుగా ఆమెను సందర్శించి అడిగేవారు, ''ఓ అమ్మా! నీవు బాగున్నావా?'' మరియు ఆమె సమాధానమిచ్చేవారు : ''నేను బాగానే ఉన్నాను ఓ రసూలల్లాహ్(స)! ఇస్లామ్ ఉన్నంత వరకూ.''

ముహమ్మద్(స)వారు మరణించిన తరువాత బరఖా(రజి)వారు తరచుగా కన్నీళ్ళు నిండిన కళ్ళతో కనిపించేవారు. ఆమె ఒకసారి అడగ బడ్డారు, ''మీరు ఎందుకు శోకిస్తున్నారు?'' మరియు ఆమె చెప్పేవారు, ''అల్లాహ్ సాక్షి! నాకు తెలుసు రసూలుల్లాహ్(స) మరణించవలసి ఉందని. కాని నేను ఇప్పుడు శోకించేది మన కోసం ఆకాశాల నుండి వచ్చే దివ్య సందేశం ముగిసిపోయిందని.''

ఆమె ఉస్మాన్(రజి)వారు ఖలీఫాగా ఉన్నకాలంలో మరణించారు.

**ఆమె పుట్టుక తెలియదుగాని,**
**గమ్య స్థానం మాత్రం నిశ్చయంగా స్వర్గం.**

## ఉమ్మె అయ్‌మన్(రజి)వారికి సంబంధించి మరికొన్ని విషయాలు

ఉమ్మె అయ్‌మన్(రజి)వారు స్వభావ రీత్యా మొండిగా పట్టు విడవకుండా ఉన్నప్పటికీ ముహమ్మద్(స)వారు ఆమెకు తల్లికిచ్చే గౌరవంతో శాంత పరచడానికి ప్రయత్నించేవారు.

అనస్ బిన్ మాలిక్(రజి)వారి ఉల్లేఖనం ప్రకారం మదీనాకు చెందిన ఓ అన్సార్ ముహమ్మద్(స)వారికి ఖర్జూరపు తోటలనిచ్చారు. వాటిని ప్రవక్త(స)వారు మక్కా నుండి వలస వచ్చినవారికి పంచారు. బనూ ఖురైజా మరియు బనూ నజీర్ తెగలపై విజయం సాధించిన తరువాత, ముహమ్మద్(స)వారు అన్సార్ యొక్క ఐశ్వర్యాన్ని తిరిగి ఆయనకు ఇవ్వడం ప్రారంభించారు.

ఉమ్మె అయ్‌మన్(రజి)వారి దగ్గరకు అనస్ బిన్ మాలిక్(రజి)వారు వెళ్ళారు ఆమెకు ఇచ్చిన తోటలను వెనక్కి తీసుకోవడానికి. కాని ఆమె మొండిగా అంగీకరించలేదు. ఆ తోటలకు సమాన విలువైన వాటిని ఇస్తానని ముహమ్మద్(స)వారు చెప్పినా సరే, అమె అంగీకరించలేదు. రెట్టింపు ఇస్తానని చెప్పినా తన మొండిపట్టు వదలలేదు. ముహమ్మద్(స) వారు విలువ పెంచుతూనే ఉన్నారు. చివరకు 10 రెట్లు విలువైన తోటను ఇస్తానని చెప్పినప్పుడు ఆమె ఒప్పుకున్నారు.

ముహమ్మద్(స)వారు తరచుగా ఆమె ఇంటికి వెళుతుండేవారు. ఆమెను చూసిన వెంటనే ఆమె తన కుటుంబంలో మిగలిన భాగం అని చెప్పేవారు.

ఆయిషా(రజి)వారు చెప్పారు, ఒకసారి అందరూ కూర్చుని ఉన్నప్పుడు ప్రవక్త(స)వారు నీళ్ళు త్రాగారు. ఉమ్మె అయ్‌మన్(రజి)వారు ఆయనను తన కొరకు కూడా నీళ్ళు తీసుకురమ్మని అడిగారు. ఆయిషా(రజి)వారు విభ్రాంతి చెందిన కంఠస్వరంతో ఆమెను అడిగారు, 'అల్లాహ్ యొక్క సందేశహరులు(స)తో నీళ్ళు తీసుకురమ్మని అడుగుతున్నారా?'

ఆమె అన్నారు, 'ఎందుకు కాదు? నేను తరచుగా ఆయనకు ఇచ్చేదాన్ని.' ఆయన(స) ఆమె కోసం నీళ్ళు తెచ్చి చాలా గౌరవపూర్వకంగా ఆమెకు అందించారు.

ఒకొక్కసారి ముహమ్మద్(స)వారితో పాటు అనస్ బిన్ మాలిక్(రజి) వారు ఉమ్మె అయ్‌మన్(రజి)గారి ఇంటికి వెళ్ళేవారు. ఆమె చాలా సంతోషించేవారు మరియు వారికి ఆహార పానీయాలు ఏర్పాటు చేసేవారు. ఒకవేళ ముహమ్మద్(స)వారు వాటిని ఏదైనా కారణం చేత తీసుకోకపోతే, ఆమె కోపగించుకునేవారు మరియు బాధపడేవారు. ఆయన(స) ఎందుకు తినడం లేదు లేక త్రాగడం లేదోనని అడిగేవారు. కాని **ఆయన(స) చిరునవ్వు నవ్వేవారు**. కొన్నిసార్లు ఆయన(స) ఉపవాసంలో ఉండటం జరిగేది.

- **ఓ అద్భుతం**

ఉమ్మె అయ్‌మన్(రజి)కి సంబంధించి కొన్ని అద్భుతాలు చరిత్ర పుస్తకాలలో లభిస్తాయి. తబఖాత్ ఇబ్నె సాద్‌లో ప్రస్తావించబడిన ఓ విషయం. ముహమ్మద్(స)వారిపై నున్న వాత్సల్యంతో ఆమె ఒంటరిగానే మదీనాకు హిజ్రత్ చేశారని ఇప్పటికే చెప్పుకున్నాము. ఆ హిజ్రత్ (వలస)లో ఓ అద్భుతం జరిగింది. మార్గ మధ్యంలో ఎడారిలో ఆమె తీవ్రమైన దాహానికి గురిఅయ్యారు. ఆ దాహం వలన తాను చనిపోతానని అనుకున్నారామె. సమీపంలో ఎక్కడా నీరు దొరికే దాఖలాలు లేవు. అకస్మాత్తుగా ఆమె చూసారు నీటితో ఉన్న ఓ పాత్రను (అది) చాలా అందమైన, స్వచ్ఛమైన తెలుపు రంగు తాడుతో కట్టబడి ఉంది, క్రమక్రమంగా ఆకాశం నుండి దిగుతుంది ఆమె వైపు. అది ఆమె ముఖం దగ్గరికి వచ్చి ఆగిపోయింది. ఆమె తన పెదవులు దానికి ఆనించి, తన దాహార్తిని పూర్తిగా తీర్చుకున్నారు. ఆకాశాల నుండి అందిన ఆ చల్లటి నీరు చాలు కదా మిగిలిన ఆమె జీవితంలో ఎన్నడూ దాహానికి లోనుకాకుండా ఉండటానికి. ఆ విషయమే ఆమె చెప్పారు, తన మిగిలిన జీవితంలో ఎన్నడూ దాహానికి లోను కాలేదని. ఆమె తీవ్ర వేడిమితో ఉండే వేసవి నెలలో ఉపవాసం ఉన్నప్పటికీ ఆమెకు ఎన్నడూ నీటి కోసం కోరిక కలుగలేదు. ప్రముఖ బయోగ్రాఫర్ మరియు చరిత్రకారుడైన అబూ నుఐమ్ అస్‌బహానీ, ఈ సంఘటనను తన పుస్తకం 'హిలియతుల్ అవ్‌లియా'లో ప్రస్తావించారు. ఆయన చెప్పారు, ఉమ్మె అయ్‌మన్(రజి) తఖ్వా కలిగిన, మంచి హృదయం గల, పరిశుద్ధమైన లక్షణాలు గల ధర్మపరాయణు రాలని ఆమె పగలు ఉపవాసాలుంటూ మరియు రాత్రిళ్ళు ప్రార్థనలలో గడిపేవారని.

- **వీరనారి మరియు వీరమాత**

ఖైబర్‌లో శతృవులతో పోరాడిన 20మంది మహిళల్లో ఈమె ఒకరు. ఈ యుద్ధంలో ఆమె కుమారుడు 'అయ్‌మన్' పాల్గొనలేదు. అతని గుఙ్ఞం వ్యాధిబారిన పడటంతో యుద్ధంలో పాల్గొనలేదు. కుమారుడిని ఆమె పిరికివాడని తిట్టారు. ఈ సందర్భానికి సంబంధించి హస్సాన్ బిన్ సాబిత్ (రజి) కవిత్వం వ్రాసారు మరియు ఇదే విషయంపై సూక్ష్మ విషయాలను కూడా తెలియజేశారు. అయ్‌మన్(రజి) యొక్క గుఙ్ఞం విషపూరితమైన గింజలను తినడం వలన జబ్బుపడింది. ఆయన ఆ గుఙ్ఞానికి పరిచర్యలు చేస్తూ జాగ్రత్తగా చూసుకోవడానికే యుద్ధంలో పాల్గొనకుండా ఉండి పోయారు. ధైర్యశాలి మరియు భయమెరుగని వీరుడైన అయ్‌మన్ హునైన్ యుద్ధంలో షహీద్ అయ్యారు.

యుద్ధంలో కుమారుడు అయ్‌మన్(రజి) మరణించినా, ఆమె సహనం వహించారు మరియు అల్లాహ్ అభీష్టాన్ని అంగీకరించారు. **ఆదర్శ మాతృమూర్తి ఈమె**.

ప్రేమగా చూసుకున్న భర్త జైద్ బిన్ హారిసా(రజి)వారు మరణించారని తెలిసి గొప్ప స్థైర్యంతో భరించారు మరియు తన కుమారుడు ఉసామా(రజి)తో అతని తండ్రి మరణాన్ని ధైర్యంగా భరించమని చెప్పిన గొప్ప విశ్వాసురాలు.

కొన్ని అరబీ పదాలను ఆమె ఇథియోపియా యాసలో ఉచ్ఛరించే వారు. ప్రవక్త(స)వారు ఆమె ఉచ్ఛారణ విని ఆహ్లాదకరంగా చిరునవ్వు నవ్వేవారు మరియు ఆమె ఉచ్ఛారణను సరిచేసేవారు. 'అస్సలాము అలైకుమ్' చెప్పలేక పోయేవారు. **'అస్సలాము ల అలైకుమ్'** అనేవారు. అర్థం పూర్తిగా వ్యతిరేకం అయిపోతుంది కాబట్టి కేవలం 'సలామ్' అని మాత్రం చెప్పమనేవారు.

ముహమ్మద్(స)వారి మరణం చూసి ఆమె తట్టుకోలేకపోయారు. కన్నీళ్ళ పర్యంతం అయ్యారు, ప్రజలు అంతకు ముందెన్నడూ చూడని విధంగా. అవును, ఆమె విశ్వాసురాలే అయినప్పటికీ ఆమె అలా బాధపడటానికి కారణముంది.

ప్రవక్త(స)వారు భూమిపైకి రాగానే ఆయనను తాకిన తొలిచేతులు ఆమెవే. ఆ చేతులలో ఆయన పెరిగారు. ఆయన యువకుడిగా ఎదగడాన్ని ఆమె కళ్ళారా చూసారు. ఖదీజా(రజి)వారిని వివాహం చేసుకునేటప్పుడు పెళ్ళి కొడుకుగా చూశారు. ఆయన(స) జీవితం తన కళ్ళముందే సాగింది. ముహమ్మద్(స)వారి మరణం ఆమె హృదయాన్ని ఎంత కుదిపేసి ఉంటుందో! అవును, ప్రవక్త(స)వారిని కళ్ళతో చూడని మనకే ఎంతో బాధ కలిగితే, పెంచిన మమకారం కన్నీరు వర్షించకుండా ఎలా ఉండగలుగుతుంది?

ముహమ్మద్(స)వారు మరణించిన కొన్నాళ్ళకు అబూబక్ర్(రజి) మరియు ఉమర్(రజి)వారు ఉమ్మె అయ్‌మన్(రజి)వారిని సందర్శించారు. ఆమె ప్రవక్త(స)వారిని గుర్తు చేసుకుని రోదించడం

ప్రారంభించారు. వారు ఆమెను అడిగారు, ఇక్కడి కంటే చాలా ఉత్తమమైన లోకంలో అల్లాహ్‌తో ఉండటం చాలా మంచిదని తనకు తెలిసినప్పటికీ ఎందుకు ఏడుస్తున్నారని. ఈ విషయం తెలిసినప్పటికీ, ఆమె శోకించడానికి కారణం ఆయన మరణంతో అల్లాహ్ నుండి అందే సందేశాల అవతరణ ముగిసి పోయిందని. అది విని వారిద్దరు కూడా శోకించారు. విశ్వాసుల మాతృమూర్తి ఖదీజా(రజి)వారు మరణించాక, ఆమెకు స్నానం చేయించి మరియు సమాధి చేయడానికి సిద్ధం చేసిన వారు ఉమ్మె అయ్‌మన్(రజి). అంతేకాకుండా ముహమ్మద్(స)వారి కుమార్తెయైన జైనబ్(రజి) మరణించినప్పుడు కూడా, ఆమెను విశ్వాసుల మాతృమూర్తులైన సౌదా(రజి) మరియు ఉమ్మె సలమా(రజి)వారితో పాటు ఉమ్మె అయ్‌మన్(రజి) సమాధి చేయడానికి సిద్ధం చేసారు. ముహమ్మద్(స)వారి కుటుంబాన్ని ఎంతగానో ప్రేమించారామె.

### **ఉమ్మె అయ్‌మన్** (రజి)

**ఆమె ఎక్కడో పుట్టారు. బాలికగా ఉన్నప్పుడే బానిసగా చేసిన ఈమె దురదృష్టం, అబ్దుల్లాహ్ గారి ఇంటికి చేరడంతో అది అదృష్టంగా మారిపోయింది. ఇహలోకంలో ఉత్తమ నివాసంలో ఒక సభ్యురాలు అయ్యారు. పరలోకంలో స్వర్గాన్ని పొందారు. ముహమ్మద్(స)వారి తల్లిదండ్రులపట్ల ఆమెకున్న అమోఘమైన ప్రేమానురాగాలు, సకల లోకాలకు కారుణ్యమైన ముహమ్మద్(స) వారిచే "అమ్మా!" అని పిలుపించుకునేలా చేశాయి. "నా కుటుంబంలో మిగిలిన భాగమని" ఈ విశ్వాసురాలిని ఉద్దేశించి గౌరవంగా ముహమ్మద్(స)వారి పవిత్ర నోటినుండి పలుకులు వినే అదృష్టం ఈమెకు కాక మరెవరికి దక్కింది!**

**ముహమ్మద్(స)వారి తల్లిగారిని ఓదార్చారు. ఆమెకు ప్రాణ సమానమైన అబ్దుల్లాహ్‌గారు మరణిస్తే విలపించారు. ఒంటరిగానే అమీనా గారిని సమాధిలో ఉంచారు, ప్రేమతో నిండిన తన కన్నీళ్ళ పరిమళంతో. ప్రపంచంలోని ఏ అందం మరియు ఆకర్షణ ఈ అమ్మ, ఉమ్మె అయ్‌మన్(రజి)వారికి సమానమౌతాయి? ప్రవక్త(స)వారి తల్లి గారినే కాకుండా, సకల లోకాల కారుణ్యాన్ని బాల్యంలో ఓదార్చారు. ఈ గౌరవాన్ని అల్లాహ్ ఈమెకు మాత్రమే ఇచ్చారు. అమ్మా! మీ తఖ్వా ఎంత గొప్పది!**

**అమీనాగారి చివరి క్షణాలలో ఆమెకు ఇచ్చిన మాటకోసం, ప్రవక్త(స)వారికి బాల్యం నుండి తోడుగా ఉంటూ, కన్నకొడుకు కాకపోయినా వాత్సల్యంతో పెంచారు. పెళ్ళి చేసుకోకుండా తన యవ్వనాన్నే త్యాగం చేశారు. ఆమె త్యాగం ఇహలోకంలోనూ గౌరవాన్ని పొందింది. పరలోకం లోనూ గౌరవాన్ని పొందింది.**

**ఖదీజా(రజి)వారు తన భర్తయైన ముహమ్మద్(స)వారికి చిన్న తనంలో హలీమా(రజి) పాలిచ్చారని ఆమెకు ఎంతటి గౌరవాన్నిచ్చారో! మరి ఆయన కోసం త్యాగం చేసిన ఈ ఉమ్మె అయ్‌మన్(రజి)గారికి ఆమె ఏ స్థాయిలో గౌరవించి ఉంటారో అని ఆలోచిస్తుంటేనే, ఆమెకు లభించిన ఉన్నత స్థాయి మన కళ్ళ నుండి ఆనంద భాష్పాలు కురిపిస్తుంది.**

**ఈమె భర్త జైద్ బిన్ హారిసా(రజి)వారిని ముహమ్మద్(స) సైన్యాధిపతిగా నియమించారు. కుమారుడు ఉసామా బిన్ జైద్(రజి)ని చిన్న వయస్సులోనే సైన్యాధిపతిగా చేశారు. వీరిద్దరూ ప్రవక్త(స)వారికి ఎంతో ప్రియమైనవారు.**

**ప్రవక్త(స)వారిపై వాత్సల్యంతో ఆయన దగ్గరకు చేరాలని ఒంటరిగా మక్కా నుండి మదీనాకు కాలినడకన హిజ్రత్ చేశారు. ఆమె తఖ్వా అటువంటిది. అల్లాహ్ తోడుంటే ఏదైనా సాధ్యమే. ఈ విశ్వాసురాలి దాహం తీర్చడం కోసం ఆకాశాల నుండే నీరు అందింది. కొన్ని క్షణాలపాటు మాకు ఆనాటి హాజిరా(అ)వారిని గుర్తు చేశారు. ప్రాణంగా ప్రేమించే భర్తను, ప్రాణంగా గుండెలలో పెట్టుకున్న ఉసామా(రజి) వంటి కుమారుడిని అల్లాహ్ మీకు ప్రసాదించారు. ఏ అందమైన మరియు ఆకర్షణీయమైన స్త్రీకి, మీకు దక్కినంత గౌరవం దక్కింది? <u>అల్లాహ్ ఎవ్వరికీ రవ్వంత అన్యాయం చేయరు.</u> దానికి మీ జీవితమే ఓ ఉదాహరణ.**

**ముహమ్మద్(స)వారు జన్మించగానే చేతులలోకి తీసుకున్న తొలి వ్యక్తి మీరే. మీ కళ్ళ ముందే ఆయన(స) జన్మించారు. ఆయన(స) జీవిత చరిత్రలోని బంగారు పేజీలన్నింటిని చూసారు. చివరకు ఆయన(స) మరణాన్ని కూడా చూశారు.**

**ఇహలోకంలో జ్ఞాన కాంతితో చూడని వారికి మీరు నల్లగా కనిపించ వచ్చేమోగాని పరలోకంలో మీ స్థాయి ఎంతో ఉన్నతమని తఖ్వా గలవారికి స్పష్టంగా అర్థమౌతుంది. అందుకే విశ్వాసుల దృష్టిలో మీరు ప్రపంచంలోనే నిజ సౌందర్యం గలిగిన స్త్రీలలో ఒకరు.**

**ఈ విశ్వాసురాలి గురించి తెలుసుకున్నారు కదా! ఆమె జీవితం బానిసగా మొదలైనప్పటికీ, ఆమెకు అల్లాహ్ పట్ల ఉండే భీతి, ఇస్లామ్ పట్ల ఉన్న అవగాహన, ప్రవక్త(స)వారిపై నున్న అమితమైన ప్రేమ ఆమెను స్వర్గ మహిళను చేసాయి. ఇహలోకంలోనూ పరలోకంలోనూ గౌరవాన్ని పొందేలా చేసాయి. ఆమె అందంగా లేకపోయినా, ఎక్కువ వయస్సు గలిగి ఉన్నప్పటికీ, ఆమెను ఓ యువకుడు మనస్ఫూర్తిగా వివాహం చేసుకున్నారంటే, అది ఆమెకు అల్లాహ్ పట్ల ఉన్న విశ్వాసానికి ఫలితం. ఇస్లామ్ ప్రకారం ఆమె ఆచరణ ఉండటం వల్లనే అందం, ఐశ్వర్యం లేకపోయినా ఆమె గౌరవప్రదమైన జీవితం గడిపారు. అందరిచే గౌరవించబడ్డారు. ఇస్లామ్ స్వీకరించామని, ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నామనే సోదరసోదరీమణులు మీ జీవితాలను ఈమె జీవితంతో పోల్చుకుని, ఒక్కసారి మీ విశ్వాస స్థాయి గురించి ఆలోచించండి. అల్లాహ్ ఎవ్వరికీ రవ్వంత అన్యాయం చేయరు. మనుషులే తమకు తాము అన్యాయం చేసుకుంటున్నారు.**

ప్రపంచ పాలకులు మరియు రాజకీయ నాయకులు తప్పనిసరిగా తెలుసుకోవలిసిన ముహమ్మద్(స)వారి ప్రియ అనుచరుని జీవితచరిత్ర

ప్రపంచానికి నిజమైన ప్రజాస్వామ్యాన్ని అందించిన ధర్మం - ఇస్లామ్

రెండవ ఖలీఫా

# ఉమర్ బిన్ ఖత్తాబ్

10

రజి అల్లాహుతాలా అన్‌హూ

- అతి నిరాడంబరుడు
- ప్రపంచంలోని అతి పెద్ద భూభాగానికి నాయకుడు
- అవినీతి అధికారులకు సింహస్వప్నం

ఓ దశాబ్దంపాటు నూటికి నూరు శాతం ప్రజాస్వామ్య పరిపాలన అందించిన ప్రజానాయకుడు

ఎటువంటి తిరుగుబాటులకు అవకాశం రానివ్వని ఉత్తమ పాలకుడు | ప్రజలకే కాకుండా మూగజీవాలకూ న్యాయం చేకూర్చిన అత్యంత దైవభీతిపరుడు

(ఏప్రిల్ సంచిక తరువాయి ...)

## మక్కా దండయాత్ర ...

ఈ శీర్షికలోని ముందరి వ్యాసంలో 'మక్కాపై దండయాత్ర'కు దారితీసిన పరిస్థితుల గురించి కొన్ని విషయాలు చెప్పడం జరిగింది. హుదైబియా ఒప్పందాన్ని మక్కా ఖురైషులు ఉల్లంఘించడంతో ఇక యుద్ధం తప్ప మార్గం లేదు. ప్రవక్త(స)వారు సైన్యాన్ని సిద్ధపరిచారు. సైన్యంతో ముహమ్మద్(స)వారు మదీనా నుండి బయలుదేరారు. మక్కాకు ఉత్తర దిక్కున 22 కిలోమీటర్ల దూరంలో ఉన్న మర్ర్ అద్-దహ్రాన్ అనే ప్రాంతానికి చేరేసరికి సాయంత్రం అయింది.

ఆ బహిరంగ ప్రదేశంలో దాదాపు పదివేల సంఖ్యలో మంటలు వెలుగుతున్నాయి. ఆ విడిదికి రక్షణగా ప్రవేశం దగ్గర ఉమర్(రజి) ఉండాలని ఆదేశించబడ్డారు.

❀❀❀

అబ్బాస్(రజి)వారికి విషయం అర్థమైంది. దాదాపు రెండు దశాబ్దాల పాటు ముహమ్మద్(స)వారికి, ఆయన అనుచరులకు కష్టం కలిగించడానికి ఖురైషులు చేయని ప్రయత్నం అంటూ లేదు. ఈ దాడి ఆగకపోతే ఖురైషులు సంపూర్ణంగా నిర్మూలించబడతారని, ఖురైష్ నాయకులకు ఈ వార్తను చెప్పి రక్షణ కొరకు ప్రవక్త(స)వారి దగ్గరికి వారిని పంపాలని నిర్ణయించు కున్నారు. తన వాహనాన్ని ఎక్కి ఖురైష్ నాయకుల దగ్గరకు బయలుదేరారు. అంటే వారు ప్రవక్త(స)వారితో ఏదైనా ఒప్పందం చేసుకునే అవకాశం ఉండవచ్చనే ఆశతో బయలుదేరారు.

ఇదిలా ఉండగా, అబూ సుఫ్యాన్ ఇబ్నె హర్బ్, హకీమ్ బిన్ హిజామ్ మరియు బుదైల్ బిన్ వరఖ అనే ముగ్గురు వ్యక్తులు మక్కా బయటే ఉన్నారు, ఆ ప్రాంతంలో ఏదైనా ముఖ్యమైనది సంభవించబోతుందా అని తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. వారికి 10వేల మందిని కలిగి ఉన్న ఓ పెద్ద ముస్లిమ్ సైన్యం అక్కడ వేచి ఉందని తెలియదు. ఆ ముగ్గురూ దూరంలో వెలుగుతున్న మంటలను చూసారు. అబూ సుఫ్యాన్ అన్నాడు, "పూర్వం నేనెన్నడూ ఇన్ని మంటలను మరియు అంత పెద్ద విడిదిని చూడలేదు." బుదైల్ అన్నాడు, "అల్లాహ్ సాక్షి, అది ఖుజా'అహ్ తెగ, ఎందుకంటే వారు యుద్ధభావంతో రగిలిపోతున్నారు." అబూ సుఫ్యాన్ అన్నాడు, "ఖుజా'అహ్ తెగ చాలా బలహీనమైనది మరియు అన్ని మంటలు మరియు అంత పెద్ద విడిది ఏర్పాటు చేసుకోవడానికి అది చాలా చిన్నది."

ఆ చీకటిలోనే, అబ్బాస్(రజి)వారు మాట్లాడుకుంటున్న వారి స్వరాలు విని వారిని గుర్తుపట్టారు.

"ఓ అబూ హన్‌దలహ్ (అబూ సుఫ్యాన్)?"

"అబుల్-ఫజ్ల్ (అబ్బాస్)?" అబూ సుఫ్యాన్ స్పందించాడు.

"ఔను" అన్నారు అబ్బాస్(రజి).

అబూ సుఫ్యాన్ అన్నాడు, "నా తల్లిదండ్రులు నీకై అర్పింతుగాక! మీ దగ్గరున్న విషయం ఏమిటి?"

"నీ పాడుగాను, ఓ అబూ సుఫ్యాన్, ఇక్కడకు ముహమ్మద్(స)వారు తన ప్రజలతో వచ్చి ఉన్నారు. అల్లాహ్ సాక్షి! చాలా భారమైన ఉదయం ఖురైష్‌ల కోసం వేచి చూస్తుంది!"

అబూ సుఫ్యాన్ అడిగాడు, "ఈ పరిస్థితిలో ఏమి చెయ్యగలం? నా తల్లిదండ్రులను నీకై అర్పింతుగాక!"

అబ్బాస్(రజి) అన్నారు, అల్లాహ్ సాక్షి! ఆయనది మీపైచేయి అయితే, ఆయన(స) మీ మెడలను తెగ్గొడతారు. కాబట్టి ఈ గాడిద వెనుక ఎక్కు మరియు నేను నిన్ను రసూలుల్లాహ్(స)వారి వద్దకు తీసుకెళతాను మరియు ఆయన నుండి నీ రక్షణకై భద్రత కోసం ప్రయత్నించు."

అబ్బాస్(రజి)వారి వాహనాన్ని అబూ సుఫ్యాన్ ఎక్కగా, అబూ సుఫ్యాన్‌తో వచ్చిన ఇద్దరూ తిరిగి తాము వచ్చిన చోటుకి మరిలారు.

సందేహం లేదు ఇది అబ్బాస్(రజి)వారికి చాలా క్లిష్టమైన పరిస్థితే. అంతేకాదు అక్కడ విడిది ప్రదేశం దగ్గర రక్షణగా ఉన్నది మరెవరో కాదు **ఉమర్(రజి)వారు**. కాబట్టి అబూ సుఫ్యాన్ పరిస్థితి కష్టమే.

ఆ విడిది దగ్గర ఉన్న ఒక్కొక్క మంటను దాటుతుండగా, అక్కడున్న వారు అడిగేవారు 'ఎవరది?'. ప్రతీ ఒక్కరూ ఆ రాత్రి రక్షణ బాధ్యతను చేపట్టినట్టున్నారు. ఎందుకంటే శత్రుభూభాగం చాలా లోపలికి వారు

చొచ్చుకు వచ్చేసారు కాబట్టి. వారు ప్రవక్త(స)వారి వాహనాన్ని మరియు దానిపై కూర్చుని ఉన్న అబ్బాస్(రజి)వారిని గుర్తించి, "రసూలుల్లాహ్ (స)వారి బాబాయి, ఆయన(స)వారి వాహనంపై" అని చెప్పుకుని, వాళ్ళను వెళ్ళనిచ్చేవారు.

కాని ఉమర్(రజి)వారి ముందుకు వచ్చేసరికి ఆ పరిస్థితి కాస్తా మారి పోయింది. ఉమర్(రజి)వారు అడిగారు, **"ఎవరది?"**. అబ్బాస్(రజి)వారిని గుర్తుపట్టి ఆయన దగ్గరకు వచ్చారు, వెనుక కూర్చున్నవారెవరో తెలుసుకోవడానికి. ప్రవక్త(స)వారి వాహనం వెనుక అబూ సుఫ్యాన్ కూర్చుండటం చూసి, "**వాడు అబూ సుఫ్యాన్, అల్లాహ్‌కు శతృవు. అల్‌హమ్‌దులిల్లాహ్! ఆయనే నాకు** (ఇప్పుడు) **నీపై అధికారం ఇచ్చారు నీతో ఎటువంటి ఒప్పందం లేనప్పుడు.**" (అంటే అబూ సుఫ్యాన్ ప్రాణాలకు రక్షణగా ఎటువంటి ఒప్పందం లేదు కాబట్టి, అతనిని చంపే అవకాశం ఉందని)

అబ్బాస్(రజి)వారు తాను రావడానికి గల కారణాన్ని వివరించారు. కాని ఉమర్(రజి)వారు ఆ మాటలతో తృప్తి చెందలేదు. మరియు ఉమర్(రజి)వారు అబూసుఫ్యాన్‌ను అప్పుడే అక్కడే చంపాలనుకున్నారు. చివరికి, ఆ విషయం చాలా క్లిష్టపరిస్థితికి చేరుకునే సరికి, వారు ఈ విషయాన్ని ప్రవక్త(స)వారి దగ్గరికి తీసుకెళ్ళడానికి నిర్ణయించుకున్నారు. అబ్బాస్(రజి) వారు వేగంగా ప్రవక్త(స)వారి గుడారం వైపు వాహనాన్ని పోనిచ్చారు మరియు ఉమర్(రజి)వారు వారి వెనుక పరుగెత్తారు వారి కంటే ముందుగా చేరడానికి.

ఆ రోజు ఎవ్వరూ ఉమర్(రజి)వారిని దాటుకుని గుడారానికి చేరుకోలేరు, ఎందుకంటే ఉమర్(రజి)వారికి ఇస్లామ్ పట్ల, ముహమ్మద్ (స)వారి పట్ల ఉన్న ప్రేమ అటువంటిది. ఉమర్(రజి)వారు ప్రవక్త(స)వారి దగ్గరకు వెళ్ళి చెప్పారు, "ఓ రసూలల్లాహ్(స)! ఇదిగో అబూ సుఫ్యాన్. అల్లాహ్ అవకాశమిచ్చారు అతనిని చంపడానికి, అతడు ఎటువంటి ఒడంబడిక లేదా ఒప్పందం మనతో కలిగిలేడు. కాబట్టి నాకు అనుమతి నివ్వండి అతని మెడను తెగ్గొట్టడానికి."

అబ్బాస్(రజి) చెప్పారు, "ఓ రసూలల్లాహ్(స)! నేను వాస్తవానికి అతనికి రక్షణ మంజూరు చేశాను."

ఆ విషయంపై ఉమర్(రజి)వారు తన పట్టు వదలలేదు. అబ్బాస్ (రజి) అన్నారు, "మీరు మామూలుగా తీసుకోండి ఓ ఉమర్, అల్లాహ్ సాక్షి! ఎందుకంటే అతడు బనూ అదీ (ఉమర్(రజి) వంశం) అయివుంటే, మీరు అటువంటి మాటలు మాట్లాడకుండా ఉండేవారు. నీవు ఇది చేస్తున్నది కేవలం అతడు బనూ అబ్ద్ మనాఫ్ వారి నుండి కాబట్టి"

ఉమర్(రజి)వారి విషయంలో ఈ విధంగా ఊహించుకోవడం సరికాదు. ఆయన అబూసుఫ్యాన్‌ను చంపాలనుకున్నది అతని వంశావళిని బట్టి కాదు. కారణం ఏమిటంటే చాలా చాలా సంవత్సరాలు పాటు, అబూసుఫ్యాన్ ముస్లిముల పట్ల శతృత్వం వహించాడు మరియు ముస్లిములకు వ్యతిరేకంగా ఎన్నో యుద్ధాలలో ఖురైష్ సైన్యానికి నాయకత్వం వహించాడు.

అబ్బాస్(రజి)వారి ఊహ ఎంత తప్పో ఉమర్(రజి)వారి మాటలలో తెలుస్తుంది.

"ఓ అబ్బాస్ మీరే దానిని మామూలుగా తీసుకోండి. అల్లాహ్ సాక్షి! ఎందుకంటే మీరు ఇస్లామ్ స్వీకరించిన రోజు నాకు ఎంతో ప్రియమైనది (నా తండ్రి అయిన) అల్-ఖత్తాబ్ ఇస్లామ్ స్వీకరించడం కంటే - అతను ఇస్లామ్ స్వీకరించక పోయినప్పటికీ. మరియు అది ఎందుకంటే నాకు తెలుసు మీ ఇస్లామ్ స్వీకరణ చాలా ప్రియమైనది రసూలుల్లాహ్(స)వారికి అల్-ఖత్తాబ్ ఇస్లామ్ స్వీకరణ కంటే."

అయితే ప్రవక్త(స) ఇలా అన్నారు :

"ఓ అబ్బాస్! అతనిని మీ వాటి దగ్గరకు తీసుకెళ్ళండి (అంటే ఆయన విడిది చేసిన చోటుకి) మరియు అతనిని నా దగ్గరకు తీసుకురండి ఉదయం మీరు లేచినప్పుడు."

తరువాయి రోజు ఉదయం, అబ్బాస్(రజి)వారు అబూసుఫ్యాన్‌ను తీసుకుని ప్రవక్త(స)వారి దగ్గరకు వచ్చారు. అతనిని చూసి ముహమ్మద్ (స)వారు అన్నారు : "**నీ పాడుగాను, ఓ అబూ సుఫ్యాన్! ఇది సమయం కాదా నీకు తెలుసుకోవడానికి ఎవరికీ హక్కులేదు ఆరాధింపబడటానికి అల్లాహ్‌కు తప్ప అని?**"

అబూ సుఫ్యాన్ స్పందించాడు, "నా తల్లిదండ్రులను నీకై అర్పింతు గాక! ఎంత ఓర్పు, శాంతం, ఉదారత మరియు ఉదాత్త శీలం గలవారు మరియు దయగలవారు మీరు మీ బంధువుల పట్ల! అల్లాహ్ సాక్షి నేను అనుకున్నాను అల్లాహ్‌తోపాటు వేరే దేవుడున్నాడని, ఇప్పటి వరకూ అతడే నాకు సహాయం చేశాడని."

ప్రవక్త(స)వారు అన్నారు : "నీ పాడుగానూ, ఓ అబూ సుఫ్యాన్! సమయం ఆసన్నం కాలేదా నీకు తెలుసుకోడానికి, నేను నిశ్చయంగా అల్లాహ్ సందేశహరుడనని?"

అతడు అన్నాడు, 'నా తల్లిదండ్రులను నీకై అర్పింతు గాక! ఎంత ఓర్పు, శాంతం, ఉదారత మరియు ఉదాత్త శీలం గలవారు మరియు దయగలవారు మీరు మీ బంధువుల పట్ల! ఈ విషయానికి సంబంధించి నంతవరకూ, అల్లాహ్ సాక్షి, నాలో ఇంకా కొన్ని సందేహాలున్నాయి దీని గురించి ఈ క్షణంలో కూడా."

అబ్బాస్(రజి)వారు చెప్పారు అబూ సుఫ్యాన్‌తో, "నీ పాడుగాను! ఇస్లామ్ స్వీకరించు, ముందుగానే ..." అబూసుఫ్యాన్ కలిమా పఠించారు. అబూసుఫ్యాన్‌కి ఇది ప్రారంభం. త్వరగానే ఇస్లామ్ గురించి తెలుసుకుని హృదయపూర్వకంగా ముస్లిమ్ అయ్యారు. హునైన్ యుద్ధంలో ముస్లిమ్ సైనికులు పరుగులు తీసేటప్పుడు ఈయన ప్రవక్త(స)వారితో పాటే ఉన్నారు. రక్తపాతం లేకుండా మక్కా విజయం ముహమ్మద్(స)వారు ఏ విధంగా సాధించారో, ముహమ్మద్(స)వారి జీవితచరిత్రలో వివరంగా

తెలియజేస్తాము, ఇన్షా అల్లాహ్! ఇక్కడ ఆ విషయాలను అందించడం లేదు. ఇప్పటికే తిరిగిగూటికి శీర్షికలో ఆ విషయాలు కొంతవరకూ చెప్పడం జరిగింది.

అబూసుఫ్యాన్ పట్ల ఉమర్(రజి)వారి కున్న కోపం వ్యక్తిగతమైనది కాదు. ముస్లిముల పట్ల అబూసుఫ్యాన్ శతృత్వాన్ని చూసిన ఉమర్(రజి) అతనిని చంపాలనుకున్నారు. ఆయన వ్యక్తం చేసిన కోపంలోగాని, నిర్ణయంలో గాని దోషం లేదు.

అయితే అల్లాహుతాలా అబూసుఫ్యాన్‌కు మంచి చేయాలను కున్నారు కాబట్టి అతని హృదయాన్ని ఇస్లామ్ కొరకు తెరిచారు. అతని రక్తం, అతని జీవితం మరియు అతని గౌరవం అపవిత్రం కాకుండా ఉండటానికి.

ఆ తరువాత హునైన్ అనేచోట ఓ యుద్ధం జరిగింది. ఇంతకు పూర్వం వలే కాకుండా ముస్లిమ్ సైనికుల సంఖ్య ఎక్కువుగా ఉంది. బద్ర్ యుద్ధంలో దాదాపు 300 మంది ముస్లిములే పాల్గొన్నారు. అంత తక్కువ మంది ఉన్న అల్లాహ్ అనుగ్రహంతో విజయం సాధించగలిగారు.

అల్లాహుతాలా ముస్లిములకు హునైన్ యుద్ధం ద్వారా ఓ గుణపాఠం నేర్పారు. హునైన్ యుద్ధం తొలిదశలో, ముష్రిక్‌లదే పైచేయి అయింది. శతృవులు మాటువేసి ఎదుర్కొన్నారు. మరియు దాని ఫలితంగా ముస్లిమ్ సైన్యం పరుగులు తీయడం ప్రారంభించారు. ప్రవక్త(స)వారు యుద్ధ రంగంలో స్థిరంగా నిలుచుని తన అనుచరులకు చెబుతున్నారు.

"ఓ ప్రజలారా! నా దగ్గరకు రండి. నేను రసూలుల్లాహ్‌ని. నేను ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్" ఆ గందరగోళంలో ఎవరూ వినలేదు. అయితే కొందరు సైనికులు స్థిరంగా ప్రవక్త(స)వారితో పాటే ఉన్నారు. వీరిలో అబూబక్ర్ సిద్దీఖ్(రజి), ఉమర్(రజి) మరియు ప్రవక్త(స)వారి కుటుంబానికి చెందినవారైన అలీ బిన్ అబీ తాలిబ్(రజి), అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్(రజి), ఫజ్ల్ బిన్ అబ్బాస్(రజి), **అబూసుఫ్యాన్** బిన్ హారిస్(రజి) మరియు అతని కుమారుడు మరియు రబీ'అహ్ బిన్ హారిస్(రజి).

హునైన్ యుద్ధానికి సంబంధించి ఓ ఉల్లేఖనం ఉంది. అబూ ఖతాదహ్(రజి) చెప్పారు, (శతృవులతో యుద్ధంలో) మేము కలిసినప్పుడు ముస్లిములు తరిమివేయబడుతున్నారు. అలా జరుగుతున్న దశలో నేను ముష్రిక్‌లలో ఒక వ్యక్తిని చూశాను ఓ ముస్లిమ్‌పై నిలుచుని ఉండగా, అతనిపై పడి చంపడానికి సిద్ధంగా ఉన్నాడు. నా ఖడ్గంతో నేను ఆ ముష్రిక్‌ని వెనుక నుండి భుజంపై కొట్టాను. మరియు ఆ దెబ్బ ఫలితంగా, అతని కవచం చీలిపోయింది (మరియు అతడు తీవ్రంగా గాయపడ్డాడు). అతడు నా దగ్గరకు వచ్చి నన్ను గట్టిగా పట్టుకున్నాడు ఎంత బలంతోనంటే నా చావు దగ్గరైనట్లు అనిపించేంతగా. అయితే అతడు తరువాత (అతనికి తగిలిన గాయం వలన బలహీనమై, దాని ఫలితంగా) నన్ను వదిలేసాడు. నేను ఉమర్ బిన్ ఖత్తాబ్(రజి)వారిని కలిసి అడిగాను, "ప్రజలకు ఏమైంది (అంటే ఎందుకు వారు యుద్ధరంగం నుండి పరుగెడుతున్నారు)." ఆయన చెప్పారు, "అది అల్లాహ్ నిర్ణయించినది" కాస్సేపటికి ముస్లిమ్ సైన్యం తిరిగి వచ్చారు (యుద్ధం చేయడానికి). హునైన్ యుద్ధం ప్రారంభ దశలకు సంబంధించి అల్లాహ్ చెప్పారు:

**"వాస్తవానికి ఇదివరకు చాలా యుద్ధరంగాలలో (మీరు కొద్దిమంది ఉన్నా) అల్లాహ్ మీకు విజయం చేకూర్చాడు. మరియు హునైన్ (యుద్ధం)రోజు మీ సంఖ్యాబలం మీకు గర్వకారణం అయింది. కాని, అది మీకు ఏ విధంగానూ పనికిరాలేదు. మరియు భూమి విశాలమైనది అయినప్పటికీ మీకు ఇరుకైపోయింది. తరువాత మీరు వెన్ను చూపి పారిపోయారు."** (ఖుర్'ఆన్ 9:25)

ముస్లిమ్ సైనికులు తిరిగి అర్థం చేసుకుని ప్రవక్త(స)వారికి తోడుగా యుద్ధ రంగానికి వచ్చారు. అల్లాహ్ వారికి ఎన్నో రకాలుగా సహాయం చేశారు :

**"తరువాత అల్లాహ్ తన ప్రవక్తపై మరియు విశ్వాసులపై ప్రశాంత స్థితిని అవతరింపజేశాడు. మరియు మీకు కనిపించని (అల్లాహ్ యొక్క దూతల) దళాలను దింపి సత్య తిరస్కారులను శిక్షించాడు. మరియు ఇదే సత్యతిరస్కారులకు లభించే ప్రతిఫలం."** (ఖుర్'ఆన్ 9:26)

హునైన్ యుద్ధం ముగిసాక, మదీనాకు చేస్తున్న తిరుగు ప్రయాణంలో 'జి'రానహ్' అనే చోటును దాటుతూ ప్రవక్త(స)వారు బిలాల్(రజి) వస్త్రంలో చుట్టి ఉంచబడిన వెండిని తీసుకోవడం మొదలు పెట్టారు - మరియు అది యుద్ధ ప్రాప్తి - మరియు దానిని తనతో ఉన్న ముస్లిముల మధ్య పంచారు. ఒక వ్యక్తి వచ్చాడు మరియు అతడు పొందిన వెండి పరిమాణం పట్ల అసంతృప్తి చెందాడని స్పష్టంగా తెలుస్తుంది. అతడు దు:ఖాన్ని వ్యక్తం చేస్తూ చెప్పాడు, "ఓ ముహమ్మద్(స)! న్యాయంగా ఉండు (వ్యవహరించు)"

రసూలుల్లాహ్(స)వారు చెప్పారు, "నీ పాడుగానూ, ఎవరు న్యాయంగా ఉంటారు నేనే న్యాయంగా ఉండకపోతే? నేను న్యాయంగా ఉండకపోయి నట్లయితే నేను వాస్తవానికి విఫలుడై ఉండేవాడిని మరియు ఓడిపోయి ఉండేవాడిని (నా కర్తవ్య నిర్వహణలో).

ఉమర్ బిన్ ఖత్తాబ్(రజి) ఎల్లప్పుడూ వేగంగా స్పందిస్తారు ఎవరైనా అల్లాహ్‌కు మరియు ఆయన సందేశహరుడు(స)వారికి వ్యతిరేకంగా మాట్లాడితే, వారిని శిక్షించడానికి. ఆయన అన్నారు, "ఓ రసూలల్లాహ్! నాకు అనుమతి నివ్వండి ఈ మునాఫిక్‌ను చంపడానికి".

ప్రవక్త(స)వారు సమాధానమిచ్చారు : **"నేను అల్లాహ్ యందు రక్షణ వేడుకుంటున్నాను నేను నా అనుచరులను చంపుకుంటున్నానని ప్రజలు చెప్పుకోవడం నుండి. నిశ్చయంగా, ఇతడు మరియు ఇతని అనుచరులు ఖుర్'ఆన్‌ను పఠిస్తారు, కాని అది వారి గొంతును దాటి పోదు (అంటే వారి హృదయాలు వారేమి పఠిస్తున్నారో అర్థం చేసుకోవు) వారు బయటకు వెళ్ళిపోతారు బాణం తన లక్ష్యంలో నుండి (అవతల వైపుకి) వెళ్ళినట్లుగా (అంటే ఇస్లామ్ నుండి).**

దివ్య సందేశం అవతరించ బడుతున్న ఆ సమయంలో రసూలుల్లాహ్(స)వారిని చూడాలనే య'లా కోరికను జి'రానహ్ ప్రాంతంలో ఉండగా, ఉమర్(రజి)వారు తీర్చారు. ''నేను చూడ గలుగుతానా రసూలుల్లాహ్(స)వారిని ఆయనపై సందేశం అవతరించ బడుతుండగా'' అని య'లా చెబుతుండేవారని సఫ్వాన్ బిన్ య'లా చెప్పారు.

ప్రవక్త(స)వారు జి'రానహ్ ప్రాంతంలో ఉన్నప్పుడు ఆయనపై ఓ వస్త్రముంది దానిని సూర్యకాంతి నుండి నీడగా ఉపయోగించేవారు. ఆ సమయంలో, చాలామంది సహచరులు ఉమర్(రజి)వారితో సహా ఆయన(స)తో పాటు ఉన్నారు. అప్పుడు అకస్మాత్తుగా ఓ ఎడారివాసి వచ్చాడు. వాస్తవంగా అత్తరులో ముంచిన ఓ ఉన్ని వస్త్రాన్ని ధరించి. అతడు అడిగాడు, "ఓ రసూలల్లాహ్! (స) ఉమ్రహ్ చేసే యాత్రికునిగా ఇహ్రామ్ స్థితిలోకి ప్రవేశించి సువాసన పూయబడిన వస్త్రాన్ని ధరించిన వ్యక్తి గురించి మీరేమి అనుకుంటున్నారు?"

ఆ ఎడారివాసి ప్రశ్నకు సంబంధించి దివ్య సందేశం దిగబోతుందని వెంటనే గ్రహించి, ఉమర్(రజి)వారు తన చేతితో సైగ చేశారు య'లా(రజి)వారికి "తొందరగా రా" అని చెబుతున్నట్లుగా. య'ల(రజి) వచ్చిన తరువాత, ప్రవక్త(స)వారి ముఖంలో ఎర్రదనాన్ని చూశారు. మరియు ఆయన భారంగా ఊపిరి తీసుకుంటున్నారు. ఆయన(స) నెమ్మదిగా ఆ స్థితినుండి బయటకి వచ్చారు మరియు ఆయన(స) అడిగారు.

"ఉమ్రహ్ గురించి అడిగిన ఆ వ్యక్తి ఎక్కడ?"

ఆ ఎడారివాసి వచ్చాడు, అల్లాహ్ యొక్క సందేశహరులు(స) చెప్పారు అతనితో :

"నీతో ఉన్న అత్తరు కడిగేయి దానిని మూడుసార్లు. మరియు వస్త్రాన్ని తీసివేయి మరియు నీవు ఉమ్రహ్‌లో చేయి నీవు హజ్జ్‌లో చేసినట్లుగా"

---

**(వచ్చేసంచికలో ఇన్షా అల్లాహ్ తబూక్‌లో జరిగిన ఓ సంఘటనను వివరించి, ఆ తరువాత ఆయన ఖలీఫా అయ్యేవరకూ జరిగిన కొన్ని ముఖ్య విషయాలు తెలియజేస్తాము.)**

## ఉత్తమ ప్రసంగం అల్లాహ్ గ్రంథం (ఖుర్'ఆన్). ఉత్తమ మార్గదర్శకత్వం ముహమ్మద్(స)వారి మార్గదర్శకత్వం

**(సహీహ్ బుఖారీ, 6098, పుస్తకం 78, అధ్యా.70, సంపుటి 8)**

ఓ వ్యక్తి ఉమర్ బిన్ ఖత్తాబ్(రజి)వారి దగ్గరికి వచ్చాడు మరియు ఇలా చెప్పాడు, ''ఓ అమీరుల్ మోమినీన్! మేము మదాఇన్‌ని జయించి నప్పుడు, మాకు ఒక పుస్తకం దొరికింది. అందులో ఉంది సుందరమైన ప్రసంగం.''

**"ఆ ప్రసంగం అల్లాహ్ గ్రంథం నుండా?"** ఉమర్(రజి) అడిగారు.

**"కాదు"**, ఆ వ్యక్తి సమాధానం చెప్పాడు.

ఉమర్(రజి)వారు తన చేతికి బెత్తం (stick) ఇవ్వమని ఎవరినో అడిగారు. ఆ తరువాత ఆ వ్యక్తిని దానితో కొట్టడం ప్రారంభించారు. మరియు ఆ సమయమంతా (అంటే కొడుతున్నంత సేపు) ఆయన అల్లాహ్ చెప్పిన దానిని పఠిస్తూ ఉన్నారు. ఆయన పఠించిన ఆయత్‌లు:

**అలిఫ్-లామ్-ర. ఇవి స్పష్టమైన గ్రంథ ఆయత్‌లు వాస్తవంగా మీరు బాగా అర్థం చేసుకోవాలని, మేము ఈ ఖుర్'ఆన్‌ను 'అరబీ' భాషలో అవతరింపజేశాము. (ఓ ప్రవక్తా!) మేము ఈ ఖుర్'ఆన్ ద్వారా అవతరింపజేసిన కథలలో ఉత్తమమైన గాథను నీకు వినిపించ బోతున్నాము మరియు ఇంతకు ముందు నీవు దీనిని ఎరుగవు.** (ఖుర్'ఆన్ 12:1-3)

పూర్వం వచ్చినవాళ్ళు అల్లాహ్ పంపిన గ్రంథాలను వదిలేసి, తమ విద్వాంసులు మరియు బోధకులు వ్రాసిన పుస్తకాలను స్వీకరించారని, ఆ విధంగా వారి మనస్సులలో అల్లాహ్ గ్రంథాలలోని విషయాలు తొలగి పోయాయని చెబుతూ ఉమర్(రజి) తరువాత వివరించారు.

నేటి ముస్లిములలో చాలామంది పైన బెత్తం దెబ్బలు తిన్న వ్యక్తి కంటే భిన్నంగా ఏమీ లేరు.

**ఖుర్'ఆన్ చదవండి.**
**ముహమ్మద్(స)వారి బోధనలను చదవండి.**
**ముహమ్మద్(స)వారి మరియు సన్మార్గం పొందిన నలుగురు ఖలీఫాల జీవిత చరిత్రలు చదవండి.**

**ఇతర ధర్మాలతో పోలుస్తూ చేసే కంపేరేటివ్ స్టడీ ఇస్లామ్‌కి వ్యతిరేకం. ముహమ్మద్(స)వారు దాని నుండి వారించారు. ఈ విషయాల కోసం పూర్వం సంచికలు చదవండి. ఇతర ధర్మాల వారితో డిబేట్ల ద్వారా జరుగుతున్న వ్యాపారాన్ని మీరు ఆపలేక పోతే పోలీస్‌లకు కనీసం ఆ సమాచారాన్ని అందించండి. ఎవరి ధర్మాన్ని వారు బోధించుకోవడానికే మన రాజ్యాంగం అనుమతి నిచ్చింది.**

# ఖుర్'ఆన్‌ని అర్థం చేసుకుంటూ చదువ్వుదాం - 26

فِعل ثلا ثي مَزِيد فِيه

ఫి'లె సులాసీ మజీద్ ఫీహి

[క్రియ యొక్క రెండవ రూపం]

## فَعَّلَ

**మూడు అక్షరాలలోని మధ్య అక్షరంపై తష్దీద్ ఉన్నప్పుడు (భూతకాలం)**

(فعل ماضی میں درمیانی حرف پر تشدید زیادہ ہو)

**(Extra ّ on 2nd letter of فَعَلَ**

**తొలి రూపం యొక్క అర్థం**

| తొలి రూపం యొక్క అర్థం | | | | | |
|---|---|---|---|---|---|
| **ప్రకటించుట to declare** خبر دینا، بتانا | تَنْبِئَة | مُنَبِّئ | نَبِّئْ | يُنَبِّئُ | نَبَّأَ |
| **(గ్రంథాన్ని) దింపుట to sent down** اُتارنا | تَنْزِيل గ్రంథ పుటల్లో చేర్పు | مُنَزِّل గ్రంథ పుటల్లో చేర్చేవాడు | نَزِّلْ గ్రంథ పుటల్లో చేర్చు | يُنَزِّلُ గ్రంథ పుటల్లో చేరుస్తాడు | نَزَّلَ గ్రంథ పుటల్లో చేర్చాడు |
| **విముక్తి కలిగించుట to deliver** نجات دینا | تَنْجِيَة | مُنَجِّي | نَجِّ | يُنَجِّي | نَجَّى |
| **మరలుట to turn** رُخ کرنا، منہ موڑنا | تَوْلِيَة | مُوَلِّي | وَلِّ | يُوَلِّي | وَلَّى |
| **కర్మణ్యర్థకం Passive Voice** مجهول | —— | مُفَعَّل | | يُفَعَّلُ | فُعِّلَ |

[క్రియ యొక్క మూడవ రూపం]

فعل ماضی میں پہلے حرف کے بعد الف زیادہ ہو

**(Extra ALIF in فَعَلَ )**

## فَاعَلَ

| فَاعَلَ | مُفَاعَلَة | مُفَاعِل | فَاعِلْ | يُفَاعِلُ | فَاعَلَ |
|---|---|---|---|---|---|
| **పోరాడుట to struggle, to strive** جہاد کرنا | مُجَاهَدَ | مُجَاهِد | جَاهِدْ | يُجَاهِدُ | جَاهَدَ |
| **యుద్ధం చేయుట to fight** لڑنا، قتل کرنا | مُقَاتَلَة చంపడానికి ప్రయత్నం | مُقَاتِل చంపడానికి ప్రయత్నించేవాడు | قَاتِلْ చంపడానికి ప్రయత్నించు | يُقَاتِلُ చంపడానికి ప్రయత్నిస్తాడు | قَاتَلَ చంపడానికి ప్రయత్నించాడు |
| **పిలుచుట to call out** پکارنا | مُنَادَاة، نِدَاء | مُنَادٍ | نَادِ | يُنَادِي | نَادَى |
| **కపటత్వాన్ని ప్రదర్శించుట to play hypocricy** منافقت کرنا | مُنَافَقَة | مُنَافِق | نَافِقْ | يُنَافِقُ | نَافَقَ |
| **వలస వెళ్ళుట, to migrate** ہجرت کرنا، چھوڑنا | مُهَاجَرَة | مُهَاجِر | هَاجِرْ | يُهَاجِرُ | هَاجَرَ |
| **కర్మణ్యర్థకం Passive Voice** مجهول | —— | مُفَاعَل | | يُفَاعَلُ | فُوعِلَ |

గత కొన్ని సంచికల నుండి కొన్ని క్రియా పదాలను మరియు వాటి భూత (Past), భవిష్యత్ (Future), వర్తమాన (Present) కాలాలకు (tenses) సంబంధించిన పదాలను మరియు నామవాచకాన్ని (Noun) ఇస్తున్నాము. మార్చి & ఏప్రిల్ 2012 సంచికలో ప్రతీ పదానికి అర్థాన్ని ఇవ్వడం జరిగింది. అదే విధంగా అర్థాలను ఇవ్వని పదాలకు మీరే అర్థాలను వ్రాసుకోవచ్చు. పాఠకులకు ఈ సందర్భంగా ఒక ముఖ్యమైన విషయాన్ని తెలియజేయాలి. అదేమిటంటే, ఇంతవరకూ చెప్పిన క్రియా పదాలన్నీ కూడా మొదటి రూపానికి (فَعَلَ) చెందినవి. క్రియ (Verb)కు సంబంధించి అరబీలో 10 రూపాలు ఉన్నాయి. (మిగిలిన సమాచారం పక్క పేజీలో చూడండి.)

**ఖుర్'ఆన్‌లో మొత్తం పదాల సంఖ్య = సుమారు 77,800.** ***ఈ 26 నెలల్లో నేర్చుకున్న ఖుర్'ఆన్ పదాల శాతం : 76.7***

ఈ నెల నేర్చుకున్న పదాలు 396 (అంటే ఈ పేజీలోని పదాలు ఖుర్'ఆన్‌లో 396 చోట్ల చూడవచ్చు) source: www.emuslim.com

ఈ పది రూపాలలోని రెండవ రూపమైన 'మజీద్ ఫీహి' (فَعَّلَ) గురించి క్రిందటి సంచికలో ప్రారంభించాము. మజీద్ ఫీహిలో మూడు అక్షరాల క్రియా పదంలో రెండవ అక్షరంపై తష్‌దీద్ అదనంగా వస్తుంది. అంటే ఆ అక్షరం రెట్టింపు అవుతుంది. అదే విధంగా దాని అర్థంలో కూడా మార్పు వస్తుంది. ఈ మజీద్ ఫీహి క్రియా రూప పదాలు ఈ సంచికతో పూర్తి అయ్యాయి. గత సంచికలో 12 మరియు ఈ సంచికలో 4 పదాలు ఇవ్వడం జరిగింది. మూడవ రూపానికి చెందిన 5 క్రియా పదాలను కూడా ఈ 26వ పాఠంలో చూడవచ్చు. ఈ మూడవ రూపంలో మొదటి అక్షరానికి తరువాత అలిఫ్ అదనంగా వస్తుంది.

**పాఠకులకు సందేహం లేకుండా ఉండటానికి, క్రియ యొక్క రెండవ రూపం గురించి ఉదాహరణ పూర్వకంగా ఇక్కడ వివరిస్తున్నాము.**

## మజీద్ ఫీహి (క్రియ యొక్క రెండవ రూపం)

ఖుర్‌ఆన్‌లోని పదాలు 3 అక్షరాలు లేదా 4 అక్షరాల మూలం నుండి ఉత్పన్నమవుతాయి. క్రియా పదాలకు 10 రూపాలు ఉన్నాయని చెప్పుకున్నాం. వీటిని వివరించడానికి 'ఫ అ ల' (ف ع ل) అనే మూడక్షరాల క్రియా పదాన్ని ఉపయోగించి వివరిస్తారు. ఫ'అల (فَعَلَ) అంటే పాఠకులకు తెలిసిన విషయమే. దాని అర్థం " చేయుట ".

**క్రియ యొక్క మొదటి రూపంలో 3 అక్షరాలున్నాయి (فَعَلَ).**

ఇప్పుడు రెండవ రూపమైన 'మజీద్ ఫీహి' (فَعَّلَ) గురించి చెప్పుకుందాం. రెండవ అక్షరంపై తష్‌దీద్ పెరగడంతో మూడు అక్షరాలు కాస్తా నాలుగు అయినట్లు. అంతేకాకుండా దాని అర్థంలో కూడా తీవ్రత పెరుగుతుంది.

మామూలుగా అయితే (فَعَلَ) అంటే ' చేయుట (to do) '. (فَعَّلَ) అంటే 'చేయించడం (to make do)' అవుతుంది.

**ఈ మజీద్ ఫీహి రూపం మూడు రకాల అర్థాన్నిస్తుంది.**

- **క్రియ యొక్క తీవ్రత**
- **స్వయంగా చేయడం**
- **మరొకరు చేసేలా చేయడం**

**అర్థంలోని తీవ్రత పెరుగుతుంది. పనిచేసే విధానం పునరావృతం (repeat) అవుతుంది.**

**ఉదాహరణలు :**

| | | | | |
|---|---|---|---|---|
| قَتَلَ | ఖతల | మొదటి రూపం | **చంపుట** | to kill |
| قَتَّلَ | ఖత్తల | రెండవ రూపం | **సామూహికంగా చంపుట,** (రక్తపాతం) | to massacre |

'త' రెట్టింపు అయ్యేసరికి అర్థంలో తీవ్రత కూడా పెరిగింది. చంపుట కాస్తా భారీస్థాయిలో చంపుటగా మారిపోయింది.

- దీనిని intensive verb (కేంద్రీకృతం) అంటారు.

| | | | | |
|---|---|---|---|---|
| كَتَبَ | కతబ | మొదటి రూపం | **వ్రాయుట** | to write |
| كَتَّبَ | కత్తబ | రెండవ రూపం | **వ్రాయడానికి కారణమవుట** | to cause to write |

- దీనిని causative verb (ప్రేరణార్థకం) అంటారు.

| | | | | |
|---|---|---|---|---|
| سَلِمَ | సలిమ | మొదటి రూపం | **క్షేమంగా ఉండుట** | to be safe |
| سَلَّمَ | సల్లమ | రెండవ రూపం | **క్షేమంగా ఉంచుట** | to make safe |

- దీనిని declarative or denominative verb అంటారు.

మరి కొన్ని ఉదాహరణలు :

| | | | | |
|---|---|---|---|---|
| أَكَلَ | అకల | మొదటి రూపం | **తినుట** | to eat |
| أَكَّلَ | అక్కల | రెండవ రూపం | **తినిపించుట** | to feed, to give to eat |
| نَزَلَ | నజల | మొదటి రూపం | **క్రిందికి దిగుట** | to descend, |
| نَزَّلَ | నజ్జల | రెండవ రూపం | **గ్రంథ పుటల్లో చేర్చుట** | to inlay, to insert |

అంటే ఒకటి క్రిందికి దిగడం గురించి తెలియజేస్తే, రెండవది దిగడం మాత్రమే కాకుండా, పూర్వం దిగిన పేజీలలోకి చేర్చబడటాన్ని తెలియ జేస్తుంది.

| | | | | |
|---|---|---|---|---|
| جَمَعَ | జమ'అ | మొదటి రూపం | **సేకరించుట** | to collect |
| جَمَّعَ | జమ్మ'అ | రెండవ రూపం | **ప్రోగుచేయుట** | to accumulate |

సేకరించుట అంటే ఒక్కొక్క వస్తువును సేకరించడం గురించి తెలియజేస్తుంది. ప్రోగుచేయడం అంటే చాలా వస్తువులు సేకరించబడి ప్రోగు వేయబడ్డాయని తెలియజేస్తుంది.

ఇప్పుడు పై ఉదాహరణల ద్వారా పాఠకులకు "**మజీద్ ఫీహి**" రూపానికి వచ్చే అర్థాల గురించి ఒక అవగాహన వచ్చి ఉంటుందని ఆశిస్తున్నాము. క్రిందటి సంచిక మరియు ఈ సంచికలో వచ్చిన 16 పదాలకు అర్థాలను మీరే స్వయంగా తెలుసుకోండి.


**ఈ పేజీలోని ఉదాహరణలు మరియు వివరణలు, శాంతిబాట టీమ్ స్వయంగా రూపొందించి పాఠకుల ప్రయోజనార్థం అందించింది. ఈ విషయాలు ఈ శీర్షిక యొక్క మాతృకలో లభ్యం కావు.**

ఇక క్రియ యొక్క మూడవ రూపం ఏమిటంటే మొదటి అక్షరం తరువాత **అలిఫ్** అదనంగా వస్తుంది(فَاعَلَ). ఈ రూపం గురించి ఆసక్తి కరమైన విషయాలు ఇన్షా అల్లాహ్ వచ్చేసంచికలో తెలుసుకుందాం!



# చదువులను నిర్లక్ష్యం చేయకండి







- ముహమ్మద్(స)వారిపై అవతరించబడిన ఖుర్'ఆన్ యొక్క తొలి వాక్యం "చదువు! నీ ప్రభువు పేరుతో ఎవరైతే సృష్టించారో " (ఇఖ్‌రా బిస్మిరబ్బికల్లజీ ఖలఖ్)
- ఖుర్'ఆన్ మరియు ముహమ్మద్(స)వారి బోధనలు తెలియజేయని ప్రాపంచిక విషయమంటూ ఏదీ లేదు.
- జ్ఞానం నేర్చుకోవడమన్నది ముస్లిముపైనున్న ఫర్జ్ (విధి). జ్ఞానమనేది ముస్లిమ్ పోగొట్టుకున్న సొత్తు వంటిది.
- స్త్రీ చదువుకుంటే సమాజం అంతా చదువుకున్నట్లేనని ముహమ్మద్(స)వారు బోధించారు.
- ఇస్లామ్ చదువుకు మరియు కష్టపడి సంపాదించి బ్రతకడానికి అత్యంత ప్రాధాన్యత నిచ్చింది.

సచార్ కమిటీ నివేదిక ప్రకారం ముస్లిములలో అక్షరాస్యత కేవలం 59 శాతం. ముస్లిమ్ బాలబాలికలలో మదరసాలలో చదువుకునే వారు 3 శాతం. ఉన్నత విద్యను అభ్యసించేవారు 5 శాతం కంటే తక్కువే.

## చదువు ఎందుకు?

చదివేది ఉద్యోగం చేయడం కోసమేనా? వాస్తవానికి చదువు వ్యక్తిత్వ వికాసానికి *( for personal development)*. కాబట్టి జ్ఞానం సంపాదించుకోవడానికి చదువుకోవాలి. **డిగ్రీలు మాత్రమే సంపాదించుకోవడానికి కాదు.** జ్ఞానం సంపాదించుకుంటే, డిగ్రీలు మరియు గుర్తింపు వాటంతటవే వస్తాయి. జ్ఞానం గలవాడు మరియు జ్ఞానం లేనివాడు ఏ రంగంలో ఉన్నా, వారిద్దరూ ఎంతమాత్రం సమానులు కారు. ఎప్పుడైనా, ఎక్కడైనా జ్ఞానం గలవానికే ఎక్కువ గౌరవం లభిస్తుంది.

ముహమ్మద్(స)వారిపై ఖుర్'ఆన్ అవతరణ క్రింది వాక్యంతో ప్రారంభమైంది.

**"చదువు! నీ ప్రభువు పేరుతో ఎవరైతే సృష్టించారో"**

అంతేకాకుండా జ్ఞానం విషయంలో ఖుర్'ఆన్ ఇలా చెబుతుంది: "నిశ్చయంగా అల్లాహ్ యొక్క దాసులలో జ్ఞానం గలవారు మాత్రమే ఆయనకు భయపడతారు". అంటే జ్ఞానం గలవానికి 'తఖ్వా' ఉంటుంది.

తఖ్వా లేకపోతే విశ్వాసి కాలేడు. విశ్వాసి కాకపోతే స్వర్గ ప్రవేశం లేదు. ప్రవక్త(స)వారి బోధన ప్రకారం జ్ఞానమనేది ముస్లిమ్ పోగొట్టుకున్న సొత్తు మరియు అది ఎక్కడ దొరికినా అతడు తీసుకుంటాడు. ముస్లిమ్‌కి జ్ఞానం తప్పనిసరని ఈ బోధన ఎంత స్పష్టంగా చెబుతుంది! అల్లాహ్ పట్ల భయం గలవాడే మంచి పనులు చేస్తాడు. చెడుకు దూరంగా ఉంటాడు. ఆ భయం జ్ఞానం వల్లనే సాధ్యమౌతుంది.

## ముస్లిములలో అపోహ

ముస్లిమ్ స్త్రీలకు చదువు నిషేధమని ఓ ఘోరమైన అపోహ ప్రజలలో బాగా నాటుకు పోయింది. ఈ అపోహను **చాలామంది సాధారణ ముస్లిములు కూడా నమ్మారు**. సాధారణ ముస్లిములంటే మా ఉద్దేశ్యం, ముస్లిమ్ కుటుంబంలో పుట్టినా, ఇస్లామ్‌పై అవగాహన లేనివారు.

**'స్త్రీ చదువుకుంటే సమాజమంతా చదువుకున్నట్లే'** అని ప్రవక్త(స)వారి బోధనకు విశేష ప్రాచుర్యాన్ని ముస్లిములు కలిగించలేదు. ఒక స్త్రీ చదువుకుంటే, తన బిడ్డలకు జ్ఞానాన్ని నేర్పుతుంది. ఇక్కడ కూడా చదువు అనేది స్త్రీ ఉద్యోగం చేయడం కోసమని కాదు. విధవరాలుగాని, ఆర్థిక అండ లేని అసహాయురాలు గాని, భర్త సంపాదించలేని పరిస్థితిలో ఉన్నప్పుడు, కుటుంబాన్ని పోషించడానికై, తన జ్ఞానపరిధిలో ఉద్యోగం గాని, వ్యాపారం గాని ఏ ముస్లిమ్ మహిళైనా చేసుకోవచ్చు.

## ఖుర్'ఆన్ మరియు ముహమ్మద్(స)వారి బోధనలు ప్రజలను ప్రభావితం చేశాయా?

అమోఘంగా ప్రభావితం చేశాయి. ఆ ప్రభావం ఫలితంగానే ఆధునిక సైన్స్ పుట్టింది. ప్రయోగాలు మొదలయ్యాయి. ఎన్నో శాస్త్రవిజ్ఞాన రంగాలకు ముస్లిములను పితామహులుగా చేసింది ఈ ప్రభావమే! వీరంతా ఖుర్'ఆన్ మరియు హదీస్‌లను అధ్యయనం చేయడం మాత్రమే కాకుండా, ఇతర సబ్జెక్టులైన ఇంజినీరింగ్, మెడిసిన్, గణితం, ఇతర శాస్త్ర సాంకేతిక రంగాలలో కూడా అధ్యయనం చేశారు. ఆ విధంగా ఖుర్'ఆన్ మరియు హదీస్ విజ్ఞానం వారిని బహుముఖ ప్రజ్ఞాశాలురుగా తీర్చిదిద్దింది. అప్పటికి అంధకారంలో ఉన్న యూరప్‌కు జ్ఞానాన్ని అందించింది. నేటికీ అమలులో ఉన్న ఆధునిక విద్య కూడా ముస్లిములు అభివృద్ధి చేసినదే!

### నేడు భారతదేశంలో ముస్లిములు చదువులో ఎందుకు వెనకబడ్డారు?

వారిపై ఖుర్‌ఆన్ మరియు హదీస్‌ల ప్రభావం లేకపోవడమే దానికి కారణం. వారికి వాటి గురించి అహగాహన లేదని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. మనదేశంలో ఉండే ముస్లిములలో అత్యధికులు మాట్లాడే భాష 'ఉర్దూ'. ఉర్దూ భాష ద్వారా ఇస్లామ్‌పై అవగాహన పొందడానికి, ఆ భాషలో ఎన్నో మంచి పుస్తకాలు ఉన్నాయి. అదే విధంగా ఎన్నో ఉర్దూ మీడియం పాఠశాలలు కూడా ఆనాడు ఉండేవి. కాబట్టి ఒకప్పుడు పరిస్థితి కాస్త బాగానే ఉండేది.

ఆ తరువాత అంటే దాదాపు ఓ 40 సంవత్సరాల క్రితం నుండి ప్రైవేట్ పాఠశాలల హవా మొదలైంది. అక్కడి నుండి ముందుగా తెలుగు భాషకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వబడింది. తరువాత తరువాత ఇంగ్లీష్ మీడియం వైపుకి మారిపోవడం జరిగిపోయింది. ఇక కార్పోరేట్ స్కూల్స్ వచ్చాక తెలుగు భాషకు ఇచ్చే ప్రాధాన్యత కూడా బాగా తగ్గిపోయింది. ఇప్పుడు ఏవో **కొన్ని స్కూళ్ళలోనే విద్యా ప్రమాణాలు కాస్త బాగున్నాయి.** మిగతావన్నీ మార్కుల కార్ఖానాలు అయిపోయి, విద్యార్థులను రుబ్బేస్తున్నాయి. వారికి ఇటు తెలుగుకాని, అటు ఇంగ్లీష్ గాని సరిగ్గా ఒంటబట్టని పరిస్థితి ఏర్పడింది. పేరుకే ఇంగ్లీష్ మీడియం స్కూళ్ళు. అందులో చాలామంది టీచర్లకే ఇంగ్లీష్ సరిగా రాదు.

ఇటువంటి నేపథ్యంలో ఇక 'ఉర్దూ' పరిస్థితి ఎంత అధ్వాన్నంగా మారిపోయిందో చెప్పనవసరం లేదు. ఉర్దూ భాషలో ఉన్న పుస్తకాలను ఇప్పటి సగటు ముస్లిమ్ చదవలేడు మరియు చాలా పదాలను అర్థం చేసుకోలేడు.

**విద్యారంగంలో వచ్చిన అనూహ్య మార్పుల కారణంగా, అత్యధిక ముస్లిములు ఇస్లామ్ జ్ఞానానికి దూరం అయిపోయారు.** ఇక ధర్మం విషయానికొస్తే మస్జిద్‌లో ఇమామ్ లేదా ఆలిమ్‌లమని చెప్పుకునే కొందరు ఏది చెబితే దానిని నమ్మివేసే స్థితికి ప్రజలు జారిపోయారు.

దీనిని ఆసరాగా చేసుకుని ముస్లిమ్ సమాజాన్ని వివిధ జమాత్‌లుగా విడగొట్టి, వారి మధ్య ఐక్యత రాకుండా చేస్తూ, ఇస్లామ్ పట్ల అవగాహన రాకుండా కొందరు స్వార్థపరులు అడ్డుకుంటున్నారు.

కేవలం ఓ 40 సంవత్సరాలలో అత్యంత అల్పులైనవారిని, ప్రపంచానికి పాలకులను చేసిన ఇస్లామ్ మరియు ఆధునిక విద్యను అందించిన ఇస్లామ్, మన భారతదేశ ముస్లిములను అతి తక్కువ కాలంలోనే ఉన్నత స్థితికి తీసుకురాగలదు, ఇస్లామ్ ప్రకారం వారి ఆచరణ ఉంటే. అంతేకాదు ముస్లిమేతరుల చేత గౌరవించబడేలా మరియు వారి స్నేహాన్ని పొందేలా చేస్తుంది. సమాజంలో ప్రశాంతత నెలకొల్పుతుంది.

### కేవలం విద్యారంగంలో సంభవించిన మార్పులే కారణమా?

సంభవిస్తున్న మార్పులను గమనించి తగు జాగ్రత్తలు ముందుగానే తీసుకుని ఉంటే, నేడు ఇటువంటి పరిస్థితి దాపురించేది కాదు. అయితే ఇప్పటికీ సమయం మించి పోలేదు. మస్జిద్ ఇమామ్‌లకు, మదరసా టీచర్లకు సొసైటీలోని ఇతర టీచర్లకు ప్రభుత్వం ఇచ్చే విధంగా మంచి జీతాలు ఏర్పాటు చేసి, పిల్లలను జ్ఞానవంతులను చేయవలసిన బాధ్యతను వారు సక్రమంగా నిర్వర్తించేలా చేయాలి. అదే విధంగా వివిధ జమాత్‌ల మధ్య ఉండే బేధాలను రూపుమాపి, అందరూ ఐక్యంగా ఉండేలా కృషి చేయాలి. మదరసాలు ఏ విధంగా అభివృద్ధి చేయాలో క్రిందటి సంచికలో చెప్పుకోవడం జరిగింది. మన రాష్ట్ర విషయానికొస్తే గత రెండు దశాబ్దాలుగా ముస్లిములలో అక్షరాస్యత పెరుగుతూ వస్తుంది. ఇది మంచి పరిణామం.

### మంచి పరిణామమే కాని ...

అక్షరాస్యత పెరిగి, ఎందరో ముస్లిమ్ విద్యార్థులు టీచర్లుగా, డాక్టర్లుగా, లాయర్లుగా, ఇంజినీర్లుగా తయారయ్యారు. అయితే **వారి బాధ్యతానిర్వహణ ఇస్లామ్ ఆదేశించిన ధర్మ మార్గంలో లేదు.** దీనికి కారణం వీరంతా ఇస్లామ్‌కి వ్యతిరేకమని కాదు. వారు తమ తల్లిదండ్రుల ద్వారాగాని, తాతాబామ్మల ద్వారాగాని ఇస్లామ్ గురించి నేర్చుకోలేక పోయారు. స్వయంగా చదివి తెలుసుకోనూ లేదు.

**ముస్లిములపై తీవ్రవాదులనే ముద్ర అమెరికా ప్రభుత్వం వేసినప్పటి నుండి, ముస్లిములకు మాత్రమే కాకుండా ముస్లిమేతరులకు కూడా ఖుర్‌ఆన్‌లో ఏముందో తెలుసు కోవాలనే ఆసక్తి పెరిగింది.**

సరిగ్గా ఈ పరిణామాలకు కొద్దిగా ముందు 'దావా' పేరుతో ఒక బిద్‌'అత్ వ్యవస్థ ప్రారంభమైంది. ప్రజలకు ఖుర్‌ఆన్‌పై ఆసక్తి కలగడానికి కారణం తమ కృషేనని కొంతమంది మార్కెటింగ్ చేసుకోవడం మొదలు పెట్టారు. ఆ పబ్లిసిటీని ప్రజలు నమ్మారు. ఈ పబ్లిసిటీ కోసం గత 10 సంవత్సరాలలో లక్షల కోట్లు వృథా అయ్యాయి. **ఇతరులలో ఇస్లామ్ పట్ల ద్వేషభావాన్ని కలిగించడానికి వీరు చేయని పని అంటూ ఏదీ లేదు.** ఈ బిద్‌'అత్ వ్యవస్థకోసం ధన సహాయం చేసిన వారికి చేతులు కాలాక ఆకులు పట్టుకున్న పరిస్థితి ఎదురైంది.

### ఈ బిద్‌'అత్ వ్యవస్థ ప్రభావం విద్యార్థులపై, ఉద్యోగస్తులపై పడింది

ఉన్నత చదువులకోసం కాలేజీల్లో చేరిన విద్యార్థులు మస్జిద్‌లకు రావడం, దావా ప్రోగ్రామ్‌లకు హాజరు కావడం మొదలు పెట్టారు. ఇక అక్కడి నుండి పరాన్నజీవులైన ఎందరో దాయీలు విద్యార్థులను నిరుత్సాహ పరచడం మొదలుపెట్టారు, **"మీరు చదివే ప్రాపంచిక చదువుల వలన ప్రయోజనం లేదు"** అని చెబుతూ.

ఇంటర్ పూర్తి చేసుకుని ఇంజినీరింగ్, మెడిసిన్‌లో చేరిన విద్యార్థులు మానసిక వికాసం పొందే సమయాన, ఇటువంటివారి మాటలు వారిపై చెడు ప్రభావాన్ని వేస్తున్నాయి. **అల్లాహ్ పేరుతో 'జ్ఞానం సంపాదించడం' ఆరాధనే అని చెప్పి వారి చదువులను ప్రోత్సహించడానికి బదులు,** వారిని తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నాలు చేశారు. చేస్తున్నారు కూడా.

మంచి ఉద్యోగాలలో ఉన్నవారు కూడా ఉద్యోగాలను వదిలేశారు. దాయీలు ముష్టి ఎత్తుకొని బ్రతకడమే కాకుండా, ఇతరులను కూడా ముష్టివారిగా మార్చాలని తీవ్రప్రయత్నాలు చేస్తున్నారు. కాని ఇస్లామ్‌లో సన్యాసం లేదని తెలుసుకోవాలి. కష్టపడి కుటుంబాన్ని పోషించుకోవాలి.

ఈ దాయీల భాగోతాన్ని బయట పెట్టాల్సిన విద్వాంసులలో చాలా

మంది వీరికి వత్తాసు పలికి తోడుదొంగలుగా మారిపోయారు. కారణం వారికి లభించే జీతాలు కూలిపని చేసుకునే వానికంటే చాలా తక్కువ. వారికి మంచి జీతాలిచ్చి ఉంటే తక్కువ ఖర్చుతో సరిపోయేది. అలా చేయకపోవడం వలన వారు అవినీతికి పాల్పడటం వలన లక్షల కోట్ల రూపాయలు పేదలకు అందకుండా పోయాయి.

## B.Com, M.Com, M.B.A., IAS, IPS మొదలైన చదువులు ఇస్లామ్‌కి వ్యతిరేకమా?

B.Com/M.Com చదివే విద్యార్థి వడ్డీ గురించి చదువుతాడు. బాగా చదివి అధ్యయనం చేస్తే ఇస్లామ్ ఎందుకు వడ్డీని నిషేధించిందో అర్థమౌతుంది. క్లాసులో పాఠం వినేటప్పుడు గాని, ఏదైనా చర్చా కార్యక్రమం కాలేజీలో జరిగినప్పుడు వడ్డీ లేకుండా ఇస్లామ్ పరిపాలన ఎలా సాగిందో ఆ విద్యార్థి వివరించగలిగే అవకాశం ఉంది. B.Com/ M.Com చదివితే కేవలం 'వడ్డీ వ్యాపారం' చేసుకుని బ్రతకడం తప్ప వారికి వేరే దారి లేదా? ఎన్నో రకాల హలాల్ వ్యాపారాలు వారు సంతోషంగా చేసుకోవచ్చు.

ఒక ముస్లిమ్ Law చదివి లాయర్ వృత్తి చేపడితే, తను చదివిన న్యాయశాస్త్రంతో పాటు, వేల సంఖ్యలో న్యాయశాస్త్రానికి సంబంధించి ముహమ్మద్(స)వారు చేసిన బోధనలను అవగాహన చేసుకోగలిగితే, న్యాయశాస్త్రంలో మార్పులు తీసుకురావడానికి కృషి చేసే అవకాశం అతనికి ఉంటుంది. డబ్బు కోసం కాకుండా న్యాయం కోసం పోరాడి, న్యాయాన్ని నిలబెట్ట గలుగుతాడు. ఓ ముస్లిమ్ పోలీస్ అధికారిగా అయితే నిజాయితీగా పనిచేసి శాంతి భద్రతలను కాపాడటానికి కృషి చేసి సమాజానికి మేలుచేయ గలుగుతాడు.

ఏ రంగంలోనైనా ధర్మాన్ని అవగాహన చేసుకున్న వ్యక్తి ఉంటే ఆ రంగానికి మేలు జరుగుతుంది. రాజ్యాంగాన్ని ఎన్నోసార్లు సవరించారని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. అధికారులలో ధర్మం లేనప్పుడే, అల్లాహ్ పట్ల భీతి లేనప్పుడే అవినీతి జరుగుతుంది.

## ముస్లిమ్ విద్యార్థులకు హృదయపూర్వకంగా మేము చేసే విన్నపం

**మీరు ఏ సబ్జక్టు చదువుతున్నాసరే, దానిని బాగా స్టడీ చేయండి. ఆ చదువు ద్వారా లభించే జ్ఞానం పైననే మీ దృష్టి ఉండాలి. దాని ద్వారా లభించే ఉద్యోగంపై కాదు. మంచి జ్ఞానం లభిస్తే ఇన్షా అల్లాహ్ మంచి ఉద్యోగాన్ని వెతకగలరు లేదా మంచి వ్యాపారం చేసుకోగలుగుతారు.**

మస్‌జిద్‌లకు వెళుతుండండి. కొంత సమయం ఇస్లామ్ అవగాహనకు కేటాయించండి. హరామ్(నిషేధం) చేయబడిన పనులకు దూరంగా ఉండండి. మీరు చదువులో టాప్ రేంకర్స్ అయ్యే విధంగా కష్టపడి చదవడానికి, అల్లాహ్ అనుగ్రహాన్ని వేడుకోండి.

ఎవరైనా ఏదైనా చెబితే గుడ్డిగా నమ్మేయకండి. ప్రామాణిక గ్రంథాలు ఇంగ్లీష్, ఉర్దూ, అరబీ భాషలలో అందుబాటులో ఉన్నాయి. తెలుగులో కూడా త్వరలో అన్ని ప్రామాణిక గ్రంథాలు, ఇన్షా అల్లాహ్ అందుబాటు లోకి రావచ్చు.

టి.వి. షోలలో, స్టేజి ప్రోగ్రామ్స్‌లో ఇతర ధర్మాలవారితో జరుగుతున్న డిబేట్‌లను చూడకండి. ఇతర ధర్మాలతో కంపేరేటివ్ స్టడీ ఇస్లామ్‌కి వ్యతిరేకమైనది. ప్రవక్త(స) వారు వారించారు. **మీరు ఎవరితోనూ ధర్మం విషయాలలో వాదించకండి.** మీకు స్పష్టంగా అర్థమైన దానిని మాత్రమే ఎవరికైనా చెప్పండి. తెలియకపోతే తెలియదని చెప్పండి. సహనం వహించండి. **ముహమ్మద్ (స)వారు ఆచరించి బోధించిన ఉత్తమ అలవాట్లను నేర్చుకోండి.** మీరు అందరిచే గౌరవించబడతారు.

## విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదాలు

ఒక ప్రమాదం దాయీల రూపంలో పొంచి ఉంటే, మరొకటి ఇంటర్‌నెట్ రూపంలో ఉంది. మీరు దాయీలకు దూరంగా ఉండండి. **మీరు ఉత్తమ కేరక్టర్‌ని అలవరచుకుని, ముందుగా మీ కారక్టర్ ద్వారానే దావా చేయండి.** ప్రతీ ముస్లిమ్ దావా చేయాలి. ఇస్లామ్‌పై సరియైన అవగాహన కలిగేవరకూ మీ ఉత్తమ లక్షణాలే మీతో దావా చేయిస్తాయి.

ఇంటర్‌నెట్‌లో అశ్లీల వెబ్‌సైట్స్ మాత్రమే కాకుండా, రకరకాల డిబేట్స్ కలిగిన వెబ్‌సైట్లు, ఇస్లామ్ పేరుతో మునాఫిక్‌లు నడుపుతున్న వెబ్‌సైట్లు ఉన్నాయి. వాటి జోలికిపోకుండా మీ చదువులకి అవసరమైన వెబ్‌సైట్లపైననే మీ దృష్టి కేంద్రీకరించండి.

## తల్లిదండ్రులు ఎందుకు భయపడుతున్నారు?

తమ పిల్లలు ధర్మపరాయణులవుతూ, వారిలో భక్తి విశ్వాసాలు పెరిగితే ఏ తల్లిదండ్రులైనా సంతోషిస్తారు. కాని కొందరు తల్లిదండ్రులు భయపడుతున్నారు. **వారి భయానికి కూడా అర్థం ఉంది. వారిని తప్పు పట్టడం కూడా సరికాదు.** ఎందుకంటే ఒక విచిత్ర పరిస్థితి ప్రస్తుత సమాజంలో నెలకొని ఉంది.

దీనికి కారణం 'ఇస్లామిక్ తీవ్రవాదం' అనే పేరుతో పాశ్చాత్య దేశాల చేస్తున్న దుష్ప్రచారం. మరియు ఆ దుష్ప్రచారానికి మన మీడియావారు ఇస్తున్న పబ్లిసిటీ. ముందుగానే చెప్పుకున్నాం, ముస్లిమ్ సమాజంలో ఎందరో విద్యావంతులు తయారయ్యారుగాని వారిలో అత్యధికులకు ఇస్లామ్ పట్ల అవగాహన లేదని. అటువంటి వారిపై ఈ దుష్ప్రచారం బాగా ప్రభావం చూపింది. దానితో ఇస్లామ్‌కి దూరంగా ఉండటం మంచిది అనే దురభిప్రాయానికి వారు లోనయ్యారు.

కాబట్టి తమ పిల్లలు వేరే ఊరిలో చదువుకోవడం మరియు అక్కడ ఎవరైనా తమ పిల్లలను 'టెర్రరిస్ట్'లుగా మార్చివేస్తారేమోననే భయం వారిలో బాగా పాతుకుపోయింది. కాని ఇస్లామ్ గురించి తెలుసుకుంటే పిల్లలు తప్పటడుగు వేసే అవకాశం లేదని వారు తెలుసుకోవాలి.

'శాంతిబాట' పత్రికలో తొలి 2 సంవత్సరాలు టెర్రరిజంపై ఓ సీరియల్ అందించాము. తీవ్రవాదానికి ఇస్లామ్‌కి సంబంధం లేదని, ఈ కుట్రకు కారకులెవరో ఆధారాలతో సహా చూపాము. ఎవరో 'మదరసా' అనే బోర్డు బయట పెట్టి లోపల అసాంఘిక కార్యకలాపాలు చేస్తే అన్ని మదరసాలు

అటువంటివే అయిపోతాయా? ఒక బస్‌కు యాక్సిడెంట్ అయితే, అన్ని బస్‌లకు యాక్సిడెంట్స్ అవుతాయని అనుమానపడాలా? ముందుగా మీరు మీ పిల్లలకు అన్ని హదీస్ గ్రంథాలలో ఉన్న "కితాబుల్ బిర్ర్, కితాబుల్ అదబ్" శీర్షికలలో ఉన్న ముహమ్మద్(స)వారి బోధనలను పదే పదే చదివించండి. ఆ అలవాట్లు మరియు ఆ లక్షణాలు అలవడితే, వారు ప్రపంచంలో ఎక్కడున్నా అందరిచేతా గౌరవించబడతారు. మీ పిల్లలు మీకు గర్వకారణం అవుతారు.

మస్‌జిద్‌లకు వచ్చే విద్యార్థులకు పైన చెప్పిన హదీస్‌ల గురించి అక్కడి ఇమామ్‌లు మరియు పెద్దవారు చెబుతుండాలి. అవి వదిలేసి కేవలం గడ్డాలు పెంచడం గురించి, జమాత్‌ల మధ్య ఉండే బేధాల గురించి చెప్పడానికే ప్రాధన్యత ఇవ్వడం దురదృష్టకరమైన విషయం. పైపై ఆకారాలకే ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. వీరి గడ్డాలు చూసి ఇంట్లో తల్లిదండ్రులు అనవసరంగా భయపడుతున్నారు. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ గారికి కూడా పొడవైన గడ్డం ఉండేది. గడ్డం పెంచిన వాళ్ళని పాశ్చాత్యులు అనుమానిస్తే, మనం కూడా అనుమానించాలా? నల్లచొక్కా వేసుకునే వాడెవడో హత్యలు చేస్తున్నాడని నల్లచొక్కాలు వేసుకునే వారంతా హంతకులే అని అనుమానంతో పోలీసులు వెతుకుతున్నారని తెలిస్తే, వాడు దొరకకుండా ఉండటానికి మరో రంగు చొక్కా వేసుకోడా? "అల్లూరి సీతారామరాజు"గారిని మనం దేశభక్తుడని గౌరవిస్తే, బ్రిటిష్‌వాడు 'టెర్రరిస్ట్' అన్నాడు. ఎవడో శతృవు అన్నాడని మన వీరుడైన 'అల్లూరి సీతారామరాజు'గారిని అనుమానిస్తామా?

తల్లిదండ్రులకు ఉన్న భయాన్ని మాత్రమే విమర్శించడం భావ్యం కాదు. పిల్లలు కూడా అలాగే ఉన్నారు. గడ్డాలు పెంచేసుకుని మస్‌జిద్‌కు వెళ్ళినంత మాత్రాన సరిపోదు. మీ లక్షణాలు, అలవాట్ల గురించి మీ తల్లిదండ్రులకు బాగా తెలుసు. మీ కేరక్టర్‌లో అకస్మాత్తుగా వచ్చిన ఉత్తమమైన మార్పులను వారు గమనించాలి. అంతకు పూర్వంకంటే మీరు మీ తల్లిదండ్రులను ఎక్కువగా ప్రేమించడం, సేవచేయడం వారు గమనించ గలగాలి. ఆకారాలలో మార్పు కంటే, హృదయంలో సంభవించిన మార్పును వారు స్వాగతిస్తారు. అంతకు పూర్వం పొగరుగా మాట్లాడే కొడుకుగాని, కూతురుగాని సౌమ్యంగా మాట్లాడటం, తల్లిదండ్రులు కోపగిస్తే వారిపై కనీసం 'ఉఫ్' అని కూడా అనకుండా సహనంతో వారిని శాంతబరచడం, పలికితే నిజమే పలకడం మొదలైనవి చూస్తే ఏ తల్లిదండ్రులైనా తమ బిడ్డలను ఎందుకు మందలిస్తారు? సంతోషిస్తారుగాని.

**మీలో మార్పు రాలేదంటే, మీ విశ్వాసంపైనే అనుమానపడండి.** ఖుర్‌ఆన్ మరియు హదీస్‌లను ఖాళీ సమయాల్లో చదవండి. అవి ఎంత గొప్పవో, మనుషులలో మానవత్వాన్ని ఎలా కలుగజేస్తాయో విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ప్రేమతో వివరిస్తే, వారి తల్లిదండ్రులు సంతోషిస్తారు. తల్లిదండ్రులు కూడా ఇస్లామ్‌ను అర్థం చేసుకోవాలి. మన పిల్లలకు మంచి కారెక్టర్ గురించి చెప్పాలంటే ముందుగా దాని గురించి మనం తెలుసుకోవాలి మరియు ఆచరించాలి.

**ఇస్లామ్ శాంతిని బోధించే ధర్మం. కష్టాల్లో, బాధల్లో ఉపశమనం కలిగించే ధర్మం. సంతోషమయ జీవనానికి మార్గం చూపే ధర్మం. పాశ్చాత్యుల దుష్ప్రచారాన్ని నమ్మకండి. ఈ రోజు నుండే ఖుర్‌ఆన్ అర్థం చేసుకుంటూ చదవడాన్ని ప్రారంభించండి.**

## మునాఫిక్ (కపట విశ్వాసు)లున్నారు జాగ్రత్త

చాపకింద నీరులా వీరంతా రాష్ట్రంలో విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టారు. వీరి వెనుక ఓ మత ధర్మంవారి ఆర్థిక సహకారం ఉంది. కొందరిని ఎన్నుకుని వారితో ఖుర్‌ఆన్‌ను చదవవద్దని చెబుతూ వేరే మత గ్రంథాలను చదువుకోమని, వాటినే ప్రచారం చేయమని బ్రెయిన్ వాష్ చేసి వారిని ముస్లిములుగా సమాజంలో చెలామణి అయ్యేలా చేస్తున్నారు. వారు అన్యమత గ్రంథాలతో బయట ప్రచారం చేస్తున్నారు.

ఎవరైనా తమ ధర్మం గురించి బోధించుకునే హక్కును భారత రాజ్యాంగం కల్పించింది. కాని మరొక ధర్మం యొక్క ఔన్నత్యాన్ని తగ్గించే ఏ ప్రయత్నమైనా రాజ్యాంగ విరుద్ధం. ఒకవేళ అన్యమత గ్రంథాలతో చేస్తున్న వీరి ప్రచారం వలన ఏమైనా గొడవలు జరిగితే, దాని పర్యవసానం అమాయక ముస్లిములపై పడుతుంది. అందులో మీరు కూడా బాధితులు కావచ్చు. ఒక మతధర్మం వారు వీరిచేత వారి మతంపైనే రెచ్చగొట్టే వ్యాఖ్యలు, ప్రసంగాలు చేయించుకుని, వాటిని అడ్డం పెట్టుకుని ఇస్లామ్‌ని విమర్శిస్తున్నారు. వాస్తవానికి తమ చుట్టూ ఎందరో కపట విశ్వాసులు పనిచేస్తున్నారని చాలామంది ముస్లిములకు తెలియనే తెలియదు.

కపట విశ్వాసులకు శిక్షణనిచ్చే ప్రత్యేక స్థావరాలు మనరాష్ట్రంలో ఉన్నాయి. ఈ కపట విశ్వాసులను ఇస్లామ్ స్వీకరించిన వ్యక్తులుగా పరిచయం చేస్తూ, పేద అమాయక ముస్లిముల అమ్మాయిలతో వివాహాలు జరిపించి, వారి జీవితాలతో ఆడుకుంటున్నారు. ప్రతీ జిల్లా నుండి విశ్వసనీయుల ద్వారా మాకు ఆధారాలతో సహా ఎన్నో రిపోర్ట్‌లు అందుతున్నాయి. ఈ కపట విశ్వాసుల నాయకులలో ఒకడు పలుమార్లు జైలుకి కూడా వెళ్లడం జరిగింది, కొందరు ముస్లిములు చేసిన ఫిర్యాదుల వలన.

మనం త్రాగే నీటిలో ఎవడో విషం కలుపుతున్నాడని, మనం పీల్చే గాలిని ఎవడో కలుషితం చేస్తున్నాడని తెలిసినా కూడా అది మన వరకూ రాదులే అని నిర్లక్ష్యం వహిస్తే ఒక రోజు ఆ కాలుష్యం అందరినీ రోగాల బారిన పడవేసి, ప్రాణాలను హరించి వేయవచ్చు.

కపట విశ్వాసుల పట్ల కఠినంగా ఉంటూ, పోలీస్ వారికి సమాచారం అందించండి. మాకు ఆధారాలను పంపించేవారు, ముందుగా మీ నాయకులతో కలిసి పోలీస్ అధికారులను సంప్రదించండి. న్యాయ నిపుణుల సహాయసహకారాలు తీసుకోండి.

**శాంతి భద్రతలకు నష్టం వాటిల్లకుండా, చట్టాన్ని గౌరవిస్తూ జాగ్రత్తలు తీసుకోవడం అనేది ప్రతీ పౌరునిపైనున్న కనీస బాధ్యత.**

# జిన్నాలు మరియు చేతబడి

5 సీరియల్

## మనిషికుండే బలహీనతలే కొందరికి జీవనాధారం

*శారీరక లేదా మానసిక సమస్యలతో బాధపడేవారు సంబంధిత డాక్టర్‌ని సంప్రదించండి.*

ఈ శీర్షికలో వచ్చిన గత వ్యాసంలో షైతాన్‌లను శిక్షించే కొన్ని ఆయత్‌లను తెలియజేయడం జరిగింది. వాటిని మీరు చూసి పఠించవచ్చు, కంఠస్థం చేసి పఠించవచ్చు లేదా ఎవరి చేతనైనా పఠింపజేయవచ్చు. ఎవరికైనా కష్టం కలిగినప్పుడు ఈ ఖుర్'ఆన్ ఆయత్‌లు చదవడం వలన పుణ్యం లభిస్తుంది. అంతేకాకుండా ఆ విధంగా పఠించడం వలన మరో ప్రయోజనం కూడా ఉంది. తోటి ముస్లిమ్ యొక్క కష్టాన్ని దూరం చేస్తున్నారు.

అబూహురైరా(రజి) ఉల్లేఖనం. అల్లాహ్ యొక్క సందేశహరులు(స) చెప్పారు: "ఎవరైతే తొలగిస్తారో విశ్వాసినుండి ఓ ప్రాపంచిక కష్టాన్ని, అల్లాహ్ అతని కష్టాల నుండి ఒక దానిని తొలగిస్తారు పునరుత్థాన దినం నాడు. ఎవరైతే ఉపశమనం కలిగిస్తారో (అప్పుల) బాధలలో ఉన్న ఒకనికి, అల్లాహ్ అతనికి ఉపశమనం కలిగిస్తాడు ఇహలోకంలో మరియు పరలోకంలో. ఎవరైతే ఒక ముస్లిమ్ (దోషాలను) దాస్తారో ఈ లోకంలో, అల్లాహ్ దాస్తారు (అతని దోషాలను) ఇహలోకంలో మరియు పరలోకంలో. అల్లాహ్ తన దాసునికి సహాయం చేస్తూ ఉంటాడు, దాసుడు తన సోదరునికి సహాయం చేస్తూ ఉంటే. ఎవరైతే జ్ఞానాన్ని వెతుకుతూ (అంటే జ్ఞానసముపార్జనకై) ఓ మార్గాన్ని అనుసరిస్తారో, అల్లాహ్ అతనికి స్వర్గమార్గాన్ని సులభం చేస్తారు. అల్లాహ్ గృహాల(మస్జిద్‌ల)లో ఒక దానిలో ప్రజలు సమావేశమై అల్లాహ్ గ్రంథాన్ని పఠిస్తూ మరియు దానిని కలిసి అధ్యయనం చేస్తారో, వారిపై ప్రశాంతత దిగుతుంది. కారుణ్యం వారిని కప్పివేస్తుంది. అల్లాహ్ యొక్క దూతలు వారి చుట్టూ ఉంటారు మరియు అల్లాహ్ వారిని (వారి గురించి) ప్రస్తావిస్తారు తనతో ఉన్న వారితో. ఎవరైతే తన ఆచరణల ద్వారా వెనుకబడతారో, అతని వంశావళి సహాయం చేయదు అతనిని ముందుంచడానికి. **(సహీహ్ ముస్లిమ్, 6853, పుస్తకం: 48. కితాబుజ్ జిక్ర్ వల్ దు'ఆ, అధ్యా. 11, సంపుటి 7)**

పై హదీస్‌ను బట్టి ఒకరి కష్టాన్ని దూరం చేయడం వలన పునరుత్థాన దినమున మేలు జరుగుతుంది. క్రింది హదీస్ కూడా తోటి సోదరునికి మేలు చేయమని బోధిస్తుంది.

జాబిర్ బిన్ అబ్దుల్లాహ్(రజి) చెప్పారు : "ప్రవక్త(స)వారు అనుమతి నిచ్చారు బనూ అమ్ర్‌కు పాము కాట్లకు రుఖ్యా అంగీకరిస్తూ."

అబూ జుబైర్ చెప్పారు : "మరియు నేను విన్నాను జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ చెప్పగా : 'మాలో ఒకరికి తేలుకుట్టింది మేము రసూలుల్లాహ్(స) వారితో కూర్చుని ఉండగా మరియు ఓ వ్యక్తి అన్నాడు నేను 'రుఖ్యా' పఠించనా? ఆయన(స) చెప్పారు : మీలో ఎవరైనా తన సోదరునికి మేలు చేయగలిగితే, అతడు ఆ విధంగా చేయాలి." **(సహీహ్ ముస్లిమ్, 5727, పుస్తకం-39. కితాబుస్ సలామ్, అధ్యా. 21, సంపుటి 6)**

పై హదీస్‌లను బట్టి పరలోకంలో మేలు పొందడం కోసం మన తోటివారిని, జిన్నాలు మరియు చేతబడి విషయంలో కష్టాన్ని తొలగించ డానికి ఖుర్'ఆన్ ఆయత్‌లను పఠించాలి అంతేగాని ఇది ఓ వ్యాపారం కాదు.

ఖుర్'ఆన్ మరియు సున్నత్‌ల ప్రకారం జిన్నాలను వదిలిస్తామని చెప్పేవారిని దూరంగా ఉంచండి. వేల రూపాయలు వీరు దోచు కుంటున్నారు. తమ సంపాదనల కోసం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.

రకరకాల కష్టాలు, బాధలలో నలిగిపోతున్న వారెందరో మన సమాజంలో ఉన్నారు. ఆ కష్టాలు, బాధలు వారి మనస్సులపై తీవ్ర వత్తిడిని తీసుకురావడంతో, మానసిక వ్యాధులకు గురి అవుతున్నారు. వారు పిచ్చిగా ప్రవర్తించినా మానసిక వైద్యులను సంప్రదించడం లేదు. నిజమే! షైతాన్ తాకినా మనిషి పిచ్చివానివలే ప్రవర్తిస్తాడు. కాబట్టి అతని ప్రవర్తన దేని మూలంగా మారిందో మనకు తెలియనప్పుడు, అతనిపై ఖుర్'ఆన్ ఆయత్‌లు పఠించాలి. అంతేకాకుండా మానసిక వైద్యునికి కూడా చూపించాలి. ఎందుకంటే కొన్ని మానసిక వ్యాధులు ప్రారంభ దశలో విజయవంతంగా నయమైపోతాయి. ఒకవేళ షైతాన్ ప్రభావం లేకపోయినా, ఖుర్'ఆన్ ఆయత్‌ల వలన అతనికి మేలే జరుగుతుంది.

**ఈ వ్యాసంలో అర్థంతో సహా కొన్ని దు'ఆలను ఇస్తున్నాము.** దు'ఆతో పాటుగా అర్థాన్ని కూడా మనస్సులో పెట్టుకోండి. మనం భయపడ వలసింది కేవలం అల్లాహ్‌కే! అప్పుడు షైతాన్ మనకు భయపడతాడు. ఈ విషయాలు ఉదాహరణ పూర్వకంగా ముందరి వ్యాసాలలో అందించాము.

اللَّهُمَّ عَالِمَ الْغَيْبِ وَالشَّهَادَةِ، فَاطِرَ السَّمٰوَاتِ وَالْأَرْضِ، رَبَّ كُلِّ شَيْءٍ وَمَلِيكَهُ، أَشْهَدُ أَنْ لَا اِلَـهَ اِلَّا أَنْـتَ، أَعُـوذُبِكَ مِـنْ شَـرِّ نَـفْسِي، وَمِـنْ شَرِّ الشَّيْطَانِ وَمِنْ شِرْكِهِ، وَأَنْ أَقْتَرِفَ عَلَى نَفْسِي سُوئًا أَوْ أَجُرَّهُ عَلَى مُسْلِمٍ

*(అల్లాహుమ్మ 'అలిమల్ ఘైబి వష్-షహాదతి, ఫాతిరస్ సమావాతి వల్ అర్‌జి, రబ్బ కుల్లి షయ్'ఇన్ వ మలీకహు, అష్‌హదు అన్ లా ఇలాహ ఇల్లా అన్‌త, అవూజుబిక మిన్ షర్రి నఫ్‌సీ వమిన్ షర్రిష్ షైతాని వమిన్ షిర్‌కిహి, వఅన్ అఖ్‌తరిఫ 'అలా నఫ్‌సీ సూఅన్ అవ్ అజుర్రహు అలా ముస్‌లిమిన్)*

**"ఓ అల్లాహ్! కనిపించనవి మరియు కనిపించేవాటి గురించి తెలిసిన వాడవు, ఆకాశాలు మరియు భూమిని సృష్టించినవాడవు. సర్వానికి ప్రభువు మరియు అన్నింటిపై సర్వాధికారివి. నేను సాక్ష్యమిస్తున్నాను ఆరాధ్యుడు లేడు నీవు తప్ప. నేను అర్థిస్తున్నాను మీ రక్షణను నాలోని చెడు నుండి మరియు షైతాన్ యొక్క కీడునుండి మరియు షిర్క్ నుండి నా స్వయానికి వ్యతిరేకంగా ఏదైనా పాపం చేయడం నుండి లేక ఏ ముస్లిమ్‌పైనైనా కీడు తేవడం (నుండి)"**

أَعُـوذُ بِـكَلِمَاتِ اللهِ التَّامَّاتِ مِن شَرِّ مَا يَنْزِلُ مِنَ السَّمَاءِ وَمَا يَعْرُجُ فِهَا، وَمِنْ شَرِّ مَا ذَرَأَ فِي الْأَرْضِ وَمَـا يَـخْـرُجُ مِـنْـهَـا، وَمِـنْ شَـرِّ فِتْـنَـةِ اللَّيْلِ وَالنَّهَارِ، وَمِنْ شَرِّ طَوَارِقِ اللَّيْلِ وَالـنَّـهَـارِ، اِلَّا طَـارِقًـا يَـطْـرُقُ بِـخَيْـرٍ يَا رَحْمٰنُ، اللَّهُمَّ أَنْتَ رَبِّي لَا اِلَهَ اِلَّا أَنْتَ، عَلَيْكَ تَـوَكَّلْتُ وَأَنْتَ رَبُّ الْعَرْشِ الْعَظِيمِ، مَا شَاءَ اللهُ كَانَ وَمَا لَمْ يَشَأْ لَمْ يَكُنْ، وَلَا حَوْلَ وَلَا قُـوَّةَ اِلَّا بِـاللهِ الْـعَـلِيِّ الْعَظِيمِ، أَعْلَمُ أَنَّ اللهَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ، وَأَنَّ اللهَ قَدْ أَحَاطَ بِكُلِّ شَيْءٍ عِلْمًا

*(అవూజు బికలిమాతిల్లాహితామ్మాతి మిన్‌షర్రి మా యన్‌జిలు మినస్ సమాఇ వ మా య'రుజు ఫిహా, వమిన్ షర్రి మా జర'అ ఫిల్ అర్‌జి వమా యఖ్‌రుజు మిన్‌హా, వమిన్ షర్రి ఫిత్‌నతిల్ లైల్ వన్‌నహారి, వమిన్ షర్రి తవారిఖిల్ లైలి వన్ నహారి, ఇల్లాతారిఖన్ యత్‌రుఖు బిఖైరిన్ యా రహ్‌మాను, అల్లాహుమ్మ అన్‌త రబ్బి లా ఇలాహ ఇల్లా అన్‌త, అలైక తవక్కల్‌తు వఅన్‌త రబ్బుల్ 'అర్‌షిల్ 'అజీమ్, మా షాఅల్లాహు కాన వమా లమ్ యష లమ్ యకును, వలా హవ్‌ల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహిల్ 'అలీయల్ 'అజీమ్, అ'లము అన్నల్లాహ అలా కుల్లి షయ్‌ఇన్ ఖదీర్, వ అన్నల్లాహ ఖద్ అహాత బికుల్లి షయ్‌ఇన్ 'ఇల్మ)*

**" నేను రక్షణ అర్థిస్తున్నాను అల్లాహ్ యొక్క పరిపూర్ణ పదాలతో, ఆకాశాల నుండి దిగిన వాటి యొక్క కీడు నుండి, అందులో నుండి పైకివెళ్ళే వాటి కీడునుండి మరియు ఆయన భూమిపై సృష్టించిన వాటి కీడునుండి మరియు దాని నుండి బయటపడే దాని కీడు నుండి మరియు రాత్రి పగల పరీక్షల నుండి, మరియు ఎవరైతే రాత్రి పగలు వస్తారో వారి కీడు నుండి, కాని మంచిని తెచ్చేవారి నుండి తప్ప, ఓ రహ్మాన్ (ఓ అనంత కరుణామయుడా!) ఓ అల్లాహ్! నీవే నా ప్రభువు, ఆరాధ్యుడు లేడు నీవు తప్ప. నీపై నా నమ్మకముంచాను మరియు శక్తివంతమైన సామ్రాజ్యానికి నువ్వే ప్రభువు. అల్లాహ్ తలిచినదేదైనా సంభవిస్తుంది మరియు ఆయన తలవనిది ఏదైనా సంభవించదు. శక్తి లేదు బలమూ లేదు అల్లాహ్‌తో తప్ప. నాకు తెలుసు అన్నీ చేయగల సమర్థుడని మరియు అల్లాహ్ అన్నింటిని పరివేష్ఠించి ఉన్నాడని అతని జ్ఞానంతో."**

اللَّهُمَّ اِنِّي أَعُوذُ بِکَ مِنْ شَرِّ نَفْسِي، وَمِنْ شَرِّ كُلِّ دَابَّةٍ أَنْتَ آخِذٌ بِنَاصِيَتِهَا اِنَّ رَبِّي عَلَى صِرَاطٍ مُسْتَقِيم، اللَّهُمَّ اِنِّي، أَسْأَلُکَ الْعَافِيَةَ فِي الدُّنْيَا وَالآخِرَةِ، اللَّهُمَّ اِنِّي أَسْأَلُکَ الْعَفْوَ وَالْعَافِيَةَ فِي دِينِي وَدُنْيَايَ وَأَهْلِي وَمَالِي، اللَّهُمَّ اسْتُرْ عَوْرَاتِي، وَآمِنْ رَوْعَاتِي، اللَّهُمَّ احْفَظْنِي مِنْ بَيْنِ يَدَيَّ، وَمِنْ خَلْفِي، وَعَنْ يَمِينِي وَعَنْ شِمَالِي وَمِنْ فَوْقِي، وَأَعُوذُ بِعَظَمَتِکَ أَنْ أُغْتَالَ مِنْ تَحْتِي

*(అల్లాహుమ్మ ఇన్నీ అవూజుబిక మిన్ షర్రి నఫ్సీ వమిన్ షర్రి కుల్లి దాబ్బతిన్ అన్త ఆఖిజున్ బినాసియతిహ, ఇన్న రబ్బియ్ ‘అలా సిరాతిమ్ ముస్తఖీమ్. అల్లాహుమ్మ ఇన్ని అస్‘అలుకల్-ఆఫియత ఫి‘ద్దునియా వల్ ఆఖిరతి. అల్లాహుమ్మ ఇన్ని అస్‘అలుకల్-‘అఫ్వ వల్ ‘ఆఫియత ఫీదీని వదున్‌యాత వ అహిలీ వ మాలీ, అల్లాహుమ్మస్తుర్ ‘అవ్‌రాతి వ ఆమిన్ రవ్‘ఆతి. అల్లాహుమ్మహ్ఫజ్‌నీ మిన్ బయ్‌ని యదయ్యా వమిన్ ఖల్ఫీ, వ అన్ యమీని వ అన్ షిమాలీ వ మిన్ ఫవ్‌ఖీ, వ అవూజు బి’అజమతిక అన్ ఉఘ్‌తాల మిన్ తహ్‌తీ)*

**“ఓ అల్లాహ్! నేను నీ రక్షణ అర్థిస్తున్నాను. నా ఆత్మ యొక్క చెడునుండి మరియు నుదిటిపై ముంగురులచే స్వాధీనం చేసుకున్న ప్రతీ జీవి చెడునుండి, నిశ్చయంగా నా ప్రభువు ఋజుమార్గంలో ఉన్నారు. ఓ అల్లాహ్! నేను మిమల్ని అడుగుతున్నాను క్షేమాన్ని ఇహ లోకంలో మరియు పరలోకంలో. ఓ అల్లాహ్! నేను మిమ్మల్ని అడుగుతున్నాను క్షమాభిక్షను మరియు నా ధార్మిక మరియు ప్రాపంచిక వ్యవహారాలలో మరియు నా కుటుంబం మరియు నా ఐశ్వర్యంలో క్షేమాన్ని. ఓ అల్లాహ్! నా దోషాలను కప్పి ఉంచండి మరియు నన్ను క్షేమంగా ఉంచండి నేను భయపడే వాటినుండి. ఓ అల్లాహ్! రక్షించండి నన్ను ముందునుండి మరియు వెనుక నుండి మరియు నా కుడివైపు నుండి మరియు ఎడమ వైపు నుండి మరియు పైనుండి మరియు నేను నీ రక్షణ అర్థిస్తున్నాను నీ సర్వఔన్నత్యంలో నా దిగువ నుండి (రాబోయే) అనుకోని దానిని స్వీకరించడం నుండి (అంటే భూమిచే మింగివేయబడటం నుండి)**

**మనకు కనిపించని ఎన్నిటి నుండో మనల్ని రక్షించే మరికొన్ని దు‘ఆలు ఇన్షా అల్లాహ్ వచ్చే సంచికలో .....**

# షిజోఫ్రీనియా

**(దెయ్యం పట్టిందనేలా భ్రమను కలిగించే ఓ మానసిక వ్యాధి)**

(ముందరి సంచిక తరువాయి భాగం)

**Negative Symptoms** (సాధారణ ప్రవర్తనల లోపం)

ఆరోగ్యంగా ఉండేవారిలో కనిపించే సాధారణ ప్రవర్తనలు లేకపోవడం. షిజోఫ్రినియాకి సంబంధించిన ఈ నెగిటివ్ లక్షణాలలో సాధారణమైనవి ఏమిటంటే,

- **Lack of emotional expression :** ఎటువంటి భావం వ్యక్తం చేయకుండా ఉండే ముఖం, flat voice, కంటి స్పర్శ ఉండకపోవడం, భావరహితంగా ఉండటం.

- **Lack of interest or enthusiasm :** తనకు సంబంధించిన విషయాలు ఏవీ పట్టించుకోక పోవడం.

- **Seeming lack of interest in the world :** తన చుట్టూ జరుగుతున్న వాటి గురించి తెలుసుకోక పోవడం, సాంఘికంగా బహిష్కరించు కోవడం.

- **Speech difficulties and abnormalities :** సంభాషించడానికి అనాశక్తత, ప్రశ్నలకు లఘు సమాధానాలు మరియు కొన్నిసార్లు తెగిన సమాధానాలు ఇవ్వడం, ఒకే స్వరంలో మాట్లాడటం.

**షిజోఫ్రినియా ఉన్నవారు ఆత్మహత్యలు చేసుకోవడానికి ప్రయత్నిస్తారు.** ఆత్మహత్యల కోసం వారు మాట్లాడే మాటలను మరియు బెదిరింపులను లేదా అటువంటి భావాలను తెలిపే సూచనలను మనం సీరియస్‌గా తీసుకోవాలి.మన సన్నిహితులైన వారెవరిలోనైనా షిజోఫ్రినియా లక్షణాలను గమనిస్తే వారికి మీ సహకారం, అభిమానం చాలా అవసరం. మీ సోదరుడిని ఆ కష్టం నుండి బయటకి తీసుకు రావడానికి సంబంధిత డాక్టర్‌గారి సూచనలను పాటిస్తూ, అతనికి వైద్య సహాయం అందేలా చేస్తే, అల్లాహ్ మీకు పునురుత్థాన దినమున మీ కష్టాన్ని ఇన్షా అల్లాహ్ దూరం చేస్తారు. **మానసిక వ్యాధులకు సంబంధించి మరికొన్ని విషయాలు మరియు వాటి పరిష్కారాలు ఇన్షా అల్లాహ్ వచ్చేసంచికలో ...**

భార్యాభర్తల నుద్దేశించి ఖుర్'ఆన్‌లో అల్లాహ్ ఇలా తెలియజేస్తున్నారు :

వారు మీకు వస్త్రాలు, మీరు వారికి వస్త్రాలు (2:187) | They are clothing for you and you are clothing for them | هُنَّ لِبَاسٌ لَّكُمْ وَأَنتُمْ لِبَاسٌ لَّهُنَّ

# ముస్లిమ్ మహిళ


4

అల్లాహ్ యొక్క సందేశహరులు (స) చెప్పారు :

**"ఈ ప్రపంచం తాత్కాలిక సుఖం. ప్రపంచంలోని తాత్కాలిక సుఖాలన్నింటికంటే ఉత్తమమైనది ధర్మపరాయణురాలైన స్త్రీ (భార్య)"**

(సహీహ్ ముస్లిమ్, 3649, పుస్తకం 17, అధ్యా.19, సంపుటి 4)

*వస్త్రాలు నగ్నత్వం నుండి కాపాడుతూ మనకు గౌరవాన్నిస్తాయి. అదే విధంగా భార్య గౌరవాన్ని భర్త మరియు భర్త గౌరవాన్ని భార్య కాపాడాలి. కుటుంబంలో భార్యాభర్తలకు వేర్వేరు బాధ్యతలున్నాయి. వారి మధ్య హెచ్చుతగ్గుల గురించి ఆలోచించ వలసిన అవసరం లేదు. ఇద్దరిలో ఎవరికీ ఎక్కువ తఖ్వా ఉంటుందో, ఎవరు తమ బాధ్యతను అల్లాహ్ ఆదేశించిన దాని ప్రకారం నిర్వర్తిస్తారో వారికే అల్లాహ్ దృష్టిలో ఎక్కువ విలువ ఉంటుంది. కాబట్టి భార్యాభర్తలు ధర్మ పరాయణతలో, బాధ్యతలను నిర్వహించడంలో, ఒకరి గౌరవాన్ని మరొకరు కాపాడటంలో పోటీపడాలి. భార్యాభర్తల సంబంధంలో > (ఎక్కువ), < (తక్కువ), = (సమానం) వంటి గుర్తులు ఉండవలసిన అవసరం లేదు. కొన్ని విషయాలలో భర్త అధికుడైతే, మరికొన్ని విషయాలలో భార్య ఆధిక్యత వహిస్తుంది. సంతోషంగా బ్రతకవలసిన ఎన్నో కుటుంబాలు చీలిపోయి విడాకుల కోసం పరితపించడమో, మానసిక క్షోభకు గురికావడమో జరుగుతుంది. సలాత్ (నమాజ్) ఎలా చేయాలీ, సౌమ్ (ఉపవాసం) ఎలా ఉండాలీ, ఖుర్'ఆన్‌ను అరబీలో ఎలా చదవాలీ, ఈ విషయాలు తెలుసుకుంటే చాలు అని నేటి ముస్లిమ్ సమాజంలోని స్త్రీలు అనుకుంటున్నారు. వివాహం జరిగినప్పుడో లేక జరిగిన తరువాతైనా సరే ఒక ఇల్లాలిగా తాను నిర్వహించవలసిన బాధ్యతలేమిటో, వాటి గురించి అల్లాహ్ ఏమి ఆదేశించారో తెలుసుకోవడానికి ప్రయత్నించడం లేదు. తల్లి తన కుమార్తెకు బంగారు నగలు, బట్టలు, ఇతర సామాన్లు ఇవ్వడం గురించి ప్రాధాన్యత ఇస్తుంది గాని, తన కూతురు ఇహలోకంలోనూ పరలోకంలోనూ సంతోషంగా బ్రతకడం కోసం అవసరమైన శిక్షణ ఇవ్వడం లేదు. ఓ మాతృమూర్తి తన కుమార్తె వివాహ సమయాన ఎటువంటి విషయాలు చెప్పి, భర్తతో పంపారో ఈ శీర్షిక తొలి వ్యాసంలో చదవండి. మహిళ తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తి స్తే ఓ గొప్ప సమాజం మన ముందుంటుంది.*




ఏయే వయస్సులలో స్త్రీ, పురుషులు వివాహం చేసుకోవచ్చో, ఏయే వ్యక్తులతో వివాహం ధర్మ సమ్మతమో మరియు ఏ ఇద్దరి మధ్య వివాహం నిషిద్ధమో గత సంచికలలో చెప్పుకున్నాము.

అంతేకాకుండా ఇతర ధర్మాల వారికి ముస్లిముల వివాహాలపై ఉన్న అపోహలను దూరం చేస్తూ, ఇస్లామీయ వివాహ వ్యవస్థలో ఉన్న వివేకాన్ని స్పష్టంగా ఉదాహరణ పూర్వకంగా వివరించడం జరిగింది.

ఈ విషయాలు ముస్లిమేతరులకే కాకుండా, ముస్లిములలో చాలా మందికి తెలియవు. కాబట్టి సామాజిక ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ అంశాలను చర్చించడం జరిగింది. ఇవి ప్రతీ ముస్లిమ్ తెలుసు కోవలసిన విషయాలు. కాబట్టి కొత్తగా చేరిన పాఠకులు, గత సంచికల లోని వివరాలు మా వెబ్‌సైట్ నుండి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

## ఆడపిల్ల పుడితే సంతోషించడానికి బదులు విచారం ఎందుకు?

ఇస్లామ్ ప్రకారం జీవించే ముస్లిమ్ సమాజంలో ఆడపిల్లకు పెళ్ళి చేయడం కంటే సులువైన పని మరొకటి లేదని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కాని నేటి ముస్లిమ్‌లు ఇస్లామ్ ఆచరణ వదిలేయడం వలన నానా కష్టాలు పడుతున్నారు. కూతురి పెళ్ళికోసం సహాయం చేయమని మస్జిద్‌లకు ఎందరో వస్తూ ఉంటారు. కొందరు స్త్రీలు బురఖాలు ధరించి ఇంటింటికి వెళ్ళి సహాయాన్ని అర్థిస్తుంటారు. ఆడపిల్ల పుడుతుందని అబార్షన్ చేయించే నిర్భాగ్యులు ఎందరో!

వీరిని చూస్తుంటే, సంతోషమయ జీవనానికి ఇస్లామ్ వేసిన బాట నుండి తప్పిపోయిన పిల్లల మాదిరిగా కనిపిస్తారు. జాలి వేస్తుంది.

ముస్లిమ్ దంపతులకు ఎంతమంది కుమార్తెలున్నా లేక సంతాన మంతా కుమార్తెలే అయినా సరే, ఆ తల్లిదండ్రులు ప్రశాంతంగా ఉండవచ్చు. కొందరి వేషభాషలు చూస్తే ఇస్లామ్‌ను ఆచరిస్తున్న వారిలా కనిపిస్తారు. వాస్తవానికి వారి ఆచరణ ఇస్లామ్ ప్రకారంగా ఉండదు.

**ఆడపిల్ల పుడితే ఎందుకు విచారం? గర్భంలో ఉన్నప్పుడే ఆడపిల్ల అని తెలిస్తే, ఆ పసికందును ఎందుకు చంపేస్తున్నారు?**

**కారణం -** ఆ పాప పెద్దయ్యాక ఆమెకు వివాహం చేయాలి. కట్న కానుకలు ఇచ్చుకోవాలి. ఖర్చు చాలా ఉంటుంది. అల్లుడిని మరియు అతని తల్లిదండ్రులను ఆర్థికంగా సంతృప్తి పరచాలి. పండుగ వస్తుందంటే ఆనందానికి బదులు ఆడపిల్ల తల్లిదండ్రులకు బెంగ పట్టుకుంటుంది, అల్లుడు వచ్చి ఏ కానుక అడుగుతాడో అని.

**ఇటువంటి వైపరీత్యాలు ఇస్లామ్‌లో లేవు.** కాని దాదాపు నేటి ముస్లిము లందరికీ ఇస్లామ్ గురించి సరియైన అవగాహన లేదు. సలాత్ (నమాజ్), సౌమ్ (ఉపవాసం), హజ్జ్ వంటివి తప్పితే, ఇతర **ఆచరణలు, అలవాట్లు** మాత్రం తాము నివశిస్తున్న ప్రాంతంలోని **ఇతర సమాజాల నుండి గ్రహించుకున్నవే.** కొన్ని శతాబ్దాలుగా అవే అలవాట్లు. వాస్తవాలు తెలిస్తే వీరిలో కొందరైనా మారతారేమోననే ఆశతే మాకుంది, ఇన్షా అల్లాహ్!

ఇస్లామ్ - **ఆడపిల్ల పెళ్ళిని ఎంత సులువు చేసిందో, ఆడపిల్లకు ఎంత స్వేచ్ఛనిచ్చిందో, ఆమెకు ఎంత ఆత్మ స్థైర్యాన్నిచ్చిందో** ఈ వ్యాసం నుండి విపులంగా ఇన్షా అల్లాహ్ అందిస్తాము.

ఒక ముస్లిమ్ యువతికి ఆమె తల్లిదండ్రులు వివాహం చేయదలిస్తే, ముందుగా వరుడిని ఎంపిక చేయాలి. ఆ వరుడు ఆమెకు నచ్చాలి. **బలవంతంగా ఆమెకు వివాహం చేసే హక్కు తల్లిదండ్రులకు ఎంతమాత్రం లేదు.** అయితే వరుడిని ఎంపిక చేసుకునే మానసిక పరిపక్వత ఆమెకు లేనప్పుడు తల్లిదండ్రులపై ఆధారపడటం ఆమెకు మంచిది. 'మంచిది' అని చెప్పగలం గాని 'ఆధారపడాలి'అని ఆదేశించే హక్కు మనకు లేదు. మంచిది అని చెప్పడానికి గల కారణం సాధారణంగా తల్లిదండ్రులకంటే మన క్షేమం గురించి ఎక్కువ ఆలోచించేవారు ఎవరుంటారు? అయితే కొన్ని చోట్ల తల్లిదండ్రులు ఏదైనా స్వార్థంతో కుమార్తెకు ఇష్టంకాని పెళ్ళి చేయడానికి ప్రయత్నించ వచ్చు. ఈ విషయంలో తల్లిదండ్రులు మరియు పిల్లలు ఆలోచించుకోవాలి. రెండువైపులా తొందరపాటు లేకుండా చూసుకోవడం ఉత్తమం. చివరికి వారు అల్లాహ్ మరియు ఆయన సందేశహరుని ఆదేశాలకు లోబడి నిర్ణయం తీసుకోవాలని.

అయితే స్త్రీ వివాహం చేసుకోదలచి నప్పుడు ఆమె తరపున ఒక సంరక్షకుడు (గార్డియన్) ఉండాలి. సంరక్షకుడు లేకుండా వివాహం చెల్లదు. సంరక్షకుడుగా ఎవరూ లేకపోతే పాలకుడు సంరక్షకుడుగా ఉండి వివాహం జరపాలి. ఒక స్త్రీ మరొక స్త్రీకి వివాహ విషయంలో గార్డియన్ కాలేదు. పై విషయాలకు సంబంధించిన ప్రామాణిక హదీస్‌లు కూడా ఇన్షాఅల్లాహ్ ఈ శీర్షికలో అందిస్తాము.

### కాబోయే వరుడి ఎంపిక

వరుడిని ఎవరు ఎంపిక చేసినా సరే, చేసుకోబోయే యువతికి అతడు నచ్చాలి. ఈ ఎంపిక విషయంలో ఖుర్ఆన్ మరియు ముహమ్మద్(స) వారి బోధనలు స్పష్టమైన మార్గాన్ని చూపాయి. అవి పాటిస్తే జీవితాలు సంతోషంగా గడుస్తాయి.

**"మరియు ముష్రిక్ స్త్రీలు విశ్వసించనంత వరకు, మీరు వారిని వివాహమాడకండి. ముష్రిక్ స్త్రీ మీకు ఎంత నచ్చినా, ఆమె కంటే విశ్వాసురాలైన ఒక బానిస స్త్రీ ఎంతో మేలైనది. మరియు ముష్రిక్ పురుషులు విశ్వసించనంత వరకు మీ స్త్రీలతో వారి వివాహం చేయించ కండి. మరియు ముష్రిక్ పురుషుడు మీకు ఎంత నచ్చినా, అతడి కంటే విశ్వాసి అయిన ఒక బానిస ఎంతో మేలైనవాడు. ఇలాంటివారు (ముష్రిక్‌లు) మిమ్మల్ని నరకాగ్ని వైపుకు ఆహ్వానిస్తున్నారు. కాని అల్లాహ్! తన అనుమతితో, మిమ్మల్ని స్వర్గం వైపునకు మరియు క్షమాభిక్ష పొందటానికి పిలుస్తున్నాడు. మరియు ఈ విధంగా ఆయన తన సూచనలను ప్రజలకు - బహుశా వారు గుణపాఠం నేర్చుకుంటారని - స్పష్టంగా తెలుపుతున్నాడు.** (ఖుర్ఆన్ 2:221)

పై ఆయత్‌లో చాలా ముఖ్యమైన విషయాలెన్నో ఉన్నాయి. గుణపాఠం నేర్చుకుంటారని అల్లాహ్ తన సూచనలను తెలియజేశారు. సంతోషంగా బ్రతకాలనుకునేవారు ఆ గుణపాఠం నేర్చుకోవాలి.

**బానిస స్త్రీ లేదా బానిస పురుషుడు** గురించి పై ఆయత్‌లో చెప్పబడింది. బానిస అంటే సేవకుడు. అంటే మనం ఈ రోజుల్లో జీతం ఇచ్చి పని చేయించుకునే పనిమనిషి వలే కాదు. **బానిసకు స్వేచ్ఛ ఉండదు.** యజమాని క్రూరంగా ప్రవర్తించినా సరే భరించాలి. తిండి పెట్టినా, పెట్టక పోయినా పడివుండాలి. ఏమి చెప్పినా చేయాలి. అంటే **ఒక విధంగా జంతువుకంటే హీనమైన స్థితి బానిసది.**

అటువంటి బానిస, స్వేచ్ఛ లేకపోయినా సరే విశ్వసిస్తే - అంటే

అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్యుడు లేడని, ముహమ్మద్(స)వారు అల్లాహ్ యొక్క ప్రవక్తని హృదయపూర్వకంగా అంగీకరించి ప్రకటించాలి. ఖుర్'ఆన్‌లో అల్లాహ్ ఆదేశాలను పాటించాలి. ముహమ్మద్(స)వారిని అందరి కంటే, అన్నింటికంటే ఎక్కువగా ప్రేమించి, ఆయనను అనుసరించాలి. **పై విధంగా విశ్వసించిన వ్యక్తి బానిస అయినప్పటికీ అతడే మేలు అని అల్లాహుతాలా చెబుతున్నారు.** చెప్పేది మరెవరో కాదు సర్వజ్ఞాని, సర్వం తెలిసినవాడు మరియు మన సృష్టికర్తయైన అల్లాహ్. అంటే విశ్వసించిన వ్యక్తిని చేసుకోవడంలోనే "మేలు" ఉంది అనే విషయం ఆయన చెప్పాక ఇక అందులో సందేహానికి అవకాశమే లేదు.

కాబట్టి **ఇస్లామీయ వివాహ వ్యవస్థలో** వరుడు లేదా వధువు ఎంపిక ఆస్థి, ఐశ్వర్యాలపైగాని వారి హెూదాలపై గాని ఆధారపడలేదు. ఆధారపడ వలసింది ఒకే ఒక్క విషయంపై - 'విశ్వాసం' (ఈమాన్). ఏ ఇంటిలో పుట్టాడు, ఏ కులం, ఏ తెగ, ఏ మత ధర్మానికి చెందిన కుటుంబంలో పుట్టాడనే పట్టింపు లేదు. **జాతి-వర్ణ వివక్షగాని, పేద-ధనిక తారతమ్యంగాని ఇస్లామ్‌లో లేదు.**

**వివక్ష చూపేది కేవలం అల్లాహ్ పట్ల భీతి (తఖ్వా) కలిగి విశ్వసించినవానికి మరియు అవిశ్వాసికి మధ్య మాత్రమే. ఇస్లామ్‌లో ఒక వ్యక్తి యొక్క స్థాయి అతని తఖ్వాపైనే ఆధారపడింది.**

ఇక రెండవ విషయం - **నచ్చడం.** అంటే చేసుకోబోయే జీవిత భాగస్వామి అందంగా, ఆకర్షణీయంగా ఉండాలని కోరుకుంటారు. **అలా కోరుకోవడంలో ఎటువంటి దోషం లేదు.** అయితే అంతగా నచ్చినా కూడా ముష్రిక్‌లను చేసుకోవద్దన్నారు. వారు నరకాగ్ని వైపుకు ఆహ్వానిస్తున్నారని చెబుతున్నారు.

## అందమే ఆనందమా?

అందం ద్వారా ఆకర్షించబడి, ప్రేమించుకుని వివాహాలు చేసుకున్న వారెందరో ఆ తరువాత ఇద్దరికీ సరిపడక విడాకులు తీసుకుని విడిపోతున్నారు. పెద్దలు కుదిర్చిన చాలా వివాహాలలో భార్యాభర్తలిద్దరిలో ఎవరో ఒకరు అందంగా లేకపోయినా సరే, వివాహం జరిగిన తరువాత అన్యోన్యంగా సంతోషంగా జీవిస్తున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. అందమైన భార్య ఉండి కూడా తక్కువ ఆకర్షణగల స్త్రీతో అక్రమ సంబంధం కలిగి ఉన్న పురుషులు కూడా సమాజంలో ఉన్నారనేది మనకు తెలిసిన విషయమే!

ఈ వాస్తవాలను జాగ్రత్తగా పరిశీలిస్తే, దాంపత్య జీవితంలో అందానికి ప్రాధాన్యత లేదని స్పష్టమౌతుంది. ఈ విషయానికి సంబంధించి అతి ముఖ్యమైన విషయం ముహమ్మద్(స)వారు చెప్పారు. ఆ హదీస్‌ను కొంత చర్చ జరిగిన తరువాత తెలియ జేస్తాము, ఇన్షా అల్లాహ్!

మా పాఠకులకు బిలాల్(రజి) గురించి బాగా తెలుసు. ఆయన అబిసీనియా, ఇప్పటి ఇథియోపియా (ఆఫ్రికా)కు చెందినవారు. నల్లగా ఉంటారు. ఆయన ఇస్లామ్ స్వీకరించక పూర్వం మక్కాలోని ఒక వ్యక్తికి బానిస. బిలాల్(రజి) వారు ఇస్లామ్ స్వీకరించిన తరువాత, ఆ ధర్మాన్ని వదిలేయమని ఆయనను జంతువును కూడా హింసించనంత స్థాయిలో హింసించాడు అతని యజమాని. అయితే ముహమ్మద్(స)వారి ఆదేశంతో అబూబక్ర్ సిద్దీఖ్ (రజి)వారు ఆయనను బానిసత్వం నుండి విడిపించారు.

మక్కాలో హింసలు పెరిగిపోవడంతో అందరూ మదీనాకు వలస వెళ్లిపోయారు. ఆ విధంగా మదీనా నగరానికి వలస వచ్చిన వారిలో వివాహం జరగని వ్యక్తి బిలాల్(రజి). బిలాల్(రజి) వారికి వివాహం చేసుకోవాలని ఉంది. ఆయన తన కోరికను వెలిబుచ్చడానికే సిగ్గు పడ్డారు. కాని ఆశ్చర్యపోవడం ఆయన వంతు అయింది. అతని కోరిక తెలిశాక, కేవలం ఏ ఒక్క కుటుంబం మాత్రమో కాకుండా, ముహాజిరీన్‌లు, అన్సారులు తమ కూతురునిచ్చి వివాహం చేయడానికి ముందుకొచ్చారు. అతనితో సంబంధమేర్పరచుకోవడం తమకు గర్వకారణంగా భావించారు.

**ప్రతి ఒక్కరూ సిద్ధమయ్యారంటే ఎవరీ అదృష్టవంతుడు?**

ఇతనేమైనా ఐశ్వర్యవంతుడా? కాదు.

ఉన్నత తెగకు చెందిన శక్తిశీలురలోని వాడా? కాదు.

గొప్ప ధృడమైన శరీరం ఉన్న సౌందర్యవంతుడా? కాదు.

కేవలం పొడుగ్గా, సన్నగా ఉండి అబూబకర్(రజి)వారి ద్వారా బానిస విమోచన కలిగిన ఓ స్వేచ్ఛా జీవి అంతే! కాని **అతని హృదయం మాత్రం బంగారం.** ముస్లిమ్ సమాజపు తొలి ము'అజ్జిన్. ఆయన నోటినుండి విశ్వాస పరిమళాన్ని మోసుకొస్తూ మధురమైన అజాన్ వినబడేది మదీనా ప్రజలకు. కాబా మస్‌జిద్‌పై నిలచుని అజాన్ ఇచ్చిన తొలి విశ్వాసి ఈయన. ముహమ్మద్(స)వారి మరణానంతరం, సిరియాలో ఈయన పలికిన అజాన్ విని ఉమర్(రజి)వారి వంటి ఖలీఫా పసిపిల్లాడిలా రోదించారు అంటే, **ఇస్లామ్ ఓ బానిసను ఎంత గొప్ప స్థాయికి తీసుకెళ్ళింది!**

ముహమ్మద్(స)వారి మరణం తరువాత బిలాల్(రజి) సిరియాలో స్థిరపడ్డారు. సిరియాలో ఉన్నప్పుడు బిలాల్(రజి) రెండవ వివాహం చేసుకోవలసి వచ్చింది. ఓ అరబ్ మహిళను వివాహం చేసుకోవడానికి అడిగారు. తను నీగ్రోనని, ఒకప్పుడు బానిసనని, బానిస కుమారుడనని, ఏ ఐశ్వర్యం లేనివాడినని ఆమె కుటుంబానికి తెలియజేశారు. ఆయన కోరికను వెంటనే ఆమోదించి ఆయన కోరిన అమ్మాయినిచ్చి వివాహం జరిపారు. అంతేకాకుండా, బిలాల్(రజి) సోదరులలో ఒకరు కూడా ఓ అరబ్బు మహిళను చేసుకో దలిచారు. ఆ కుటుంబం నుండి వచ్చిన సమాధాన మేమిటంటే, "బిలాల్(రజి) వచ్చి నీవు నిజంగా అతని సోదరుడవని ధృవీకరిస్తే, మేము నీకు మా అమ్మాయి నిచ్చి వివాహం జరుపుతాము". కాబట్టి వారి దగ్గరకెళ్ళి బిలాల్(రజి) ఇలా చెప్పారు, "గౌరవనీయులారా! నేను బిలాల్‌ని. రబా కుమారున్ని. ఇతడు నా

సోదరుడు. **ఇతడు ధర్మ పరాయణుడు.** మీకు ఇతను నచ్చితే, మీ అమ్మాయినిచ్చి వివాహం చేయగలరు లేక ఇతని విన్నపాన్ని మీరు తిరస్కరించవచ్చు". **"బిలాల్! నీ సోదరుడైన వ్యక్తికి మా అమ్మాయినిచ్చి వివాహం చేయడం మాకు ఎంతో గౌరవం!"**. (విశ్వాసులకే నిజమైన గౌరవం!)

ఆయన ధర్మపరాయణత మరియు మచ్చలేని నిజాయితీ ఎందరి హృదయాలలోనో గొప్ప స్థానాన్ని పొందింది. అయినప్పటికీ ఎల్లప్పుడూ ఆయన చాలా అణుకువగా ఉండేవారు. ఎవరైనా ఆయనని పొగిడితే, తాను ఒక నీగ్రోనని ఒకప్పుడు బానిసనని చెప్పుకునేవారు.

**జాతి, తెగకు, హోదాలకు విలువిచ్చే ఆనాటి అరబ్బు సమాజంలో, అందం, ఐశ్వర్యం లేని బిలాల్(రజి)వారిని అల్లుడిగా చేసుకోవడానికి పోటీపడ్డారంటే ఆచరణ ద్వారా మానవత్వానికి, ధర్మ పరాయణతకు ఇస్లామ్ ఎంత విలువిచ్చిందో చూడండి.**

బిలాల్(రజి)వారి విశ్వాసం ఎంత గొప్పదో తెలుసుకోవడానికి, సెప్టెంబర్, 2010 శాంతిబాట సంచికలో చదవండి.

విశ్వసించిన వ్యక్తి యొక్క నడవడిక ఇతరుల కంటే భిన్నంగా ఉంటుంది. చెడుకు దూరంగా ఉంటాడు. అబద్ధం ఆడడు. పొరుగువారికి అతని వలన ప్రశాంతత కలుగుతుంది. ధర్మంగా వ్యాపారం చేస్తాడు. మోసం చేయడు. నిజాయితీపరుడిగా జీవిస్తాడు. పేదలకు సాయం చేస్తాడు. కష్టపడి పనిచేస్తాడు. ఎవరి ముందూ చేయిచాచడు. అల్లాహ్ పట్ల అచంచలమైన విశ్వాసాన్ని మరియు ముహమ్మద్(స)వారిపై అత్యంత ప్రేమను కలిగి ఉంటాడు. **భార్యను ప్రేమించడమే కాకుండా గౌరవిస్తాడు. జీవితభాగస్వామి (Life Partner) కావడానికి ఇటువంటి వ్యక్తే మేలైనవాడు.**

**కాబట్టి వరుడి ఎంపిక విషయంలో ధర్మపరాయణతకే ప్రాధాన్యతనిస్తే ఆ వివాహం ఇన్షాఅల్లాహ్ విజయవంతం అవుతుంది.** దీనికి భిన్నంగా ఉండే మరొక సంఘటనను ఉదాహరణగా ఇక్కడ తెలియజేస్తున్నాము.

*ఒక ముష్రిక్ యువకుడు వివాహ ప్రతిపాదన తెచ్చినప్పుడు*

## ఏ విశ్వాసురాలైనా ఏమి చేయాలి?

ఈ సంఘటనలో భర్తను కోల్పోయిన ఓ విశ్వాస స్త్రీని, ఒక ముష్రిక్ యువకుడు వివాహం చేసుకోదలచి, తన ప్రపోజల్ని ఆమె ముందు ఉంచారు. ఆ యువకుడిని చేసుకోవడానికి ఎంతోమంది స్త్రీలు అప్పటికే సిద్ధంగా ఉన్నారు, ఎందుకంటే అతడు అందంగా మరియు ఆకర్షణీయంగా ఉంటాడు, బలిష్ఠుడు మరియు ఐశ్వర్యవంతుడు. అతని వివాహ ప్రతిపాదన ఒక గొప్ప మలుపు తిరిగింది. ఆ విషయాలు :

ముస్లిమ్ మహిళలలో ఎందరో ఉత్తమ మహిళల గురించి ఇదివరకు చాలాసార్లు చెప్పుకున్నాం. వారిలో ఒకరైన ఉమ్మె సులైమ్ బిన్తె మిల్హాన్ గురించి ఇప్పుడు చెప్పుకోవాలి. ఈమె ఒక అన్సార్ మహిళ. ఈమెకు మాలిక్ బిన్ నజర్తో వివాహం జరిగింది మరియు అతని ద్వారా ఆమెకు ఒక కుమారుడు జన్మించాడు. ఆ అబ్బాయి పేరు అనస్. ఆమె ఇస్లామ్ స్వీకరించాక, భర్త ఆమె పట్ల ఆగ్రహించి, ఆమెను వదిలేశాడు. కాని ఇస్లామ్ను ఆమె వదలలేదు. కొంతకాలానికి ఆమె భర్త మరణించాడని తెలుసుకున్నారామె.

అప్పటికి ఆమె యవ్వనంలోనే ఉన్నారు. ఆమె అల్లాహ్ కోసం సాఫల్య దిశగా అన్నింటిని భరిస్తూ, కుమారుడిని శ్రద్ధగా పెంచారు. ఆమె తన కుమారుడిని ప్రవక్త(స)వద్దకు తీసుకెళ్ళారు, ప్రవక్త(స)వారికి సేవ చేయడానికి (మరియు ఆయన నుండి జ్ఞానాన్ని పొందడానికి). ఈ అబ్బాయే అనస్ బిన్ మాలిక్(రజి). తరువాయి కాలంలో ఈయన ద్వారా చాలా హదీస్లు గ్రంథస్థం చేయబడ్డాయి.

మదీనాలో మంచి యువకులలో, బాగా బలమైన, ఆకర్షణీయమైన, ఐశ్వర్యవంతుడైన ఓ యువకుడు ఆమెను వివాహం చేసుకోదలచి అడిగాడు. అతనే అబూ తల్హా. మదీనాలోని యువతులు అతనిని వివాహం చేసుకోవడానికి ఇష్టపడ్డారు. అతను ఏమి అనుకున్నాడంటే ఉమ్మె సులైమ్(రజి)వారు తన ప్రతిపాదనను వినగానే సంతోషంతో వెంటనే అంగీకరించేస్తారని.

కాని అతనికి ఆశ్చర్యాన్ని కలిగిస్తూ ఆమె అన్నారు, "ఓ అబూతల్హా! నీకు తెలియదా నీవు ఆరాధించే నీ దేవుడు కేవలం ఓ చెట్టు, అది నేలలో పెరుగుతుంది మరియు చెక్కబడుతుంది ఓ ఆకారంలోకి ఫలానా బనీవారి బానిస చేత." అతడు అన్నాడు, "కావచ్చు."

ఆమె అన్నారు, "నేలలో పెరిగి ఫలానా బనీవారి బానిసచే చెక్కబడిన ఓ చెక్క ముక్కకి స్వయంగా సజ్దా చేయడానికి నీకు సిగ్గుగా అనిపించడం లేదా?" అబూ తల్హా మొండి వ్యక్తి. ఎక్కువ మహర్ (కన్యాశుల్కం) మరియు సౌకర్యవంతమైన, ఆడంబరమైన జీవితాన్ని ఇస్తానని సూచించారు. కాని ఆమె తన దృక్పథాన్ని ధృడంగా మరియు నిర్మొహమాటంగా అతనికి చెప్పారు :

**"ఓ అబూ తల్హా! నీ వంటి వ్యక్తి విముఖుడు కాబడలేడు, కాని నీవు అవిశ్వాసివి. మరియు నేను ఒక ముస్లిమ్ మహిళను. నిన్ను వివాహం చేసుకోవడానికి నాకు అనుమతి లేదు. కాని నీవు ఇస్లామ్ స్వీకరించి నట్లయితే అదే నా మహర్ మరియు అంతకంటే ఎక్కువ నేను నిన్నేమీ అడగను."**

('మహర్' అంటే ధనరూపంలోగాని, వస్తురూపంలోగాని, చేసుకోబోయే స్త్రీకి ఇవ్వవలసిన కన్యాశుల్కం. మహర్ ఎంత ఉండాలనేది స్త్రీయొక్క ఇష్టం. ఈ విషయాలు విపులంగా వేరే సందర్భంలో చర్చిద్దాము, ఇన్షా అల్లాహ్!)

అబూ తల్హా మాత్రం పట్టు వదలలేదు. తరువాయి రోజు మరలా వచ్చాడు, పెద్ద మొత్తంలో మహర్ మరియు గొప్ప బహుమతిని ఇస్తానని చెప్పాడు. ఆమెను ప్రలోభపెట్టడానికి ఎంతో ప్రయత్నించారు. కాని ఆమె

తన మాటపై స్థిరంగా ఉన్నారు మరియు **ఆమె పట్టుదల మరియు మానసిక పరిపక్వత, అతని కన్నులలో ఆమె సౌందర్యాన్ని మరింత పెంచాయి.**

ఆమె అతనితో అన్నారు, "ఓ అబూతల్హా! నీకు తెలుసా నీవు ఆరాధించే నీ దేవుడు ఫలానా వారి ఒక వడ్రంగిచే చెక్కబడతాడని? **నీవు దానికి నిప్పుపెడితే, అది కాలిపోతుంది.**"

ఆమె మాటలు అబూతల్హాకి షాక్‌లా తగిలాయి. మరియు అతడు తనలో తాను అనుకున్నాడు, "దేవుడు కాలిపోతాడా?". ఆ ఆలోచనలోనే ఆయనకు అల్లాహుతాలా హిదాయత్ ఇచ్చినట్లున్నారు. అతడు ప్రకటించాడు **"అష్‌హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహ్ వ అష్‌హదు అన్న ముహమ్మదుర్ రసూలుల్లాహ్"**.

అప్పుడు ఉమ్మె సులైమ్(రజి) తన కుమారుడు అనస్‌తో సంతోషంగా చెప్పారు, **"ఓ అనస్! నన్ను అబూతల్హాకిచ్చి వివాహం జరుపు."**

అనస్(రజి) సాక్షులను రప్పించి, వివాహాన్ని జరిపించారు.

అబూతల్హా(రజి) చాలా సంతోషించారు. తన ఆస్తినంతా ఆమె స్వాధీనంలోనే ఉంచాలని ఆయన నిర్ణయించు కున్నారు. కాని ఆమెది నిస్వార్థపూరితమైన, ఆత్మవిశ్వాసంగల విశ్వాసురాలైన మహిళ కుండే నడవడిక. ఆమె అతనితో అన్నారు, **"ఓ అబూతల్హా! నేను నిన్ను వివాహం చేసుకున్నది అల్లాహ్ కోసం, మరియు నేను ఇంకేమీ మహర్ తీసుకోను."**

ఆమెకు ఓ విలువైన భర్తను ఇవ్వడమే కాకుండా ఆమె ద్వారా ఓ వ్యక్తిని అల్లాహ్ ఇస్లామ్ స్వీకరింప జేసేలా చేశారు. ఆమె భాగ్యశాలి. వీరిద్దరి ఉత్తమ జీవనం గురించి ఇన్షా అల్లాహ్ "తిరిగి గూటికి" శీర్షికలో చెప్పుకుందాం!

అబూతల్హా(రజి)వారి ఇస్లామ్ స్వీకరణను కేవలం ఉమ్మె సులైమ్(రజి)వారి **వివాహంతో ముడిపెట్టడానికి లేదు.** ఇక్కడ నేపథ్యమే వివాహం. కాని ఉమ్మె సులైమ్(రజి)వారి ఉత్తమ నడవడిక మరియు వివేకం **ఆయనను ఆలోచింప జేసింది.** కేవలం వివాహం కోసమే విశ్వసించి ఉంటే తరువాయి కాలంలో ఆయన విశ్వాసం బలహీన పడిపోయేది. కాని ఇస్లామీయ చరిత్రలో ఆయన పేరు నిలిచిపోయేలా అమోఘమైన విశ్వాసంతో ప్రవక్త(స)వారితో అల్లాహ్ మార్గంలో పనిచేశారాయన. కాబట్టి,

**"నికృష్టులైన స్త్రీలు నికృష్టులైన పురుషులకు మరియు నికృష్టులైన పురుషులు నికృష్టులైన స్త్రీలకు తగినవారు మరియు నిర్మల స్త్రీలు నిర్మల పురుషులకు మరియు నిర్మల పురుషులు నిర్మల స్త్రీలకు తగినవారు ....."** (ఖుర్‌ఆన్ 24:26)

మరో విశ్వాసుల జంట గురించి కూడా ఇక్కడ ప్రస్తావించాలి. వారు జైద్ బిన్ హారిసా(రజి) మరియు ఉమ్మె అయ్‌మన్(రజి). ఉమ్మె అయ్‌మన్(రజి)వారు అబిసీనియా(ఆఫ్రికా)కు చెందినవారు. నల్లగా ఉండి, బాహ్య సౌందర్య ఆకర్షణ లేని వ్యక్తి ఆమె.

ఆమె ప్రవక్త(స)వారి తల్లి దండ్రులకు సేవకురాలిగా ఉండేవారు. ప్రవక్త(స) వారి తల్లిదండ్రులు మరణించాక ప్రవక్త(స)వారిని ఆమె జాగ్రత్తగా చూసుకునేవారు. ఆమెను ముహమ్మద్(స)వారు 'అమ్మా' అని సంబోధించి పిలిచేవారు. జైద్ బిన్ హారిసా(రజి)వారు బానిసగా ముహమ్మద్(స)వారిని చేరారు. కాని ముహమ్మద్(స)వారు ఆ బాలుడిని బానిసత్వం నుండి విముక్తిడిని చేసి తన దత్తపుత్రుడిగా ప్రకటించారు.

జైద్ బిన్ హారిసా(రజి)వారికి మరియు ఉమ్మె అయ్‌మన్(రజి)వారికి మధ్య వయస్సులో చాలా వ్యత్యాసం ఉంది. అయినా సరే ఆమెను జైద్(రజి)వారు వివాహం చేసుకున్నారు. వీరి కాపురం కూడా చాలా అన్యోన్యంగా సాగింది.

జైద్ బిన్ హారిసా(రజి)వారికి ముహమ్మద్(స)వారు తన దగ్గరి బంధువైన జైనబ్(రజి)వారి నిచ్చి వివాహం జరిపించారు. జైనబ్(రజి)వారు అరబ్ ఉన్నత వంశానికి చెందిన స్త్రీ. జైద్(రజి)వారు స్వేచ్ఛ నొసంగబడిన బానిస. అయితే ఈ వివాహం విజయవంతం కాలేదు. వీరి మధ్య కలహాలు జరుగుతుండేవి. చివరకు జైనబ్(రజి)వారికి విడాకులిచ్చేశారు.

ఆయన తన తొలి భార్యయైన ఉమ్మె అయ్‌మన్(రజి)వారి తోనే అన్యోన్యంగా కాపురం చేయగలిగారు. (పేజీ 17 చూడండి)

జైనబ్(రజి)వారు అందం విషయంలోనే కాదు, మరికొన్ని విషయాలలోనూ ఉమ్మె అయ్‌మన్(రజి)వారి కంటే చాలా ఎక్కువ స్థాయిలో ఉన్నారు. అయినప్పటికీ అందం ఆకర్షణలు కాపురాన్ని అన్యోన్యంగా కొనసాగించడంలో ఏ విధంగానూ ఉపయోగపడలేక పోయాయి. ఈ సందర్భంగా ఇక్కడ అతి ముఖ్యమైన ఓ హదీస్‌లోని చివరి భాగం చెప్పుకుందాం.

**" ..... కాబట్టి మీలో ఒకరు స్త్రీని చూసినప్పుడు అతడు (ఆమె)తో ఆకర్షించబడితే, అతడు తన భార్య దగ్గరికి వెళ్ళాలి. ఎందుకంటే వాస్తవానికి ఆమెతో (అంతే అతని భార్యతో) ఉన్నటువంటిదే ఆమెతో (అంటే ఆకర్షించిన ఆ స్త్రీతో) ఉంది."**

(జాబిర్(రజి)వారి ఉల్లేఖనం. తిర్మిజీ, సహీహ్, 1158, 10వ పుస్తకం అబ్‌వాబుర్ రజా'ఇ, సంపుటి 2)

స్త్రీ, పురుషుల మధ్య ఆకర్షణ అనేది సహజం. **ఆ ఆకర్షణను ఆయుధంగా వాడుకుంటాడు షైతాన్.** అందువల్లనే ఈ ఆకర్షణ అనేది మనకు ఒక పరీక్ష అని అర్థం చేసుకోవాలి. ఒక పురుషుడు ఏ స్త్రీనైనా చూసి ఆకర్షితుడైతే వెంటనే అతనిని తన భార్య దగ్గరికి వెళ్ళమన్నారు ప్రవక్త(స)వారు. అతడు తన భార్యతో అవసరం తీర్చుకుంటే, అతని మనస్సుపై ఆ స్త్రీ వలన కలిగిన ఆకర్షణ ప్రభావం చూపలేదు, ఇన్షా అల్లాహ్. దీనిలోని సైకాలజీ అర్థం చేసుకోవాలి. ఆ విధంగా భర్త వచ్చి పిలిచినప్పుడు భార్య ఎంత ముఖ్యమైన పనిలో ఉన్నా సరే ఆ పని ఆపి భర్తతో కలవాలి. ఈ విషయాలన్నీ ప్రామాణిక హదీస్‌ల ద్వారా ముందు ముందు విపులంగా తెలియజేస్తాము, ఇన్షా అల్లాహ్!

**పై విషయాల ద్వారా స్పష్టమైనది ఏమిటంటే, అందంగా ఆకర్షణీయంగా ఉండే స్త్రీతో ఏమి ఉంటుందో, తన భార్యతోనూ అదే ఉంటుందని ప్రతీ భర్త తెలుసుకోవాలని.**

**ఈ విషయం యువతకు అర్థమయితే వారి జీవితాలు సంతోషమయ మౌతాయి.**

అందం, ఆకర్షణ అనేది ఒక మాయ. ఎండమావిలో నీరు లేకపోయినా, అందులో నీరు ఉన్నట్లు మనకు ఎలా భ్రమ కలుగుతుందో, అదే విధంగా అందం, ఆకర్షణలోనే సుఖం ఉన్నట్లు భ్రమ కలుగుతుంది.

అల్లాహ్ అనుగ్రహంతో ఈ భ్రమను విశ్వాసులు చేధించగలుగుతారు.

ఇప్పటి వరకూ తెలిసిన విషయాలను బట్టి వరుడి ఎంపిక గాని, వధువు ఎంపికగాని వారి రంగులు, అందాలు, ఐశ్వర్యాలు, వంశాలు మొదలైన ఏ బాహ్య విషయంపైనా ఆధారపడకుండా, మనస్సుకు సంబంధించిన విశ్వాసం పైననే ఆధారపడి ఉండాలి.

అల్లాహ్ చెబితే చాలు, దానిని నిస్సందేహంగా విశ్వాసి ఆచరిస్తాడు. ఆ విధంగా అతడు అల్లాహ్ తన కోసం ఏర్పాటు చేసిన సుఖాన్ని అనుభవించ గలుగుతాడు.

ఈ సందర్భంగా ముహమ్మద్(స)వారి బోధన ఒకటి ఇక్కడ ప్రస్తావించడం సముచితంగా ఉంటుంది.

"అబూహురైరా(రజి) ఉల్లేఖనం :

**ముహమ్మద్(స) ఇలా ప్రబోధించారు : స్త్రీని నాలుగు (విషయాల)పై పెళ్ళి చేసుకుంటారు. ఆమె ఐశ్వర్యం, వంశావళి, అందచందాలు మరియు ఆమె ధర్మం. మీరు ధార్మికురాలైన స్త్రీనే ఎన్నుకోండి (లేకపోతే) మీరు నష్టపోయిన వారవుతారు.**

(సహీహ్ బుఖారీ హదీస్ నెం. 5090, సంపుటి 7, 67వ పుస్తకం: వివాహం, 16వ అధ్యాయం)

ఇదే హదీస్‌ను, సునన్ ఇబ్నెమాజా లో 1858వ హదీస్‌గా, సహీహ్‌గా వాల్యూమ్ 3లో చూడవచ్చు. అయితే ఈ హదీస్‌లో 'మీరు ధార్మికురాలైన స్త్రీనే ఎన్నుకోండి' తరువాత ఒక అరబీ నానుడి ఉంది. దాని భావం **'మీకు మేలు కలుగుతుంది'**. అంటే ధార్మికురాలైన స్త్రీని వివాహం చేసుకుంటే మేలు కలుగుతుంది (లేదా) అలాంటి స్త్రీని వివాహం చేసుకొనకపోతే నష్టపోవడం జరుగుతుందని తెలుస్తుంది.

పాఠకులకు వధువు లేదా వరుని ఎంపిక గురించి ఇస్లామీయ సూచనలు స్పష్టంగా అర్థమై ఉంటాయని భావిస్తున్నాము.

**(ఇస్లామీయ వివాహ వ్యవస్థకు సంబంధించి మరెన్నో ఆసక్తికరమైన అంశాలు వచ్చే సంచికలో, ఇన్షా అల్లాహ్! ...)**

(12వ పేజీ తరువాయి భాగం)

## ఎడారిలో నీడనిచ్చే చెట్టును అధర్మంగా నరికివేయడం

అబ్దుల్లా బిన్ హుబ్షీ ఉల్లేఖనం. అల్లాహ్ యొక్క సందేశహరులు (స) చెప్పారు : ఎవరైతే ఒక చెట్టును నరుకుతారో, **అల్లాహ్ అతని తలను నరకాగ్నిలో ఉంచుతాడు** (అబూదావూద్, హసన్, 5239, పుస్తకం 40, అధ్యా. 158,159, సంపుటి 5)

అబూదావూద్(ర)వారు అడగబడ్డారు ఈ హదీస్ అర్థం గురించి మరియు ఆయన సమాధాన మిచ్చారు : ఇది సంక్షిప్తంగా ఉన్న హదీస్, దీని అర్థం : "ఎవరైతే ఎడారిలో ఉండే లోట్ వృక్షాన్ని దాని క్రింద బాటసారులు మరియు జంతువులు నీడను పొందుతాయో (అటువంటి వృక్షాన్ని) నరకుతారో పర్పస్ లేకుండా లేక అధర్మంగా, అల్లాహ్ అతని తలను నరకాగ్నిలో ఉంచుతాడు.

ఇటువంటిదే గాని, దీనికి భిన్నమైన మరొక హదీస్ ఉంది. అది :

అబూహురైరా(రజి)వారి ఉల్లేఖనం. రసూలుల్లాహ్(స)వారు చెప్పారు : **ఎన్నడూ ఏ మంచిపని చేయని ఓ వ్యక్తి** ఓ ముళ్ళ కొమ్మను (ప్రజలు నడిచే) మార్గం నుండి తొలగించాడు. అది ఒక చెట్టు కొమ్మ కావచ్చు, అతడు నరికి ప్రక్కన విసిరి ఉండవచ్చు. లేక అది మార్గంపై ఉంది మరియు అతడు దానిని తొలగించాడు. అల్లాహ్ మెచ్చుకున్నాడు అతనిని మరియు ప్రవేశింపజేశాడు అతనిని స్వర్గంలో". (అబూదావూద్, సహీహ్, 5245, పుస్తకం 40, అధ్యా. 159,160, సంపుటి 5)

పై రెండు హదీస్‌లలో ఒకదానిలో తోటి ప్రజలకు హాని కలుగకుండా ఒక వ్యక్తి ప్రజలు నడిచే మార్గం నుండి చెట్టు కొమ్మను తొలగిస్తే అతనికి స్వర్గం లభించింది. (ఇతడు విశ్వాసి అని గమనించాలి)

రెండవ హదీస్‌లో చెట్టును నరికితే నరకం లభించింది. ఇక్కడ నరకడం వలన ప్రజలకు ప్రయోజనం కలిగించే దానిని తొలగించడం జరిగింది.

అంటే తోటివారికి హానికరమైన దానిని తొలగించాలి. మేలు చేసే దానిని తొలగించకూడదు. ఎన్నడూ ఏ మంచి పని చేయని వ్యక్తి కేవలం ఓ చిన్న కార్యం ద్వారా స్వర్గం సంపాదించుకో గలిగాడు అంటే మంచి లక్షణాల విలువ ఎంత స్థాయిలో ఉందో మనం అర్థం చేసుకోవాలి.

ఒక వ్యక్తి కుండే మంచి లక్షణాలు ఇతరులను అతని వైపు ఆకర్షింప జేస్తాయి. అంతేకాకుండా ఆ వ్యక్తిపై గౌరవాన్ని కలుగజేస్తాయి. మంచి లక్షణాలను కలిగిఉంటే, ప్రతీ ముస్లిమ్ ఉత్తమమైన రీతిలో దావా చేస్తున్నట్లు. మంచి లక్షణాలు లేకుండా, డబ్బు కోసం పనిచేసేవాని ప్రచారం వలన సమాజానికి కీడేగాని మేలు జరుగదు.

**(మరికొన్ని ఉత్తమ లక్షణాల గురించి వచ్చే సంచికలో, ఇన్షా అల్లాహ్! ...)**

# మస్‌జిద్‌లు విజ్ఞాన కేంద్రాలు

సందేహం లేకుండా సన్మార్గంలో మనం నడవడానికి మనకున్న ఆధారాలు :

- **ఖుర్‌ఆన్**
- **సున్నత్**
- **సన్మార్గం పొందిన ఖలీఫాలైన అబూబక్ర్ సిద్దీఖ్(రజి), ఉమర్ బిన్ ఖత్తాబ్(రజి), ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్(రజి) మరియు అలీ బిన్ అబీ తాలిబ్(రజి) వారి విధానాలు**

సున్నత్ గురించి హదీస్ గ్రంథాల నుండి తెలుసుకోవచ్చు.

కనీసం క్రింది 6 హదీస్ గ్రంథాలైనా ప్రతీ మస్‌జిద్‌లో సమకూర్చు కోగలిగితే బాగుంటుంది.

**1. సహీహ్ బుఖారీ** (9 సంపుటాలు), **2. సహీహ్ ముస్లిమ్** (7 సంపుటాలు), **3. అబూదావూద్** (5 సంపుటాలు), **4. తిర్మిజీ** (6 సంపుటాలు), **5. నసాయీ** (6 సంపుటాలు), **6. ఇబ్నెమాజా** (5 సంపుటాలు) [*మొత్తం 38 సంపుటాలు*]

పూరిపాకలో ఉన్న మస్‌జిద్ అయినప్పటికీ ఖుర్‌ఆన్ మరియు తఫ్సీర్ గ్రంథాలు మరియు హదీస్ గ్రంథాలను కలిగి ఉంటే, **అది 10 కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన మస్‌జిద్ కంటే ఎంతో విలువైనదే అవుతుంది.**

ముహమ్మద్(స)వారి కాలం నుండి ఎన్నో శతాబ్దాల పాటు విజ్ఞాన కేంద్రాలుగా విలసిల్లిన మస్‌జిద్‌లు నేడు ఏ స్థాయిలో ఉన్నాయి?

ఇలా ఉండటానికి కారకులు ఎవరు?

ఖరీదైన ఫ్లోరింగ్‌లతో, ఏ.సి. మెషీన్లతో, ఖరీదైన విద్యుత్ దీపాలతో అలరారే మస్‌జిద్‌లలోకి అడుగుపెట్టేవారు అక్కడ హదీస్ గ్రంథాలను, తఫ్సీర్ గ్రంథాలను, ఇస్లామీయ చరిత్రను చదువుకోగలిగే అవకాశం ఉందా? **మస్‌జిద్‌లు విజ్ఞాన కేంద్రాలు అయిపోతే,** ప్రజలు వాటి ద్వారా జ్ఞానం సంపాదించుకుంటే, కొందరు స్వార్థపరుల ఆటలు సాగవు. జ్ఞానం పొందిన ప్రజలు నిలదీసి అడగగలుగుతారు. అందుకనే మస్‌జిద్‌లను కేవలం సలాత్ చేసుకునే ప్రదేశాలుగా మార్చేశారు.

ఖుర్‌ఆన్ మరియు ముహమ్మద్(స)వారి బోధనలకు వ్యతిరేకంగా ఉండే ఏ వ్యక్తి మాటలనైనా తిప్పికొట్టాలి, ఆ వ్యక్తి మీ దృష్టిలో ఎంతో గొప్ప విద్వాంసుడు అయినప్పటికీ. ఏ విద్వాంసుడైనా అతడు విశ్వాసం మరియు తఖ్వా కలిగి ఉంటే, అతడు తప్పు చేయవచ్చేమో గాని, **తప్పు చేయమని ప్రోత్సహించలేడు.** సత్యాన్ని ప్రోత్సహించక పోయినా, ఇన్షా అల్లాహ్ **సత్యాన్ని ఖండించడు.**

సంస్కారం అనేది చదువుతో పాటు వస్తుందని ప్రజలలో ఒక నమ్మకం ఉంది. అంటే స్కూలులో చదువుకోని వారికి సంస్కారం ఉండదని వారి అభిప్రాయం కాదు. చదువుకోని వారిలో గొప్ప సంస్కారం కలవారు ఎందరో ఉన్నారు. అయితే చదువుకుంటే సంస్కారం తప్పక నేర్చు కుంటారనే కనీస నమ్మకం ప్రజలలో ఉంది.

ఇల్మ్ (జ్ఞానం) అనేది అల్లాహ్‌యే ఇస్తారు. ఆలిమ్ కోర్స్ చదివిన వారికి మాత్రమే ఇల్మ్ ఉంటుందని అనుకోవడం కూడా వట్టి భ్రమ మాత్రమే! అల్లాహ్ తాను మేలు చేయగోరువానికి జ్ఞానాన్ని ఇస్తాడు.

తఫ్సీర్ ఇబ్నె కసీర్, మారిఫుల్ ఖుర్‌ఆన్ మొదలైన తఫ్సీర్ గ్రంథాలు మీ మస్‌జిద్‌లలో ఏర్పాటు చేసుకోండి. వీటి ఇంగ్లీష్ మరియు ఉర్దూ అనువాదాలు లభ్యమౌతున్నాయి. మీలో ఈ రెండు భాషలలో ఏదైనా ఓ భాష వచ్చినవారు చదువుతూ ఉంటే, చుట్టూ కూర్చుని మిగిలిన వారు ఓ అరగంట లేక గంటపాటు మస్‌జిద్‌లో వినండి.

**ఇబ్నె కసీర్‌గారు ప్రముఖ విద్వాంసులు** అనే విషయం దాదాపు అందరికీ తెలిసిన విషయమే! కాబట్టి మీ దగ్గర ఏ విద్వాంసుడూ లేకపోయినా సరే, విద్వాంసులు వ్రాసిన తఫ్సీర్ గ్రంథాలు చదువుతుంటే మీకు ఖుర్‌ఆన్ గ్రంథంపై మంచి అవగాహన ఏర్పడుతుంది.

**ఖుర్‌ఆన్ సర్వమానవాళి కోసం అవతరించబడింది.**

**ఇది కేవలం విద్వాంసుల కోసం కాదు.**

ఎంత గొప్ప మదరసాలో చదివినా సరే, విశ్వాసం కలిగి ఉండి, గ్రంథాలను నిత్యం అధ్యయనం చేస్తున్న వ్యక్తే **విద్వాంసుడు కాగలడు.**

ఎక్కడి నుండో ఎవరో విద్వాంసుడు రావాలని ఎదురు చూడకండి. **హదీస్ గ్రంథాలు, తఫ్సీర్ గ్రంథాలు వ్రాసినది కూడా విద్వాంసులేనని మరచిపోకండి.** వాటిని సమకూర్చుకుని మస్‌జిద్‌లకు మరింత శోభ చేకూర్చమని హృదయపూర్వకంగా మనవి చేసుకుంటున్నాము.

ఎవరినో ఎక్కడినుండో పిలిచి ప్రసంగాలిప్పించడానికి పెట్టే ఖర్చుతో ఎన్నో ముఖ్యమైన ధార్మిక గ్రంథాలను మస్‌జిద్‌లలో ఏర్పాటు చేసుకోవచ్చు.

మస్‌జిద్ ఇమామ్‌లకు మంచి జీతాలు ఏర్పాటు చేయాలి. అవినీతికి ఆస్కారం లేకుండా ఉండటానికి ఉమర్(రజి)వారు అధికారులకు మంచి జీతాలు ఏర్పాటు చేశారు. మస్‌జిద్‌లను విజ్ఞాన కేంద్రాలుగా మార్చే బాధ్యతను ఇమామ్‌లకు అప్పగించాలి. ఆయా మస్‌జిద్‌ల పరిధిలో ఉన్న పరిస్థితులకు తగిన విధంగా ఖుత్బాలు ఇచ్చేటట్లు ఇమామ్‌లను సిద్ధం చేయాలి. **ఈ కృషిలో మీరంతా భాగస్వాములు కావాలి.** మస్‌జిద్ అంటే అల్లాహ్ గృహం. దానిని మన ఇంటి కంటే కూడా ఎక్కువ శుభ్రంగా ఉంచుదాం!

**అల్లాహ్ కోసం ప్రార్థన చేయడానికి మస్‌జిద్‌కు వచ్చే మన సోదరులు అందులో ప్రశాంతంగా ప్రార్థన చేసుకునే విధంగా వారికి సహకరిద్దాం!**

# పాఠకుల అభిప్రాయాలు

**అల్లాహ్ ఆదేశించినట్లు పేదవారికి జకాత్ అందడం శుభపరిణామం**

పేద ప్రజలకు సవ్యంగా జకాత్ అందితే, తద్వారా సమాజం నుండి పేదరికం పోతుందని ఖుర్ఆన్ మరియు ప్రామాణిక హదీస్‌ల ద్వారా రెండు సంవత్సరాలుగా ముఖ్య విషయాలు తెలియజేస్తున్నాము. కొందరైనా వాటివల్ల ప్రభావితం అవుతారనేది మా ఆశ. చెప్పగా చెప్పగా కొన్ని సంవత్సరాలకైనా, వాటిని ఆచరణలో పెడతారనే విశ్వాసం ఉంది. అయితే గత సంవత్సరమే మా పాఠకులలో కొందరు జకాత్‌ను పేదప్రజలకు మాత్రమే ఇచ్చారని తెలిసి చాలా సంతోషించాము. ఈ సంవత్సరం కనీసం 10 లక్షలకు పైగా జకాత్ సొమ్ము పేదలకు అంద వచ్చునేది మా అంచనా.

**"వసూలయ్యే జకాత్ సొమ్ము 15వేల కోట్ల రూపాయలా?"** అని చాలా మంది సోదరులు తమ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. వాస్తవానికి ఇది చాలా తక్కువ అని చెప్పాలి. జకాత్ సేకరణ మరియు పంపకాలపై సర్వే చేసిన నిపుణుల ప్రాథమిక అంచనా మాత్రమే ఇది. **నిజానికి మన దేశంలో సేకరించబడే జకాత్ 15వేల కోట్ల కంటే చాలా ఎక్కువే!**

ఇన్షా అల్లాహ్! ఇప్పటి నుండి అయినా సరే మనమంతా జకాత్‌కు సంబంధించి ఇస్లామ్ ఆదేశాలను ఆచరణలో పెడితే, ఎక్కడ సేకరించిన జకాత్‌ను ముందుగా అక్కడ పేదవారికే పంచగలిగితే, రాబోయే 10 సంవత్సరాలలో ముస్లిములలో పేదరికం ఉండదు. **ఇప్పటి నుండే ప్రతీ మస్జిద్ పరిధిలో ఉండే ముస్లిమ్ కుటుంబాల గురించి, వారి జీవనాధారాల గురించి ఓ డైరక్టరీ తయారు చేసి మస్జిద్‌లో భద్రపరచ డానికి మనమంతా అల్లాహ్ పేరుతో కృషి చేయాలి.**

జకాత్ గురించి సత్యాన్ని చెబితే ఎటువంటి సందేహానికి లోను కాకుండా స్వీకరించడం కంటే శుభపరిణామం మరేమి ఉంటుంది? అల్లాహ్‌పై విశ్వాసం ఉన్నవారు మాత్రమే కాకుండా, 'రాతియుగం' శీర్షిక చదివి ఓ నాస్తిక సోదరుడు కూడా దానిలో చెప్పిన అంశాలను ఒప్పుకున్నారని తెలిసింది. **అల్-హమ్‌దులిల్లాహ్!**

మసకబారుతున్న మదరసాల గురించి, వాటి పూర్వ వైభవాన్ని పునరుద్ధరించడంపై వ్రాసిన వ్యాసాలను ఎందరో అభినందించారు. ఈ ఆలోచన ఓ 20 సంవత్సరాల క్రితమే జరిగి ఉంటే ఇప్పటికి ముస్లిమ్ సమాజం పరిస్థితి చాలా బావుండేదని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా మించిపోయింది లేదు. ఇప్పటినుండి ప్రయత్నిద్దాం అల్లాహ్ పేరుతో. **సత్యం చెప్పేటప్పుడు, సహజంగా శత్రుత్వం కూడా పెరుగుతూ వస్తుంది.** అది ఎంతవరకూ పెరుగుతుందంటే, అసత్యాన్ని సత్యం తుద ముట్టించేంత వరకూ. ఇస్లామీయ చరిత్ర మనకు ఎన్నో విలువైన పాఠాలను నేర్పింది. ప్రారంభంలో ముహమ్మద్(స) వారిని వ్యతిరేకించిన వారు, తరువాతి కాలంలో ఆయన(స)ను ఎంతగానో ప్రేమించారు.

సూరహ్ అల్-మునాఫికూన్ లో అల్లాహుతాలా తెలియజేశారు, "... **గౌరవమనేది అల్లాహ్‌కు, ఆయన సందేశహరునికి మరియు విశ్వాసులకు మాత్రమే చెందినది** ..."అని. ఉమర్ బిన్ ఖత్తాబ్(రజి)వారు యుద్ధ భూమిలో నున్న సాద్ బిన్ అబీవఖ్ఖాస్(రజి)వారికి వ్రాసిన లేఖలో, "... **మీరు జయిస్తారు ఎందుకంటే మీ శత్రువు అవిశ్వాసి కాబట్టి.** ...".

**సత్యానికి కట్టుబడి ఉండే విశ్వాసులకే విజయం మరియు గౌరవం.**

శాంతిబాటలో వ్యాసాలు వ్రాసేవారు ఆలిమ్‌లేనా? అని 'శాంతిబాట' టీమ్‌ను ప్రశ్నిస్తున్నారు. పత్రికలో ఏదైనా వ్యాసం చదివాక అది సత్యమా లేక అసత్యమా అనేది ఖుర్ఆన్ మరియు హదీస్‌ల ద్వారా ధృవీకరించుకోవాలి. సరిపోతే స్వీకరించాలి. తప్పులుంటే ఆధారాలతో తెలియజేయాలి. కాని మీరు ఆలిమ్‌లా? మదనీలా? అని ప్రశ్నలు వేయడం ద్వారా వారి కపటత్వాన్ని బహిరంగంగా ప్రదర్శించుకుని అవమానాలపాలు అవుతున్నారు. ఈ విధంగా ప్రశ్నించేవారికి ఆలిమ్ అంటే సరియైన అర్థం తెలియదనే విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆలిమ్ అంటే తెలుసుకోగోరే వారు శాంతిబాట ఫిబ్రవరి, 2011 సంచిక చూడండి.

**వచ్చే సంవత్సరం ఇన్షా అల్లాహ్ జకాత్‌లోని ఎక్కువ భాగం పేదవారికే అందేలా చేయమని అల్లాహ్‌ను వేడుకుంటున్నాము.**

**కృతజ్ఞతలు**

E-mail, SMS ల ద్వారా చాలా అభినందనలు అందాయి. అల్-హమ్‌దులిల్లాహ్! శాంతిబాట పత్రిక యొక్క సంచికలను ఇతర వెబ్‌సైట్లలో పోస్ట్ చేసినవారికి మరియు బ్లాగ్స్‌లలో శాంతిబాట గురించి చర్చిస్తున్న సోదరులందరికీ శాంతిబాట టీమ్ హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియ జేసుకుంటుంది. గత సంచిక విడుదల అయ్యేసరికి రమదాన్ నెల ప్రారంభం అయిపోవడంతో, తొందరగా పాఠకులకు పత్రిక అందాలనే ఉద్దేశ్యంతో కొందరు పాఠక సోదరులకు బల్క్‌లో పుస్తకాలను పంపడం జరిగింది. వారు మా మనవిని మన్నించి వాళ్ళ ఊరిలోని పాఠకులకు పంచినందుకు వారికి కూడా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము.

**పాఠక సోదరులకు అన్యథా భావించవద్దని మనవి**

**దీర్ఘకాలంగా సంవత్సర చందా చెల్లించని వారికి వచ్చే నెల నుండి పత్రికను ఆపివేస్తున్నాము. మా ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. కాబట్టి రెన్యువల్ చేయాలని అనుకునేవారు M.O. ద్వారా గాని లేదా బ్యాంకులో డిపాజిట్ చేయడం ద్వారాగాని చందా పంపి, ఆ విషయాన్ని మాకు తెలియజేయమని కోరుతున్నాము.**

**మీ అభిప్రాయాలను, విమర్శలను కార్డుపై వ్రాసి 'వెలుగుబాట ఎడ్యుకేషనల్ సొసైటీ' ఎడ్రస్‌కు గాని లేదా velugubaata@gmail.com కు పంపండి.**

**Printed by** Md. Athaharullah, **Published by** Md. Athaharullah **Owned by** Velugubaata Educational Society (Regd.No. 569/2008), Samalkot and **Printed at** Saanthibaata Printing House, 19-1-447, Hanuman Statue Center, Samalkot - 533440 and **Published at** 2-8-31, Kota Bazar, Samalkot - 533440, **Editor:** Md. Athaharullah , Phone : 9347046090, Email: velugubaata@gmail.com, RNI Regd. No. APTEL/2009/29650

# “... విశ్వాసి ( మోమిన్ ) తప్ప ఎవరూ స్వర్గంలో ప్రవేశించ లేరు ...”

(నసాయీ, సహీహ్ హదీస్ 4997, పుస్తకం 47, అధ్యా. 7, సంపుటి 6)

## కాబట్టి ప్రతీ ముస్లిమ్ ముందుగా మోమిన్ కావాలి

అబూ స’ఈద్(రజి) ఉల్లేఖనం. అల్లాహ్ యొక్క సందేశహరులు(స) చెప్పగా నేను విన్నాను, ‘మీలో ఎవరైనా ఒక చెడును చూస్తే, దానిని అతడు తన చేతులతో ఆపాలి, అతను అది చేయలేకపోతే, అతని నోటితో (ఆపాలి), అది కూడా అతను చేయలేకపోతే, అతని హృదయంతో - అది అతని బలహీనమైన విశ్వాసం.

(నసాయీ, సహీహ్ హదీస్, 5011, పుస్తకం 47, అధ్యా. 17, సంపుటి 6)

సకల లోకాలకు కారుణ్యమే
ముహమ్మద్(స)

## విశ్వాసులారా! మునాఫిక్(కపట విశ్వాసు)ల పట్ల జాగ్రత్తగా ఉండండి

అల్లాహుతాలా మునాఫిక్‌ల గురించి ముహమ్మద్(స)గారికి ఇలా చెప్పారు :

“మరియు నీవు గనుక వారిని చూస్తే, వారి రూపాలు నీకు ఎంతో అద్భుతమైనవిగా కనిపిస్తాయి మరియు వారు మాట్లాడినప్పుడు, నీవు వారి మాటలను వింటూ ఉండిపోతావు. నిశ్చయంగా వారు గోడకు ఆనించబడిన మొద్దుల వలే ఉన్నారు. వారు ప్రతి అరుపును తమకు వ్యతిరేకమైనదిగానే భావిస్తారు. వారు శత్రువులు. కావున వారిపట్ల జాగ్రత్తగా ఉండు. అల్లాహ్ వారిని నాశనం చేయుగాక! వారెంత పెడమార్గంలో పడి ఉన్నారు (ఖుర్’ఆన్ 63:4)

**SAANTHIBAATA MONTHLY** **July, 2012** Samalkot-533440 (East Godavari Dist.)
**Registered with Registrar of News Papers for India** **RNI Reg. No. APTEL/2009/29650**
**Postal Concessional Registration No. AP/KD/140/2011-2013**

**ఏమీ? నీకు తెలియదా? నిశ్చయంగా, భూమ్యాకాశాలలో ఉన్న సర్వమూ మరియు రెక్కలు విప్పి ఎగిరే పక్షులు సైతం అల్లాహ్ పవిత్రతను కొనియాడుతూ ఉంటాయని? వాస్తవానికి ప్రతిదానికి తన సలాత్ మరియు స్తోత్రం చేసే పద్ధతి తెలుసు. మరియు అవి చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.** (ఖుర్'ఆన్ 24 : 41)

**ఓ విశ్వాసులారా! అల్లాహ్‌ను అత్యధికంగా స్మరించండి. మరియు ఉదయం మరియు సాయంత్రం ఆయన పవిత్రతను కొనియాడుతూ ఉండండి**

(ఖుర్'ఆన్ 33 : 41-42)

అల్లాహ్
అనుగ్రహంతో
**3** సం॥లు
విజయవంతంగా పూర్తిచేసుకుని
4వ సం॥లోకి ప్రవేశించింది
**శాంతిబాట**

Visit
**www.saanthibaata.net**

23 దేశాలలోని తెలుగు పాఠకులచే వీక్షించబడుతున్న
తెలుగు ఇస్లామీయ వెబ్‌సైట్